Issued on 7—9—1956



THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

OFFICIAL REPORT

FRIDAY, 23rd SEPTEMBER, 1955.

VOLUME VIII — No. 2.

CONTENTS

PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

PRICE 6 *annas*.

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

Friday, 23rd September, 1955.

The House met in the Assembly Hall, Kurnool at eleven of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

Starred Questions.

Starting of a First Grade College at Gudur.

396—

* 622 Q.—Sri P. GOPALAKRISHNA REDDI :—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government have received any representations from the public of Gudur in 1954 to start a First Grade College at Gudur in Nellore District ; and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri B. GOPALA REDDI :—

(a) The need for a College at Gudur was represented to the Government.

(b) The Government are waiting to see the public forming into a Committee and collecting funds for managing a private College.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Private individuals ముందుకురాకపోతే ప్రభుత్వం తనంతట తాను కాలేజి పెట్టడానికి ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri B. GOPALA REDDI :—కాలేజీలులేనిజిల్లా ఏదైనా ఉంటే అక్కడ పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది. నెల్లూరుజిల్లాలో ఇప్పటికే రెండు కాలేజీలు ఉన్నాయి.

Sri P. GOPALU REDDI :—కాలేజి పెట్టడానికి ఎంతడబ్బు కావాలి?

The Hon. Sri B. GOPALA REDDI :—ఆ విషయం యూనివర్శిటీ వాళ్లను అడగాలి. వారి నిబంధనలు సంతృప్తిపరచి కాలేజిపెట్టుకోవాలి. అప్పుడు D. P. I. గారికి గ్రాంటు కావాలని అడగాలి.

Sri K. SUBBA RAO :—కాలేజివిద్యలో మార్పు జరుగుతోంది. కనుక first grade colleges జిల్లాకు ఒకటిచొప్పున పెట్టి మిగతావి VII form వరకు పెడితే ఎక్కువమంది కాలేజి విద్యార్థులు కలిసి సఖ్యతతో ఉండేవిధానం క్రొత్తకాలేజీలు పెట్టకుండా అమలుచేస్తారా.

THE HON. SRI B. GOPALA REDDI :—VII form విషయం ఢిల్లీ ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి చర్చ జరుగుతోంది. త్వరలో దక్షిణాదిన ఉండే Education Ministers సమావేశమై ఏమిచేయాలో ఆలోచిస్తారు. బహుశా 8 సంవత్సరాలు elementary విద్యకు, మూడు సంవత్సరాలకు 4th, 5th, 6th forms వరకు 11 సంవత్సరాలవరకు ఉంటే చాలునని Government of India వారి ఉద్దేశం. దక్షిణాదిన ఇప్పటికే 11 సంవత్సరాలు ఉన్నాయి. ఇంకా ఎక్కువ చేయాలా, అక్కరలేదా అనే విషయం ఆలోచించాలి. మిగతావిషయాలు క్రమేణా ఆలోచించవచ్చును.

Sri N. P. CHENGALRAYA NAIDU:—ముఖ్యమంత్రిగారు మద్రాసు రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు ప్రతిజిల్లా ముఖ్యపట్నంలోను ఒక కాలేజి ఉండాలని చెప్పారు. వారు విద్యాశాఖ మంత్రిగా ఉండి, ఎందుకు చిత్తూరులో కాలేజి పెట్టడానికి ప్రయత్నం చేయరు ?

MR. SPEAKER :—ప్రత్యేక ప్రశ్న వేయండి.

Sri PILLALAMARRI VENKATESWARLU:—గూడూరు కాలేజి విషయం అడుగుతున్నాము. నెల్లూరుజిల్లాలో రెండుకాలేజీలు ఉండడంవల్ల గూడూరులో అవసరంలేదని మంత్రిగారు సమాధానం చెప్పారు. చాలా కాలేజీలు ఉన్న జిల్లాలు ఉన్నాయి. అక్కడకూడా కాలేజీలు తీసివేయాలని మంత్రిగారి అభిప్రాయమా ?

THE HON. SRI B. GOPALA REDDI :—అటువంటి అభిప్రాయం ఏమీలేదు. గూడూరులో కాలేజి అవసరంలేదని నేను చెప్పలేదే. "The Government are waiting to see the public forming into a committee and collecting funds for managing a private college." అని చెప్పాను. అంటే డబ్బు వసూలుచేస్తే కాలేజి వస్తుంది.

Sri P. PILLALAMARRI VENKATESWARLU :—Private individuals డబ్బు వసూలుచేయకపోతే ప్రభుత్వమే చొరవ తీసికొని కాలేజి పెట్టి

తరువాత private individuals దగ్గరనుంచి డబ్బువసూలుచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—మేము పెట్టడం లేదని ముందు చెబితే తప్ప వారు కమిటీగా ఫారమై డబ్బు వసూలు చేయరు.

SRI S. VEMAYYA :—అక్కడ public co-operation ఎంతవరకు వస్తుందో తెలుసుకోడానికి local అధికారులదగ్గరనుంచి report call for చేస్తారా?

THE HON. Sri B. GOPALA REDDI:—ఇంతకుముందే ప్రయత్నాలు జరిగాయి. కమిటీకూడా ఏర్పడింది. కాని ముందుకుపోలేదు. ఇటీవల కొందరికి జాబులుకూడ వ్రాశాను. ఇప్పుడు ఉండే వాణిజ్య మాంద్యంవల్లను నికరంగా లేదని అభిప్రాయపడుతున్నారు.

SRI P. SUNDARAYYA :—Private individuals గూడూరు కళాశాలకు కావలసిన డబ్బు ఇవ్వడానికి ముందుకు రాకపోతే గూడూరు మైకా ప్రాంతం కాబట్టి ప్రతి టౌనుకు కొంత College cess రూపంగా వేసి కాలేజి పెట్టడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—కాలేజికి ఒక cess, హాస్పిటలుకు ఒక సెస్సు ఇల్లా cesses వేయడం న్యాయంకాదనుకుంటాను.

SRI A. KALESWARA RAO :—ఇప్పటికే ఆంధ్రరాష్ట్రంలో Arts & Sciences కాలేజీలు చాలా ఉన్నాయి కాబట్టి, గవర్నమెంటువారు క్రొత్తగా పెట్టబోయేవి, Technical & Professional Colleges గా ప్రోత్సహిస్తూ, Secondary schools లో free గా ఉండే పద్ధతి యోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :— తప్పకుండా.

Sri MAHAMMAD TAHSEEL —భద్రాచలంలో కాలేజి పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా?

MR. SPEAKER :—వేరే ప్రశ్న వేయండి.

Sri PRAGADA KOTAIAH :—చదువుకున్నవారిలో నిరుద్యోగం పెరుగుతోంది కనుక నిరుద్యోగ సమస్యా పరిష్కారాన్ని ముందు ఆలోచించి కాలేజీలు పెట్టే విషయం తరువాత ఆలోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI :—ఈ విషయాన్ని సమగ్రంగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికవారు ఆలోచిస్తున్నారు.

Godavari Floods Enquiry Committee.

397—

* 463 Q.—SRI VAVILALA GOPALAKRISHNAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to place the report of the Godavari Floods Enquiry Co mmittee on the table and if not, why not ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

The report of the Committee is under examination in consultation with the Special Chief Engineer (Irrigation) and the Board of Revenue. The Government do not consider it feasible to place it on the table of the House at this stage.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ సంవత్సరం కూడా floods తీవ్రంగా వచ్చాయి. రెండింటిని సమన్వయపరచి ఒకేసారి రిపోర్టు చేస్తారా ? ఈ సంవత్సరం జరిగిన relief గురించి అయినా వివరాలు చెబుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—1953వ సంవత్సరంలో వచ్చినంతగా floods ఇప్పుడు లేవు. దానికి దీనికి పోలికలేదు. రిపోర్టుకు floods కు absolutely no relationship. రిపోర్టు ఆలోచిస్తున్నాము. ఆలోచించిన తరువాత ఏమి చర్య తీసుకునేది చెబుతాము. అప్పుడు table మీద పెడతాము.

SRI S. VEMAYYA :—విచారణ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడు అందుతుందో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అందింది కాబట్టే ప్రశ్న వేశారు. అందకపోతే ఎట్లా examine చేస్తారు.

SRI L. LAKSHMANA DAS :—సామాన్యంగా floods వచ్చిన తరువాత Enquiry Committees రావడం, రిపోర్టులు రావడం తప్ప మరొకటి జరగదు. floods అరికట్టే విషయంలో కమిటీవేసి దాని ద్వారా గట్టి చర్య తీసుకుంటారా ?

23rd September 1955]

THE HON. SRI N. SANJEEVA REDDI :—కమిటీల వల్లనే floods అరికట్ట గలిగితే ఒక్కొక్క నదికి ఒక్కొక్క కమిటీ చొప్పున వేసేవాళ్ళము. కాని floods ని అంత సులభంగా అరికట్టలేము. Flood Control Schemes వేరే వేసి ఆలోచించాలి.

SRI P. SUNDARAYYA:—ఈ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలైనది. పోనీ మార్చినుంచి సెప్టెంబరు వరకు-రెండు నెలలు కలుపుకుంటే-8 నెలలైనా అవుతుంది. నివేదిక చేరిందని చెప్పారు. 8 నెలలు చాలలేదా మంత్రిగారికి విచారించడానికి ? మరొక నెలలో నైనా వివరాలు బైట పెడతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—నెలల సంఖ్య తప్పు తోనే ప్రశ్న ప్రారంభిస్తే ఏమి సమాధానం చెప్పేది. రేపు 1 వ తారీఖుకు ఆరు నెలలు అవుతుంది. ఇలా నెలల సంఖ్యను పెంచేస్తే చాలా కష్టం వస్తుంది. త్వరగా ఎన్నికలు వస్తాయి. అది అందరికి ప్రమాదమే. రిపోర్టును వీలైనంత త్వరలోనే పరిశీలన చేస్తాము.

A. SATYANARAYANA MURTHY :—అధ్యక్షా ! ఈ గోదావరి floods తరచు రావడంవల్ల చాలా భూములు నష్టపడుతున్నవి. రైతులు నష్టపడు తున్నారు. ఇప్పుడు చేస్తున్న arrangements permanent basis మీద చేస్తున్నారా లేకపోతే eye-wash గా చేస్తున్నారా.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Flood Control కమిటీవారి రిపోర్టులు ఏమిటో తెలుసుకోకుండా eye-wash అంటే ఏలాగు. ఆ రిపోర్టులు పరిశీలన చేసిన తరువాత దానిని accept చెయ్యగలమే గాని ఇపుడే నేను ఏమి చెప్పలేను.

Managing trustee of the Pennobalam temple, Anantapur district.

398—

* 1331-C Q.—SRI N. C. SESHADRI : Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether any representation was received by him for the removal of the Managing Trustee of the Pennobalam temple in Anantapur district from office ; and

(b) the action taken in the matter ?

THE HON. SRI K. CHANDRAMOULI :—

(a) No Sir.

(b) Does not arise.

SRI N. C. SESHADRI :—పెనుగొండ బలం దేవస్థానం ట్రస్టీ P. R. case లో శిక్షపడ్డట్టు వారిని ప్రెసిడెంటు పదవినుండి తీసివేయమని దేవస్థానం మెంబర్లు రిజొల్యూషను పాసుచేసిన విషయము మంత్రిగారికి తెలియవచ్చిందా. అటువంటి ట్రస్టీలను దేవస్థానంలో పెట్టడము అపవిత్రము అన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా. ఏమిచర్య తీసుకుంటారు.

THE HON SRI K. CHANDRAMOULI :—ఈ ప్రశ్న ప్రభుత్వ దృష్టికి ఎవరైనా తెచ్చారా అన్నదే ప్రశ్న. ప్రభుత్వ దృష్టికి రానప్పుడు ఏమిచెయ్యగలము. దానిని గురించి అసిస్టెంటు కమిషనరు విచారణ జరుపుతున్నారు. ట్రస్టీ మీద ఆక్షను తీసుకోవలసినదని కమిషనరుకు రిపోర్టు పంపినట్లు తెలుస్తున్నది.

Purchase of Handloom cloth for the use of the Departments in the State.

399—

* 207 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether the Government have purchased any handloom cloth for the use of their Departments in the State for 1954 ; and

(b) if so, the amount spent on it ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) Yes, Sir.

(b) Rs. 56,751.

SRI S. VEMAYYA :—ఏ ఏ డిపార్టుమెంటులకు ఎక్కువగా ఈగుడ్డ ప్రభుత్వంవారు వాడుతున్నారో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI K. VENKATA RAO :—ఎక్కువగా హాస్పిటలు డిపార్టుమెంటులో వాడుతున్నారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అందులో ఖద్దరు ఎంతమాత్రము ఉంటుంది. Hand woven గుడ్డకూడా ఖద్దరు అవుతుంది. చేతితో

నేస్తేనే ఖద్దరు అగుతుంది. చేతిబడుకుకూడా ఉంది. అందువల్ల నేను ఈప్రశ్న వేశాను.

THE HON. SRI K. VENKATA RAO :—Hand spun, hand woven ఈ రెండు కలపాలి. వావిలాలవారు ఒక్కఉద్యోగంమీద ఉన్నారు. ఈ రెండు కలిపితేనేగాని దానిఅంతరార్థం తెలియదు.

SRI A. SATYANARAYANAMURTHY :—56 వేలరూపాయ లు గుడ్డ ప్రభుత్వంయొక్క అవసరాలలో ఎంత పెరసంటేజి ఉండునో చెప్పగలరా

THE HON SRI K. VENKATA RAO :—అది వేరేప్రశ్న వెయ్య వచ్చును.

SRI A. SATYANARAYANA MURTHY :—పోలీసు డిపార్టు మెంటుకు యిది వరకుఉన్న అభ్యంతరము వున్నదా. Hand loom cloth పోలీసుల గురించి ఉపయోగించే అభిప్రాయము ప్రభుత్వానికి ఉన్నదా ?

THE HON. SRI K. VENKATA RAO :—నాకు ఏమీ అభ్యంతరము లేదు. గాని పోలీసువారికి దుస్తులు మార్చవలసివస్తే శుద్ధఖద్దరు ఉపయోగించడము మంచిది.

SRI PRAGADA KOTAIAH :—ఈగుడ్డ కొనడంలోకూడా టెండర్లు పిలచే విధానము మానివేసి కో-ఆపరేటివు సొసైటీలకు సరాసరి ఆర్డర్లు ప్లేసుచేసి కొన డానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON. SRI K. VENKATA RAO :—చాలా కో-ఆపరేటివు సొసైటీలు వున్నవి కనుక ఎవరు తక్కువకుఇస్తే వారివద్ద పుచ్చుకొంటాము.

SRI A. KALESWARA RAO :—Hand loom బట్టలో hand woven ఖద్దరుకూడా కలసిఉంది. కనుక దానికి ఏమైనా special preference ఇస్తారా ప్రభుత్వం. దానికి ఎంత ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వంవారి attitude ఏమిటి ?

THE HON. SRI K. VENKATA RAO :—నా attitude నేను ఇప్పుడే చెప్పేను. నా అభిప్రాయము అడిగితే మొదటి preference ఖద్దరుకు రెండవ ప్రిఫరెన్సు మిల్లునూలులో తయారైన hand loom గుడ్డ. ఈ విషయములో సభ్యు లకు నాకు భేదాభిప్రాయం ఉండదు. అవసరము అయితే ఇంకో ప్రశ్న పంప వచ్చును.

SRI S. NARAYANAPPA RAO :—అదనముగా ఇపుడు ప్రభుత్వం వారు 56 వేల రూపాయల చేనేతవస్త్రాలు కొన్నామని చెప్పేరు. ఇంకా ప్రభుత్వ కార్యాలయాలకు కొన్నిలక్షల రూపాయలగుడ్డ అవసరం ఉంటుంది కాబట్టి ఇంకా ఎక్కువ కొనడానికి ప్రయత్నంచేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—అసలు ప్రశ్నలో ఉంది. 1954-55 గురించి నేను చెప్పేను, మళ్ళీ 15 రోజులకు అది రెట్టింపు అయింది. ఎక్కువగా సాధ్యమైనంతవరకు ఈ రిక్వైరుమెంట్సుకు hand loom cloth ఖద్దరే కొంటున్నాము.

Sri A. SATYANARAYANA :—Cottage industries మీద ఇపుడున్న పాలసీ ప్రకారము కేంద్రములో small industries corporation అక్కడ ప్రభుత్వ అవసరాలకు కావలసిన వస్తువులను చేసుకొంటూ ఉపయుక్తంగా చేస్తున్నారు. ఆ కార్పొరేషనుతో ఈ స్టేటు గవర్నమెంటుకు ఏవిధమైన సంబంధం వున్నది తెలియచేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—నన్ను వేసిన ప్రశ్న ఫలానావాటికి ఎంత చేనేతబట్ట కొన్నారు అని. దానికి ఈ cottage industries సమస్య కలిపితే వ్యవహారము కాదు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, అసలు మిల్లుబట్టలను hand loom గుడ్డలను కొనుగోలుచేసే సందర్భములో price preference ఇస్తారా? నేను అడిగిన ప్రశ్నకు సమాధానము రాలేదు. కొండర్లు పిలువవలెనన్నది కాకుండా కో-ఆపరేటివు సొసైటీలకు సరాసరి ఆర్డర్లు place చెయ్యవలెనని నేను అడిగినప్రశ్న.

THE HON. SRI K. VENKATA RAO :—కో ఆపరేటివు సొసైటీలు కూడా మార్కెటు పోటీకి తట్టుకోవాలి. పేదవారు కావడంవల్ల నే కో ఆపరేటివు సంస్థలకు ప్రోత్సాహము ఇస్తున్నారు. ప్రత్యేకమైన preference ఇవ్వడానికి వీలు లేదు. ప్రభుత్వానికి దండుగవస్తే ఆ పని చెయ్యడానికి వీలులేదు. ఏదో 0-1-0, 0-0-6 తక్కువగా ఇస్తే ఎక్కడ కూడా వినియోగించుకొనవచ్చును.

Sri C. SUBBARAYUDU:—మునిసిపాలిటీలు జిల్లాబోర్డుల అధీనములో ఉండేవారు ఈ గుడ్డలో నేటట్లు ప్రభుత్వం ఏమైనా ఏర్పాటుచేసిందా ? అటువంటిది లేకుంటె ఇకమీదటనైనా చేస్తారా ?

THE HON. Sri K. VENKATA RAO :—లోకలు బోర్డులు 13, 272 రూపాయల విలువగల గుడ్డకొన్నారు, ప్రభుత్వం ఇదివరకే సలహా ఇచ్చింది లోకలు బోర్డులకు.

Harijan Welfare Schools in Guntur district.

400—

* 868 Q.—SRI PRAGADA KOTAIAH : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state the number of Harijan Welfare Schools run in the district of Guntur during the year 1954-55 and the amount spent for running them ?

THE HON. SRI G. LATCHANNA :—

The number of Harijan Welfare Schools run in the Guntur District during 1954-55 was 32 and the amount spent was Rs. 1,14,684—15—9 (Rupees one lakh, fourteen thousands, six hundred and eighty four, annas fifteen and pies nine only).

Sri PRAGADA KOTAIAH .—ఇందులో చాలా స్కూల్సు శిధిలావస్థలో ఉన్నవి. అన్నీ ఎవ్వరో కట్టించిన భవనములు వీటికి మరామ్మతులు చెయ్యవలెను. మూడు నాలుగు సంవత్సరాలుగా చెపుతున్నా ప్రభుత్వం పరిశీలించకుండా ఉన్నవి. త్వరలోనే ఈ మరామ్మతులు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంటుందా?

THE HON. SRI G. LATCHANNA :—ఇంతవరకు శిధిలావస్థ buil-dingల గురించి రిపోర్టులు రాలేదు. 1954-55 లో స్కూళ్ళ మరామ్మత్తుకు 9399/-రూపాయలు ఖర్చుచెయ్యడం అయినది.

Sri T. JIYYAR DAS :—మా స్వగ్రామం అయిన తాళ్లపాలెంకు స్కూలు భవనములు కావలెనని 1948 లో దరఖాస్తు పెట్టినాను. ఈనాటికికూడా ఆ ధరఖాస్తు పరిష్కారము కాలేదు. ఆ ఫైలు ఏమైనా తెప్పిస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—వేరే ప్రశ్నవేస్తే తెప్పిస్తాను.

Sri N. K. LINGAM :—అధ్యక్షా, ఈ హరిజన వెల్ ఫేరుస్కూలు అనే పేరు మార్చిసాంఘిక సంక్షేమశాఖస్కూలు అనే పేరు మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. Sri G. LATCHANNA:—అవసరంఅయితే ఆలోచిస్తాము.

SRI S. VEMAYYA :—ఇప్పుడు మంత్రిగారు శెలవుఇచ్చిన 32 స్కూళ్లలో ప్రభుత్వబిల్డింగులు ఎన్ని, అద్దె బిల్డింగులు ఎన్ని ఉన్నవో తెలుసుకోవచ్చునా.

THE HON SRI G. LATCHANNA :—రాష్ట్రం మొత్తంమీద లెక్క చెప్పగలను. 470 స్కూళ్లు ఉన్నవి అందులో 152 ప్రభుత్వభవనములు.

SRI T. JIYYAR DAS :—గుంటూరుజిల్లాలో లేబరుస్కూళ్లలో టీచర్లు లేకుండా ఉన్నస్కూళ్లు ఎన్ని ఉన్నవి. ప్రభుత్వానికి లెక్క తెలుసునా ?

THE HON. SRI G. LATCHANNA :—ఉపాధ్యాయులులేని స్కూలు స్కూలు కాదు. అటువంటివి ఏమైనా ఉంటే సభ్యులు తెలియచెయ్యవచ్చును.

SRI T. JIYYAR DAS:—మాతాళ్ళపాలెంస్కూలుకు ఈనాడు ప్రధానోపాధ్యాయుడులేడు. ఆయనకు ఆ D. W. O కు ఉన్న లావాదేవీలవల్ల ఆయనకు బదిలీచేసినటువంటి ప్రదేశానికి ఆయన వెళ్ళలేదు. ఈవిధంగా అనేకమంది ఉపాధ్యాయులు D. O చుట్టూ తిరుగుచు ఆయనకే పాఠాలుచెబుతున్నారు. ఈ సంగతి ప్రభుత్వంవారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. కనుక చర్యతీసుకొనమని కోరుచున్నాను ?

THE HON SRI G. LATCHANNA :—ప్రధానోపాధ్యాయుడు లేనంత మాత్రముచేత పాఠశాలలో ఉపాధ్యాయులే, లేనట్లు లెక్కవేయడము సబబుకాదు.

SRI PRAGADA KOTAIAH :—ఈ labour schools ను ప్రత్యేకంగా హరిజనవాడలలోమాత్రమే పెట్టకుండా గ్రామమధ్యలో పెట్టడానికి ప్రభుత్వంప్రయత్నం చేస్తుందా ?

THE HON SRI G. LATCHANNA :—పిల్లలు ఎక్కువదూరము వచ్చి చదువుకొనుట కష్టంకాబట్టి హరిజనులు హెచ్చుసంఖ్యలో నివసించే ప్రదేశాలలో వారిమధ్యనే స్కూలుపెట్టి వారికి భోజనవసతులు ఏర్పాటుచేస్తే ఎక్కువమందిపిల్లలు చదువుకోడానికి వీలుండదనే అభిప్రాయంతో ఈపాఠశాలలు ఏర్పాటుచేయబడ్డాయి. అందువల్ల హరిజనవిద్యార్థులను దూరముగావున్న పాఠశాలకు వెళ్ళమనేకన్న హరిజనవాడకు దగ్గరగావున్న ఇతర సవర్ణులమధ్య వారిని చేర్చేఅవకాశము ఎంతవరకు ఉన్నదో ప్రభుత్వము పరిశీలనచేస్తుంది ?

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈపాఠశాలలోని strength ఎంతో ఉపాధ్యాయులెందరో తెలియజేస్తారా?

Mr. SPEAKER :—Perhaps a separate question would be better.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, ఇప్పుడు ఈ schools అన్నికూడా రమారమి నాలుగువందలచిల్లర ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. వాటిలో రమారమి సగము గుంటూరుజిల్లాలో కనిపిస్తున్నాయి. మిగతాజిల్లాలలో ఇంతతక్కువ ఉండడానికి ప్రభుత్వము త్వరలో శ్రద్ధతీసుకొనలేదా ?

THE HON. SRI G. LATCHANNA :—మొత్తము 470 లో 32 సగముకానేరదు. మొత్తము పాఠశాలలసంఖ్య 470. గుంటూరుజిల్లాలో ఉన్నవి 32. అవి సగముకానేరవు. ఇందువలన 22 పాఠశాలలకు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వము అర్డరుపంపించింది. వాటిలో 3 శ్రీకాకుళముజిల్లాలోను 2 విశాఖపట్టణముజిల్లాలోను ఉన్నాయి.

SRI. P. VENKATASUBBAYYA:—గుంటూరుజిల్లాలో 32 schools ఉన్నాయన్నారు. ఈ 32 schools లో మధ్యాహ్న భోజనముపెట్టే వసతి ఏమైనా ఉన్నదా ?

The Hon. Sri G. LATCHANNA:—Labour welfare schools అంటె నేను మధ్యాహ్నభోజనము, పలకలు, పుస్తకాలు అన్నికూడా కొనిఉన్నదన్నమాట.

SRI C. SUBBARAYUDU :—ఈ labour schools పెట్టినచోట్ల ఇతరపాఠశాలలు ఏర్పాటుచేయుటకు permission ఇవ్వలేదు కనుక labour schools అందరకు ఉపయోగపడుటకుగాను ప్రభుత్వము ఏమైనా చర్యతీసుకుంటుందా ?

THE HON. SRI G. LATCHANNA :—విద్యాశాఖమంత్రిగారిని ఈ విషయమై అడగండి.

SRI J. CHANDRAMOULI :—గుంటూరుజిల్లా చాలపెద్దది. కాని ఆ జిల్లాలో ఇప్పుడు 32 labour schools మాత్రమే ఉన్నాయి. వాటిని 100కు పెంచడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—అవసరమైతే, అవకాశముంటే తప్పకుండా చేస్తామండి.

SRI P. RAJAGOPAL NAIDU :—ఈమధ్య చిత్తూరుతాలూకాలో కొన్ని labour schools పెట్టాలంటే single teacher schools ప్రారంభించాలని చెప్పారు. అలా కాకుండా అక్కడకూడ labour schools ఏర్పాటు చేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇది గుంటూరుజిల్లాలోని labour school గురించిన ప్రశ్న.

SRI V. VISWESWARA RAO:—ప్రతి హరిజనవాడలోకూడా ఒక labour school పెట్టడానికి చర్యతీసుకొంటారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఎక్కడైనా హరిజనబాలురు ఇతర schools లో చదువుకొనే అవకాశము లేనప్పుడు labour school పెట్టడానికి వీలుంటుంది.

SRI L. LAKSHMANA DAS :—గుంటూరుజిల్లా చాలా పెద్దది అంటున్నారు. పెద్దజిల్లాలుచాలా ఉన్నాయి.

MR SPEAKER :—We are not concerned with the extent of the districts.

SRI L. LAKSHMANA DAS :—అందుచేతనే ప్రభుత్వము ఒక్కొక్క జిల్లాకు ఇన్ని అనేకంటె ప్రతితాలూకాకు ఒకటిచొప్పున పెట్టినట్లయితే ఈతగాదాలు లేకుండాపోతాయికదా అని అడుగుతున్నాను.

THE HON. SRI G. LATCHANNA :—తాలూకాకు ఒక్కటే అనికాదు. ఎక్కడైనా ఎక్కువమంది హరిజనబాలురు ఉంటే ఇతరపాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితులలో వారు ఉంటే అటువంటిచోట్ల labour welfare schools start చేయవచ్చు.

SRI. M. NAGESWARA RAO :—ఈ Harijan Welfare schools ను ప్రజల కోరికలను అనుసరించి ఏర్పాటు చేస్తున్నారా లేక ప్రభుత్వము వారే ఆ జిల్లాలను, ప్రాంతాలను గమనించి schools ను పెంచుతున్నారా ?

THE HON. SRI G. LATCHANNA :—స్థానికంగా ఉన్న పరిస్థితులను వాటి శాసన సభ్యులు తెలియజేసిన విషయములను, ప్రభుత్వోద్యోగుల పరిశీలనలను దృష్టిలో ఉంచుకొని ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తాము.

23rd September 1955]

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇతర పాఠశాలలో హరిజన బాల బాలికలు చదువుకొనుటకు వీలులేని ప్రదేశములలో Harijan Welfare Schools ను ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. అంతేగాక Harijan Welfare Schoois లో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయని కూడా వారు తెలవిచ్చారు. అందుచేత ఇతర schools లో చదువుకొనే హరిజన విద్యార్థులకు కూడా ఆ ప్రత్యేక సౌకర్యాలు కలుగ జేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—హరిజన విద్యార్థులకు ఇతర చోట్ల పాఠశాలలో ప్రత్యేక సౌకర్యములు కలుగజేసే సందర్భం ఇప్పటికింకా తటస్థ పడలేదు. హరిజన బాల బాలికలు హెచ్చుమంది పాఠశాలలో చదువుకొనుటకు ఆకర్షింపబడుటకుగాను ఈ ప్రత్యేక సౌకర్యాలు హరిజన సంక్షేమ పాఠశాలలో ఏర్పాటుచేయబడుతున్నాయి. ఇతర పాఠశాలలోకూడా వారు చదువుకొనే అవకాశాలు చూపింపబడుతున్నాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇతర పాఠశాలకు కూడా హరిజన విద్యార్థులను ఆకర్షించే నిమిత్తం ప్రత్యేక సౌకర్యాలు ఆ పాఠశాలలో కూడా కలుగజేస్తారా ?

THE HON. SRI G. LATCHANNA :—ఇదివరకే ఆకర్షింపబడి చదువుకుంటున్నారు.

SRI N. VENKIAH :—Labour పాఠశాలలని, grants shools అని' జిల్లా బోర్డు స్కూళ్లు అని ఈవిధంగా ఒకే గ్రామములో వేరువేరుగా పాఠశాలలు ఉండడంవల్ల తరగతికి ఒక ఉపాధ్యాయుడు లేకుండా ఎన్నో పాఠశాలలు నడుపబడుతున్నాయి. కాబట్టి మిగతా పాఠశాలన్నిటినీ రద్దు చేసే హరిజన పాఠశాలను మాత్రమే పెంపుచేయడానికి ప్రయత్నం చేస్తారా ?

MR. SPEAKER :—That is a question of policy.

Script grant to Co-operative Societies.

401—

*191 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state the number of co-operative societies to which script grant was made for the year 1954 in the State ?

THE HON. SRI D. SANJIVAYYA :—

124 Co-operative Societies were granted scriptory grants during the financial year 1954-55.

SRI S. VEMAYYA :—ఇది హరిజన సొసైటీ లన్నిటికి ఇస్తున్నారా ? లేక కొన్నిటికే ప్రత్యేకముగా ఇస్తున్నారేమో తెలుసుకొన వచ్చునా ?

THE HON. SRI D. SANJIVAYYA :—హరిజనుల సొసైటీలకు, వెనుకబడిన తరగతులవారి సొసైటీలకు, ప్రత్యేకంగా చదువురానివారు ఏర్పాటు చేసుకొన్న సొసైటీలకు ఈ గ్రాంటు ఇస్తున్నాము.

SRI S. BRAHMAYYA :—Script grant అంటే ఏమో చాలామంది సభ్యులకు అర్థము కాలేదు. పెద్దలకు కూడా అర్థము కాలేదు. దాని అర్థమేమో మంత్రిగారు తెలవిస్తారా ?

THE HON. D. SANJIVAYYA :—అదేమంత పెద్ద సంగతి కాదు. Script అంటే వ్రాత. అంటే లెక్కలు వ్రాసేదానికి ఇచ్చే grant అన్నమాట.

Sri PRAGADA KOTAIAH :—ఏ Head of Account క్రింద ఈ grant ఇస్తున్నారు. ఏఏ సొసైటీలకు ఈ grant పుచ్చుకొనడానికి అర్హత ఉన్నది?

THE HON. Sri D. SANJIVAYYA :—ఈ grant తీసుకొనుటకు ఏ ఏ సొసైటీలకు అర్హత ఉన్నదో నేను ఇదివరకే మనవి చేశాను. మామూలుగా Co-operative Society లకు ఏ Head of Account క్రింద grant లు ఇస్తున్నారో ఆ పద్దు క్రిందనే scriptory grant కూడా ఇస్తున్నారు.

SRI V. VISWESWARA RAO :—ఈ grant ను ప్రభుత్వంవారే ఇస్తారా . లేక సొసైటీయొక్క బైలా ప్రకారం సొసైటీ ఇవ్వడానికి అవకాశ మున్నదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—Society లు ఇవ్వడానికి అవకాశం ఉన్నది. ప్రభుత్వంకూడా ఇస్తుంది. గుమస్తాల జీతముల మొత్తమునంతా ప్రభుత్వమే చెల్లించే అవకాశం ఇప్పుడు లేదు. సొసైటీలుకూడా కొంత భరించవలసి ఉంది.

23rd September 1955]

SRI B. SANKARAIAH :—ఎన్నో సొసైటీలు ఈ grant తీసుకొను టకు అర్హతలు కలిగిఉన్నాయి. అటువంటివాటికన్నింటికికూడా ఇటువంటి grant ఇస్తారా ?

THE HON. Sri D. SANJIVAYYA :—సొసైటీలవారిని అర్జీలు పెట్టుకోమని చెప్పండి. అప్పుడు ఈ విషయం ఆలోచిస్తాము.

Sri S. NARAYANAPPA :—మంత్రిగారు శెలవిచ్చినటువంటి సొసై టీలే కాకుండా ప్రత్యేకంగా వెనుకబడిన సొసైటీలు చాలా ఉన్నాయి. అటువంటి వానికికూడా Co-operative Department నుంచి Junior Inspector ను గాని, గుమాస్తానుగాని ఇచ్చేటటువంటి ఏర్పాటు ప్రభుత్వంవారు చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఇప్పుడుకూడా కొన్ని సొసైటీలకు ఇస్తున్నాము. కొన్నికొన్ని సొసైటీలలోని గుమస్తాలజీతము పూర్తి గాను, కొన్నిటికి ప్రభుత్వం సగము, సొసైటీలు సగము భరిస్తున్నటువంటి సందర్భము లున్నాయి.

Sri J. CHANDRAMOULI :—ఈ grant ఇవ్వడానికి ప్రత్యేకమైన rules ఉన్నాయా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఈ grant లు ఇవ్వడానికి కొన్ని rules ఉన్నాయి. ఏ సొసైటీకి గాని మూడు సంవత్సరములకన్న ఎక్కువ కాలం grant ఇవ్వటానికి అవకాశంలేదు. హరిజనులయొక్క, వెనుకబడిన తరగతుల యొక్క, చదువురానివారు ఏర్పాటు చేసుకొనినటువంటి సొసైటీలకు scriptory grant ఇవ్వడానికి వీలుంది.

SRI S. VEMAYYA :—మూడు సంవత్సరములుమాత్రమే grant ఇచ్చి తరువాత మానివేయుటకన్న, చదువురానివారి సొసైటీలకు చాలాకాలము ఇచ్చే టందుకు ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON. Sri D. SANJIVAYYA :—ప్రస్తుతం మూడు సంవత్స రాలుమాత్రమే ఇస్తున్నాము. అవసరాలనుబట్టి ఇవ్వవలసిఉంటే ఆలోచిస్తాము.

Sri V. VISWESWARA RAO :—దీనిని credit societyలకు ఇచ్చే సందర్భంలో అవి పనిచేసే అర్హతనుబట్టి 25 వేలకో, 40 వేలకో ప్రత్యేకించి గుమాస్తా లను పెట్టుకోవాలని అనే నియామకంచేస్తారా లేక ఇట్లాగే script allowance continue చేస్తుంటారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—సాధ్యమైనంతవరకు ఈ allowance తగ్గించవలెనని అనుకుంటూ ఉన్నాము.

SRI P. VENKATASUBBAYYA :—ఒక్కొక్క societyకి ప్రత్యేకంగా scriptory grant ఇచ్చేబదులు, 4, 5 సొసైటీలనుకలిపి group clerks system పెట్టితే బాగుంటుంది, ఆలోచిస్తారా ?

THE HON. Sri D. SANJIVAYYA :—నాలుగైదు society లు కలిసిమెలసి పనిచేయడానికి సంసిద్ధంగా ఉంటాయని వెంకటసుబ్బయ్యగారు హామీ ఇస్తే అది చేస్తాము.

Sri P. SATYANARAYANA :—ఇంతవరకు script grants పొందుతూ ఉన్నటువంటి society లలో handloom society లు ఏమైనా ఉన్నవా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఆ వివరాలు ఇక్కడలేవు. ప్రత్యేకంగా ప్రశ్నవేస్తే చెప్పతాను.

Conversion of Panchayat Boards into Municipalities in Srikakulam district.

402—

*603 Q.—SRI P. GUNNAYYA : Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state the names of the Panchayat Boards under proposal for conversion into Municipalities in Srikakulam district ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :— A proposal to constitute Bobbili Panchayat in Srikakulam district into a Muncipality is under consideration of the Government.

శ్రీకాకుళం జిల్లాలో బొబ్బిలి ఒకటిమాత్రమే మునిసిపాలిటీగా చేయడం ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

Sri P. GUNNAYYA :—అధ్యక్షా, శ్రీకాకుళంజిల్లాలో బొబ్బిలే మునిసిపాలిటీ చేయడానికి ఉన్నదని మంత్రిగారు సెలవుఇచ్చారు. ఆ బొబ్బిలి మునిసిపాలిటీ ఎన్నిరోజులలో చేస్తున్నారు. పార్వతీపురం చాలా ముఖ్యమైనది. దానిని మునిసిపాలిటీచేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచింపదో సెలవుఇస్తారా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఏ పంచాయితీ అయినా Municipality గా మార్చాలంటే, జనాభా, దానియొక్క ఆర్థికస్థితి లెక్కలోకి తీసుకోవాలి. ఆ లెక్కలుతగినంతగా ఉంటే, తప్పకుండా చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

SRI K. SEETHARAMASWAMY :—బొబ్బిలి ఒకటే Municipality చేస్తామని మంత్రిగారు సెలవు ఇస్తున్నారు. Municipality చేసేముందు పంచాయితీబోర్డుయొక్క అభిప్రాయం గాని లేక ప్రజలయొక్క అభిప్రాయాన్ని గాని తీసుకొన్నారా ? తీసుకోకుండా ప్రభుత్వం నిర్ణయిస్తుందా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—పంచాయితీబోర్డు యొక్క అభిప్రాయం తీసుకొంటుంది. ముందు ఈ లోపున district panchayat officer ద్వారా ఆర్థిక పరిస్థితి, జనాభా లెక్కలు ఇవి అన్ని తీసుకోబడ్డాయి. అది ఒక Taluk head quarters. పంచాయితీబోర్డును సంప్రతించేస్తాము.

Sri B. P. SESHA REDDI :—కర్నూలు జిల్లాలో మార్కాపూరు town ఉంది. అది industrial town. పదివేల జనసంఖ్యకుపైగా ఉన్నది. దానిని మునిసిపాలిటీగా మార్చుటకు ప్రభుత్వంవారు ఏమైనా ఆలోచిస్తూ ఉన్నారా? ఆ విషయం మునిసిపాలిటీగా తెలుపగలరా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ప్రస్తుతం ఆలోచనలో లేదు.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, ఇదివరకు సాలూరు, పార్వతీపూరులను మునిసిపాలిటీలుగా చేస్తామని publication చేశారు. అది ఏ కారణంచేత population తక్కువ అని మానివేశారు ? దానికంటె ఇప్పుడు బొబ్బిలి ఎక్కువ అని పెట్టుతున్నారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—వేరే ప్రశ్న వేయించండి.

SRI A. SATYANARAYANA MURTHY :—Municipality అవడంవల్ల అదనంగా money waste అయిపోవడంచేత, municipality కాకుండా major panchayat గా ఉంటే బాగుంటుందని ఇదివరకు నేను ప్రశ్న వేసినపుడు చెబితే ఆలోచిస్తామని మంత్రిగారు చెప్పారు. కనుక ఆ విషయంలో ఇప్పుడు ఏమి ఆలోచిస్తున్నారని కోరుతున్నాను.

Mr. SPEAKER :—Please repeat the question.

SRI A. SATYANARAYANA MURTHY :—Municipality లుగ convert చేయడంవల్ల ఇదివరకు ఉన్న ఖర్చు అదనం అయిపోయి ప్రజలవద్ద ఎక్కువ పన్ను వసూలుచేసి ప్రజలకు కష్టంకలిగి ఉపయోగం లేకుండా పోతుంది గనుక, ఆలాకాకుండా మేజరు పంచాయతీగా ఉండడానికి ఇదివరకు నేను ప్రశ్న వేసినపుడు ఆలోచిస్తామని చెప్పారు. ఆ విషయం ఇపుడు ఏమైనా ఆలోచిస్తారా ?

THE HON. Sri A.B. NAGESWARA RAO:—Municipalityలో డబ్బు ఖర్చుఅవుతుంది అంటే అది municipal council పరిపాలనను బట్టి ఉంటుంది. ఇక ఖర్చు అవసరమా, అనవసరమా అనేది వారియొక్క పరిస్థితులను బట్టి వారే తెలుసుకోవాలి. బాగానడుస్తున్న councils, నడవని పంచాయతీలు కూడా ఉన్నాయని మనవి చేస్తున్నాను.

SRI A. YERUKU NAIDU:—అధ్యక్షా, సాలూరు municipalityని రద్దుచేసి తిరిగి పంచాయతీ బోర్డుగా చేయువలసిందని ప్రజలు ఆందోళన చేశారు. దానిని గురించి ప్రభుత్వం ఏమిచేదలచుకొన్నదో తెలియచేస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO —వేరేప్రశ్న వేయించండి.

Grants towards rent charges to aided schools.

403—

*877 Q.—SRI V. VISWESWARA RAO : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government have stopped the building rents for aided schools from 1952 ; and

(b) the reasons for the same ?

THE HON SRI B. GOPALA REDDI :—

(a) The Government have stopped payment of grants towards rent charges to aided schools from 1—4—1954.

(b) The system of making grants towards rent charges in such cases, was in vogue for a period of six years from 1947-48. As compulsory elementary eduction scheme was not extended in rural areas after 1947-48, there was no need for the continuance of the system after 31—3—1954.

[23rd September 1955

Allotment of funds to meet rent charges for additional accommodation in Elementary Schools.

404—

*990 Q.—SRI P. VENKATASUBBAYYA : Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government have allotted any funds to meet the rent charges for the additional accommodation found by the managements of the elementary schools in the areas where the compulsory education scheme is in operation ; and

(b) if so, whether the Government have sanctioned any amount towards this item to the managements in the year 1954-55, in the district of Cuddapah ?

THE HON SRI B. GOPALA REDDI :—

(a) The answer is in the negative.
(b) Does not arise.

Sri V. VISWESWARA RAO :—Aided schools కు rents ఆపి వేయడంవల్ల చాలా schools పాకలలో కాకుండా, గొడ్లపాకలలో ఉంటున్నాయని మంత్రిగారికి తెలుసునా. వెంటనే అన్నింటికి rents ఇచ్చే ఏర్పాటుచేయాడినికి పూను కొంటారా ? Compulsory elementary education వ్యాపింపచేయడానికి పూనుకోవడంవల్ల ఇది అవసరం.

THE HON. SRI B. GOPALA REDDI :—ఈ compulsory elementary education scheme ప్రస్తుతం ఆపినామని చెప్పాను. 1947, 1948 తరువాత కొత్త areas కు దానిని వ్యాపింపచేయలేదు. అందువల్ల grant ఇచ్చినపుడే కొంతవరకు సరియైన ఇంటిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోనే ఇస్తున్నారు. అదనంగా ఈ rent allowance కూడ ఇవ్వడం న్యాయంకాదేమో ?

Sri C. SUBBARAYUDU :—ఇప్పుడు ప్రతిచోట compulsory education లేదు గనుక, అందులో grant schools ఉన్నచోట: district board school గాని, ఇతర లోకల్ బోర్డు స్కూలుగాని ఉండుటకు వీలులేదు. కనుక అక్కడ schools efficient గా run కావాలంటే, ఉపాధ్యాయులకు వచ్చే గ్రాంటు చాలదు గనుక, ఆ rents అయినా ఇచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. SRI B. GOPALA REDDI:—అంతకన్న పెద్ద ప్రశ్ననే ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. Aided schools ను తీసుకొనే ప్రశ్న కుప్పుస్వామి కమిటీచేసిన శిఫారసులో ఉంది.

SRI N. VENKAIAH:—Aided schools కు buildings ఇదివరకే కట్టారని చెప్పారు. కట్టినవరకు నిజమనుకోండి. అయితే వాటిని మరామత్తు చేయడానికి ప్రతిసంవత్సరం తాటాకు మొదలైనవి కావలసిఉంది. వాటి మరామతు అప్పు చేసినట్లయితే, ఉపాధ్యాయులు వాండ్ల జీతంలోనుంచి ఇవ్వవలసిన అవసరంఉంటుంది. మేనేజర్లుకూడ ఉపాధ్యాయులుగ మారిన సంఘటనలున్నవి. అందుచేత దీనినిగురించి తిరిగి ఆలోచిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—Aided schools కు కావలసినవి అన్ని Government ఇవ్వడానికి పూనుకుంటే అందులో aid ఏముంది ? అది గవర్నమెంటు స్కూల్లు క్రిందనే ఉంటుంది. కాబట్టి వీరు ఏ మూడవవంతో, సగమో పెట్టుకోండి, కొదమసగం మేము ఏదో గ్రాంటుగా ఇస్తామనే భావముతోనే ఈ grant schools వచ్చాయి. ఇక అన్నీ Government ఇవ్వడానికి ప్రారంభిస్తే అవి grant schools గానే ఉండవు.

SRI P. SUNDARAYYA:—Aided schools ను ప్రభుత్వం తీసుకొనేందుకు ఆలోచిస్తున్నామని మంత్రిగారు మరొక పర్యాయం సెలవిచ్చారు. ఈ ఆలోచన ఎప్పటికి పూర్తిఅయి అది అమలులోకి వస్తుందో సెలవిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—ఆలోచన పూర్తిఅయి, దానిని రుచిచూడడానికి కొంతకాలం పట్టుతుందేమో. 1956 జూలై లో ప్రారంభం చేయవలెను. ఎప్పుడంటే అప్పుడు చెస్తే ఎట్లా ? వేసవికాలం అయినతరువాత మళ్లీ స్కూల్సు ప్రారంభించేటప్పుడు, బహుశః ఒకటి రెండు జిల్లాలలో తీసుకోడానికి వీలుందా అని మేము ఆలోచిస్తున్నాము.

Sri P. SUNDARAYYA:—అంటే జూలైవచ్చేటప్పటికి ఒకటి రెండు జిల్లాలలో మాత్రం తీసుకొనేదానికోసం అప్పుడు ఆలోచిస్తారేమో. పోనీ ఆ ఒకటి రెండు జిల్లాలలో తీసుకొనివచ్చేందుకు మార్చినెలలోనైనా ఒకనిర్ణయానికి రాగలరా?

THE HON. SRI B. GOPALA REDDI:—నిర్ణయానికి వస్తాం. అమలులోకి జూలైలో వస్తుంది.

23rd September 1955]

Sri S. VEMAYYA :—గ్రాంటులు ఇచ్చేదానికంటే, ముఖ్యంగా పాకలు వేసుకోడానికి తాటాకు వగైరా material దొరకడంలేదు కాబట్టి ప్రభుత్వంవారు తమ పోరంబోకులనుంచి చెట్లు, తాటాకులు ఉచితంగా యిప్పించుటకు ఏర్పాటు చేస్తారా.

THE HON. SRI B. GOPALA REDDI :—Board's standing orders అట్టివి నాకు పరిచయంలేదు. రెవిన్యూ మంత్రిగారిని అడగండి చెప్తారు.

Excavation of canals from Thammileru.

405—

*557-E Q.—SRI M. R. APPA RAO : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether there is any proposal to excavate canals from Thammileru (1) at Chinnampeta, in Tiruvur taluk and (2) at Lopudi in Nuzvid taluk ; and

(b) if so, at what stage the proposal stands ?

THE HON SRI N. SANJEEVA REDDI :—

(a) & (b) (1) In regard to the proposal to excavate a canal from Thammileru at Chinnampeta, the plans and estimates are under preparation by the Superintending Engineer and the scheme will be finalised by the Chief Engineer (Irrigation) after they are received by him.

(2) Regarding the excavation of a channel from Thammileru at Lopudi, the Scheme was considered but was not pursued as the ayacut would be served by the Thammileru Reservoir or by the Nagarjuna Sagar Project.

SRI V. VISVESWARA RAO :—ఈ తమ్మిలేరు reservoir ను నాగార్జునసాగరు వస్తుంది కాబట్టి,ఆపివేస్తామని చెప్పడం జరుగుతున్నది. ఈ నాగార్జునసాగరు వచ్చినాకూడా నీవు 15 సంవత్సరములవరకు రాదని నేను అభిప్రాయ పడుతూ వున్నాను. ఈ 15 సంవత్సరములలోపల ఈ భూములన్నీ సాగు అవటానికి కాలవలు త్రవ్వించటంవల్ల డబ్బురావటానికి అవకాశం ఉంది కాబట్టి, వెంటనే

వాటిని త్రవ్వించే ప్రయత్నాలు తీసుకొంటారా ? Nagarjunasagar వస్తుందని వీటి అన్నిటిని వాయిదా వేయకుండా వెంటనే త్రవ్వించే ప్రయత్నాలు చేస్తారా ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—ఏ ప్రాజెక్టురాని ప్రాంతాలు ఎన్నో ఉండగా రాబోయే ప్రాజెక్టుక్రిందనే మరీ ఖర్చుపెట్టి త్రవ్వించమని శాసనసభ్యుల ఉద్దేశమైతే అప్పుడు ప్రభుత్వపద్ధతులను మార్చుకోవలెనేమో అనుకొంటాను.

Co-ordination Committee of Heads of Departments.

406—

*523 *Q*.—SRI P. RANGA REDDI : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state—

(a) whether a Co-ordination Committee of Heads of Departments has been constituted by the Government, and if so, for what purpose; and

(b) who are the members of the Committee and what are the decisions of this Committee ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) No, Sir.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—ప్రస్తుతము ఒక department కు మరొక department కు co-ordination చాలా తక్కువగా ఉన్నది కాబట్టి, ఇప్పుడైనా ఒక co-ordination ఉండడానికి ఇటువంటి కమిటీలు ఏర్పాటు చేయడానికి మంత్రిగారు పూనుకొంటారా ?

THE HON. SRI K. VENKATA RAO :—Co-ordination కమిటీలు లేవు అని చెప్పానుగాని co-ordination మాత్రం లేకపోలేదు. ఇప్పుడు ప్రతినెల 16 ఆఫీసర్లు కలిసి co-ordination అనేది జరుగుతూనే ఉన్నది.

Sri B. SANKARAIAH :—జిల్లాలలో కూడ ఇటువంటి co-ordination ఏమి లేకుండా వున్నది. కనుక అక్కడకూడ ఒక department కు ఒక department కు co-ordination ఉండేటట్లు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. Sri K. VENKATA RAO :—ఆ ఉద్యోగం ఇంకా ముఖ్యమంత్రిగారు నాకు ఇవ్వలేదు.

Ferry Service across Pennar River.

407—

*858 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether it is a fact that the ferry service across Pennar river between Utukur and Somasila has been cancelled; and

(b) if so, the reasons therefor ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) The answer is in the affirmative.

(b) After the construction of the road bridge across Pennar river near Nellore, people have been using the road bridge for crossing the river and the ferry over the Pennar between Utukur and Somasila near Nellore has become superfluous. Hence the ferry service has been cancelled.

Owners of the bus routes.

408—

*1083 Q.—SRI N. K. LINGAM :—Will the Hon. the Minister for Co-operation and Commercial Taxes be pleased to state —

(a) the number of persons belonging to the Harijan Community who are the owners of the bus routes in the State; and

(b) if there are none, whether there is any proposal to give priority to Harijans in sanctioning the routes?

THE HON. SRI D. SANJIVAYYA :—

(a) Two Harijan operators.

(b) Does not arise.

పెద్ద పెద్ద fleet owners ఉంటున్నారని అంటున్నారు. 810 మంది operators ఉంటే, నాలుగువందలకుపైగా single bus operators ఉన్నారు. అందువల్ల economic unit ఉండాలని, Liable unit ఉండాలని అంటున్నాము. కమిటీయొక్క సిఫారుసులలో పదిబస్సులు unit గా ఉంటే మంచిదని ఉంది.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, కొందరు ఈ bus routes తీసుకొన్నతరువాత, వాటిని అదనంగా ఎక్కువలాభాలకు వేరేవాళ్లకు అమ్ముకొంటున్నారు. అటువంటి పద్ధతి అమలులో లేకుండా ప్రభుత్వం ఏదైనా కట్టుదిట్టాలు చేస్తుందా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ఏదో నష్టంగా ఉన్నపరిస్థితుల లోనో, లేకపోతే ఇతర త్రాకుటుంబములలో ఏర్పడేటటువంటి ఆర్థిక దుస్థితివల్లనో కొంతమంది అమ్ముకొంటున్నారు. ఆ పరిస్థితులనుబట్టి అటువంటివి కొన్ని allow చేస్తాము, కొన్ని allow చేయడంలేదు.

SRI A. C. SUBBA REDDI :—అట్లా అమ్ముకొన్నవాళ్లకు మరల పర్మిట్లు ఇవ్వకుండా చేస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA:—అసలు అది disqualification గానే పరిగణింపబడుతుంది.

SRI A. VENKATARAMA RAJU :—Harijan priority అనేది ఉన్నది ఈ ప్రశ్నలో. కనుక బస్సురూట్సు ఇవ్వడంలో ఈ priority అనేది ఉన్నదా ?

THE HON. SRI D. SANJIVAYYA :—Community wise గా గాని, లేక వర్గ విషయంమీదగాని ఉండడానికి అవకాశంలేదు.

SRI T. JIYYAR DAS :—మంత్రిగారు సెలవిచ్చిన ఇద్దరకు పూర్వపు ప్రభుత్వము ఇచ్చినటువంటివి. కాని ఈ ఆంధ్ర ప్రభుత్వం వచ్చినతరువాత ఈ ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందేమో శెలవిస్తారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—ప్రశ్నలో ఆంధ్రప్రభుత్వము చేసిందా, లేక మరోప్రభుత్వం చేసిందా అని లేదు. ఎంతమంది ఉన్నారని అడిగారు. ఇద్దరు ఉన్నారని అన్నాము.

Sri A. KALESWARA RAO:—ప్రతిజిల్లాలోను ఇదివరకే ఎక్కువ బస్సులు ఉన్నవారికే మరల ఈ పర్మిట్లు ఇవ్వడం తటస్థపడుతున్నది. కనుక ఆ పద్ధతి యావత్తు మానివేసి పేదవాళ్ల కుకూడ అందులో సహాయం ఉండేటట్లు ప్రత్యేక కమ్యూనిటీలకు monopoly లేకుండా అన్ని minorities కు కూడా అవకాశం ఉండేటట్లు ఈ rules సవరించి న్యాయం కలుగజేస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

THE HON. SRI D. SANJIVAYYA:—దీన్ని సవరించడానికి, ఆ విధంగా preference ఇవ్వడానికి అవకాశం లేదు.

SRI P. NARASIMHAPPA RAO:—అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం వచ్చినతరువాత Road Trafic Board లో non-official members లేరు. Nonofficial members లేనందువల్ల ఆఫీసర్లను influence చేయగలిగినవారికే రూట్లు వస్తున్నాయి. మిగతావారికి రావడంలేదని చాలాచోట్ల అనుకొంటున్నారు. అందుచేత మిగతా రాష్ట్రములలోవలెనే ఆంధ్రరాష్ట్రంలోగూడ non-official members ను అందులో వేస్తారా?

THE Hon. Sri D. SANJIVAYYA:—ఆంధ్రరాష్ట్రం రాకపూర్వం మద్రాసులో రాజాజీప్రభుత్వం ఉన్నప్పుడు, ఈ non-official members ను influence చేసి routes సంపాదించుకొంటున్నారని, ఆఫీసర్లే ఉంటే అందరిని సమానమైనదృష్టితో చూస్తారని ఆవిధంగా ఆనాడు complaints వచ్చాయి. ఈ నాడు ఆఫీసర్లు ఉంటే, non-official members లేరని, అందువల్ల officers ను influence చేస్తున్నారని చెప్పుతున్నారు. కనుక ఇదంతా సమగ్రంగా ఆలోచించే ఈ నిర్ణయానికివచ్చాము. కనుక ఈ విషయంలో మరల ఆలోచన చేసేదేమిలేదు.

Sri N. SREENIVASA RAO:—అధ్యక్షా! ప్రత్యేకమైనటువంటి కారణాలతో ఆర్థికరంగములో అభివృద్ధికి రాకుండా వెనుకబడి ఉన్నటువంటి హరిజనులకు వారికి ఉన్నటువంటిసాధకబాధకాలను ఆలోచించి ఇవ్వాలని, ఆవిధంగా local aothorities కు instructions ఇచ్చేందుకు ప్రభుత్వము ఆలోచిస్తుందా?

THE HON. SRI D. SANJIVAYYA:—ఆవిధంగా ఇవ్వడానికి అవకాశంలేదు. మద్రాసులో ఉన్నపుడు ఆవిధంగా instructions ఇవ్వగా అది

High Court కు వెళ్లింది. దానిమీద High Court ఒక judgement ఇచ్చింది. Ex-servicemen విషయంలో preference ఇవ్వాలని పంపారు. దాన్ని గురించి high court judgement ఈ విధంగా ఉన్నది. ఆ portion చదువుతాను.

"The need for rehabilitation of ex-servicemen is obviously a consideration not germane to the issue of permits for motor buses. Rehabilitation of ex-servicemen may be merritorious but unconnected with any matter relating to road transport."

కనుక ఈవిధంగా హరిజనులకు గాని లేక ఇతర వెనుకబడినవారికి గాని preference ఇవ్వాలని మనము instruction ఇస్తే, High Court లో appeal చేస్తారు.

Sri N. K. LINGAM :—ఆ ఇద్దరు ఎవరో వారి పేర్లు చెప్పుతారా ?

THE HON. SRI D. SANJIVAYYA :—(1) Sri Krishna Harijan agencies Ltd. Vijayawada. (2) Siddharthi trading and transport co., Ltd., Kapileswarapuram.

Bifurcation of Inamadugu Panchayat Board.

409—

* 1048 *Q* —SRI B. SANKARAIAH :—Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether the villagers of Jamipalem, Kovur taluk, Nellore district have represented recently that the Inamadugu Panchayat Board be bifurcated and a separate Panchayat be established for them; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) The Regional Inspector of Municipal Councils and Local Boards, Chittoor, who is empowered to bifurcate Panchayats has reported that he has not received any such representations.

(b) Does not arise.

SRI B. SANKARAIAH :—అక్కడ గ్రామంలో ఏకగ్రీవంగా చాలా కాలముగా bifurcation చేయవలసిందని కోరుతున్నారు. ఇప్పుడు ఎందువల్ల చేయడంలేదో తెలియడంలేదు. విచారించి ఆవిధంగా bifurcation కు అనుమతి నిస్తారా ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఏదైనా representation వస్తే తప్పకుండా పరీక్షచేయమని చెప్పుతాను.

Buildings for Arts College at Srikakulam.

410—

*1074 *Q.*—SRI P. SURYANARAYANA : Will the Hon. the Chief Minister be pleased to state whether the Government propose to construct buildings for the Government Arts College, Srikakulam this year and if so when?

THE HON. SRI B. GOPALA REDDI :—The answer to the first part of the question is in the negative.

The second part does not arise.

SRI P. SURYANARAYANA :—ప్రభుత్వము ప్రతిజిల్లాలోను ఒక కాలేజి ఉండాలనిచెప్పి అనుకొన్నప్పుడు, శ్రీకాకుళంజిల్లాలో ఆవిధంగా చేయక పోవడానికి కారణమేమిటో మంత్రిగారు సెలవిస్తారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—ఇప్పుడు విషయం కాలేజికి సరియైన భవనం కడుతారాఅని ఈ సంవత్సరంలో లేదు అన్నాము. ఈ లోపల వారు వాగ్దానంచేసిన రెండు లక్షలరూపాయలు వసూలు చేయుమని కోరుతున్నాము.

SRI P. SURYANARAYANA :—ఇప్పుడు ప్రభుత్వముదగ్గర 1 లక్ష, 30 వేల రూపాయలు తయారుగాఉన్నది కదా ! ప్రస్తుతము ఆ సొమ్మును వినియోగించి ఒక hostel భవనాన్ని ఏర్పాటు చేయగలుగుతారా !

THE HON. SRI B. GOPALA REDDI :—రెండు లక్షల రూపాయలు వాగ్దానంచేసి 1 లక్ష, 16 వేలు వసూలుచేశారు. అది hostelకుగా ప్రత్యేకింపబడింది. ఇప్పుడు మీరు అడిగింది కాలేజి భవనము సంగతికదా ? Hostel కావాలంటే అదే ప్రారంభిస్తాము.

SRI T. PAPA RAO :—ప్రతిజిల్లాకో donations, funds లేకుండానే freeగా ఒక కాలేజి ఇస్తామని చెప్పారు. అటువంటప్పుడు ప్రత్యేకించి శ్రీ కాకుళం జిల్లాలో, రెండులక్షలు ఇచ్చుకోండి అంటే, ఇది భాగ్యవంతుల జిల్లా అనా ?

THE HON. Sri B. GOPALA REDDI :—ఈ షరతు కడపజిల్లాకు, శ్రీ కాకుళంజిల్లాకు పెట్టినారు. కడపజిల్లాలో రెండులక్షలు వసూలుచేసి, hostel కట్టించుకొన్నారు. శ్రీ కాకుళంజిల్లావారినికూడ రెండు లక్షలు వసూలుచేసి కట్టించండని మేము కోరాము.

SRI P. SURYANARAYANA :—ప్రస్తుతం 116 వేలు అయినా hostel building కు వినియోగించి కట్టించవలెనని కోరుతున్నాను.

THE HON. Sri B. GOPALA REDDI :—అంటే college building ఇప్పుడు అక్కరలేదన్నమాట. Hostel building ఉంటే చాలునా ?

Sri P. SUNDARAYYA :—ఏదో ఒక building ఇప్పుడు ఆరంభిస్తే రెండవ building తరువాత వస్తుందనే నమ్మకం ఉంటుంది.

THE HON. SRI B. GOPALA REDDI :—116 వేలుతో hostel building కూడ పూర్తి కాదేమో అని భయముగా ఉన్నది.

SRI L. LAKSHMANA DAS :—ఈ లక్షపదహారువేల రూపాయలు అక్కడి హాస్టలును గురించి యిచ్చారు. కాని college buildings కట్టటానికి ప్రజలు ఏమీ యివ్వవలసినపనిలేదు అన్నారు. పోనీ, యీ సంవత్సరము కాకపోయినా వచ్చేసంవత్సరము అయినా ఆహాస్టలు కట్టించడానికి ప్రభుత్వముగట్టి ప్రయత్నము చేస్తుందా ?.

THE HON. SRI B. GOPALA REDDI :—రాబోయే మార్చినెలలో బడ్జటు వస్తుంది. అప్పుడు దాని విషయము చూడండి.

Sri P. GUNNAYYA:—అధ్యక్షా, మంత్రిగారు రెండులక్షలు donation క్రింద యివ్వాలని అంటున్నారు. అలాంటప్పుడు ఆ జిల్లావారు ఆ చందా యివ్వలేకపోతే, అప్పుడు అక్కడ కాలేజి వుంటుందో వుండదో మంత్రిగారు చెబుతారా ?

THE HON. SRI B. GOPALA REDDI:—చాలా తీవ్రంగా ఆలోచించవలసిన సమస్యగా వుంటుంది.

[23rd September 1955

Nakkalakalva Scheme in Nellore district.

411—

* 860 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government have sanctioned Nakkalakalva Scheme in Nellore taluk and district in the current year ; and

(b) if so, the estimated cost of the scheme ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) No such scheme is sanctioned in the current year.

(b) Does not arise.

SRI S. VEMAYYA :—ఈ స్కీము వెనుకబడిన యూడూరు వగైరా గ్రామాలకు ఉపయోగపడుతుంది కాబట్టి లోగడ వీటిని examine చేసివున్నందున వాటికి estimates ఏవైనా వున్నవేమో చెబుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—estimates వగైరాలు యేవిగూడా లేవు. వాటిని పరిశీలించమని యింజనీర్లకు మాత్రము చెప్పాము.

Representation to Women in all Panchayats.

412—

* 1495 Q.—SRI P. RANGA REDDI ; Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state—

(a) whether the Government are considering the question of giving representation to women in all panchayats in the State by way of nomination ; and

(b) if so, the number for each panchayat board ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) The M. V. P. Act as it is, contains no provision for the reservation of seats for women. The question of making such a provision is under consideration.

(b) The question does not arise, until the Act is amended so as to contain such a provision.

SRI P. RANGA REDDI :—పంచాయతీలలో హరిజన స్త్రీలకు ప్రాతినిధ్యము యివ్వటానికి యే కారణములవల్ల నామినేషను చేయటానికి ప్రభుత్వము ఆలోచన చేస్తున్నదో చెబుతారా? అలాంటి ఆలోచనవస్తే, అట్టి స్త్రీలకు అగ్రస్థానం నిర్ణయము యేదైనా వుంటుందా?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—మామూలుగా యితర స్థానిక సంస్థలలో స్త్రీలకుగాను కొంతవరకు reservation వున్నది. కాబట్టి పంచాయతీలలో గూడా వారికి ప్రాతినిధ్యము యివ్వాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము.

SRI A. KALESWARA RAO :—పంచాయతీలు అన్నింటిలో కూడా హరిజన స్త్రీలకు ఎన్నికల ద్వారానే joint electorates లో ప్రాతినిధ్యము యివ్వటానికి ప్రభుత్వము ఆలోచిస్తే బాగుంటుందేమో. అటువంటిది ప్రభుత్వము ఆలోచిస్తుందా?

THE HON SRI A. B. NAGESWARA RAO :—ప్రభుత్వానికి ప్రస్తుతము అటువంటి ఆలోచన యేమీ లేదు. అటువంటి తీర్మానాలు ఏవైనా ప్రభుత్వానికి వస్తే, ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Kachavaram Anicut.

413—

* 1039 Q.—SRI A. KALESWARA RAO : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government have taken steps to take the Kachavaram Anicut adjacent to Jaggayyapeta Dam, Krishna district under their control ;

(b) if so, with what result ; and

(c) the steps proposed to be taken to increase the ayacut under the said anicut ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) & (b) The Kachavaram Anicut was taken over on lease for 99 years from the Government of Hyderabad subject to certain terms.

(c) The Government do not propose to increase the ayacut under the anicut.

SRI A. KALESWARA RAO :—హైదరాబాదు ప్రభుత్వముతో. ఏఏ terms and conditions తో ఆ ఆనకట్ట యీ ప్రభుత్వము తీసుకున్నదో చెబుతారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI : The terms of agreement are :

1. that the net amount payable to Hyderabad Government per year should be Rs. 8,393-8-0 ;

2. that during the period of the lease, the Hyderabad Government will see that the existing supply is maintained ;

3. that the Madras (now Andhra) Government would see that the works were maintained properly and would not take any action to impeach the supply in the channel.

ఈ మూడు conditions వున్నాయి.

Sri A. KALESWARA RAO :—దీనిక్రింద సాగుఅయ్యే భూములకు హైదరాబాదు ప్రభుత్వానికి ఏదైనా సొమ్ము యీ రైతులు చెల్లించుకోవలసి వస్తుందా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—ప్రభుత్వము రైతుల వద్దనుంచి వసూలుచేసిన సొమ్మును చెల్లిస్తున్నది గదా !

Sri PILLALAMARRI VENKATESWARLU :—కాలువగట్లు తెగిపోయినప్పుడు, ఆగట్లకు repairs క్రింద అయ్యే ఖర్చు యీ ప్రభుత్వము భరిస్తున్నదా, లేక హైదరాబాదు ప్రభుత్వము భరిస్తున్నదా ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—ప్రశ్నకు జవాబులోనే వున్నది. చదివాను వారు వినలేదనుకుంటాను. మరల చదువుతాను. "The present Andhra Government should see that the works are maintained properly." అని వున్నది.

SRI PILLALAMARRI VENKATESWARULU :—మొన్నటి దఫా కట్టలు తెగిపోయినవి. ఇంతవరకు వాటికి repairs ఏమీ జరుగలేదు. దానికి కారణము ఏమిటి ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—ప్రత్యేక ప్రశ్న వేస్తే అప్పుడు ఆ కట్టలు అన్నీ చూచి, జవాబు చెబుతాను.

MR. SPEAKER :—Questions are over.

II. ADJOURNMENT MOTIONS.

(a) *Re* : Eviction of tenants.

12-Noon

MR. SPEAKER : The hon. Member Sri P. Narasimhappa Rao has given notice of an adjournment motion which reads as follows :

> "The Assembly stands adjourned to discuss the situation arising out of the forcible eviction of the tenants by big land lords in Srikakulam district, though the tenants are cultivating these lands from times immemorial and appeals to the Government to protect them by sufficient executive and legislative action for occupancy rights."

The matter is indefinite. If the evictions are from the inam lands, there is the Act protecting the inam tenants. If it is from jirayati lands, it is in the usual process of law that evictions are made. Therefore, consent is refused.

(b) *Re* : Eviction of banjar cultivators.

MR. SPEAKER : The hon Member Sri Vavilala Gopalakrishnayya has given notice of a similar adjournment motion which reads as follows :

> "This Assembly stands adjourned to discuss the situation arising out of the eviction of the Banjar cultivators by the Revenue Officials of the Government when the crops are just under harvest."

For the same reasons as for the above, consent is refused.

III. MESSAGES FROM THE GOVERNOR.

(a) Re : MADRAS DISTRICT MUNICIPALITIES (Andhra Amendment) Bill, 1955.

MR. SPEAKER : I have to announce to the House that the following message, dated the 14th August, 1955 has been received from the Governor of Andhra :

> "In pursuance of Article 207, Clause (3) of the Constitution of India, I, C.M. Trivedi, Governor of Andhra, hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955."

(b) Re : ANDHRA ABSORBED ENCLAVES (Hyderabad Jagirdars Commutation sum and allowance) Bill, 1955.

MR. SPEAKER : I have to announce to the House that the following message, dated the 16th July, 1955 has been received from the Governor of Andhra :

> "In pursuance of Article 207, Clause (3) of the Constitution of India, I, C.M. Trivedi, Governor of Andhra, hereby recommend to the Andhra, Legislative Assembly consideration of the Andhra Absorbed Enclaves (Hyderabad Jagirdars Commutation Sum and Allowance) Bill, 1955."

[Note :—An asterisk at the Commencement of a speech indicates revision by the Member.]

IV. GOVERNMENT BILLS.

(1) THE MADRAS DISTRICT MUNICIPALITIES (ANDHRA AMENDMENT) BILL, 1955.

THE HON. SRI A. B. NAGESWARA RAO : Mr. Speaker, Sir, I beg to introduce the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955 and move that the Bill be taken into consideration.

SRI PILLALAMARRI VENKATESWARLU : Sir, there are two Bills and we do not know which Bill the Hon. Minister has moved.

THE HON. SRI A.B. NAGESWARA RAO : Sir. the second Bill is the Andhra Second Amendment Bill.

MR. SPEAKER : There were two separate publications for these two Bills. To clarify the position, I may tell the House that the one that is now moved relates to the provincialization of Commissioners and the other is the Andhra Second Amendment Bill.

Sri PILLALAMARRI VENKATESWARULU :—అధ్యక్షా, ఒకే చట్టమునకు ఒకే రోజున రెండు amending bills ఎందువల్ల move చేయవలసివచ్చిందో నాకు అర్థము కావడములేదు. అందులో amendments ఇచ్చినప్పుడుకూడా చాలా అవకతవకలు ఉన్నాయి. Amendments ఇచ్చారు. మొత్తము రెండు కలిపి ఒకే బిల్లుగా మనము చర్చించేందుకు, amendments చేయడానికి వీలుంటుంది. ప్రతిమాట మారుస్తూ మంత్రిగారు ఇంకో amendment మళ్లీ ప్రవేశపెట్టారు.

MR. SPEAKER : Amendments can be moved at the appropriate time.

THE HON. SRI A. B. NAGESWARA RAO : The hon. Member has given notice of amendments to the second Bill.

SRI PILLALAMARRI VENKATESWARLU : I have sent amendments to both the Bills.

MR. SPEAKER ; We shall look into them later,

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అధ్యక్షా, మునిసిపాలిటీలలో మామూలుగా మునిసిపల్ కమీషనర్లు, ఇంజనీర్లు, ఆరోగ్యశాఖాధికారులు అని ముగ్గురు అధికార్లు ఉన్నారు. Health officers యొక్క పని, ఇంజనీర్ల యొక్క పని supervise చేసే అధికారము మునిసిపల్ కమీషనర్లకు ఉన్నది. ఇటువంటి principle Engineers, Municipal Health Officers కూడా State Service క్రింద recognise చేయబడిందే. వీళ్ళపని supervise చేసే మునిసిపల్ కమీషనర్ల యొక్క సర్వీసు స్టేటు సర్వీసుగా ఇంతవరకు recognise చేయబడలేదు. అది సరియైనపద్ధతిలేదు. అందువల్ల వీరి సర్వీసునుకూడా స్టేటుసర్వీసుగా చేసినట్లయితే మునిసిపల్ అధికారుల పని ఒకే సాంప్రదాయము క్రింద నడుస్తుంది. అంతేకాకుండా కమిషనర్లు ఇతర అధికారులమీద అధికారముచేసే హక్కుకూడా వారికి ఉంటుంది. మునిసిపల్ ఇంజనీర్లు, హెల్తుఆఫీసర్లకు పెన్షను పుచ్చుకోడానికికూడా హక్కు వున్నది. కాని కమీషనర్లకు ఆ హక్కులేదు. ఇందులో ఇంకా కొన్ని difficulties ఉన్నాయి. కొంతమంది Government servants మునిసిపల్ కమీషనర్లుగా transfer అయినారు. వారు మునిసిపల్ కమీషనర్ల సర్వీసులో ఉన్నప్పుడు ఆ సర్వీసువారికి పెన్షను పుచ్చుకొనుటకు కలువకపోవడమువల్ల, నెలకు 200 రూపాయలు draw చేస్తున్న ఆఫీసరుకు పెన్షను వచ్చేటప్పటికి, కమీషనరుగా వారి సర్వీసు లెక్కలోకి రాకపోవడమువల్ల 50 రూపాయల పెన్షనులో retire కావలసివస్తున్నది. ఇటువంటివి కొన్ని difficulties ఉన్నాయి కాబట్టి ఇదిచాలా చిన్నవిషయము. అందువల్ల వారి సర్వీసును తక్కిన ఆఫీసర్లతోపాటు స్టేటు సర్వీసుగా recognise చేయాలి కాబట్టి దయచేసి ఈ బిల్లును వారంతా ఏకగ్రీవంగా అంగీకరించాలని కోరుతున్నాను.

MR. SPEAKER : Motion moved :

"That the Madras District Municipalities (First Andhra Amendment) Bill, 1955 be taken into consideration."

SRI PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ కమీషనర్ల యొక్క సర్వీసును రాష్ట్రీయము చేయడము ఈ బిల్లుయొక్క వుద్దేశ్యమని చెప్పారు. ఈ బిల్లును drafts చేసినప్పుడు, వారు జాగ్రత్తగానే పరిశీలించివుంటారని అనుకొంటున్నాను. ఈ బిల్లు ఆచరణలోకి వచ్చినతరువాత జరిగేది ఒక్కపనిమాత్రమే కాదు. ఇంకా దీనికి సంబంధించిన

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

విషయాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు మనకు సర్క్యులేటు చేయబడిన Act లో చేర్మెనులకు కమీషనర్లమీద ఉన్న కొద్దిపాటి పెత్తనాన్నికూడా తీసివేయబోతున్నారు. ఈ నాడు అనేక మునిసిపాలిటీలలో చేర్మెనులకు, కవున్సిలర్లకు, కమీషనర్లకు సరిపడకుండా ఉన్నది. కమీషనర్లను మార్చాలని తీర్మానాలు చేసినటువంటి మునిసిపాలిటీలుకూడా ఉన్నాయి. ఉదాహరణకు రాజమండ్రి కౌన్సిలు ఒకటి ఆవిధంగా తీర్మానముచేసినది. వారు మాకు ఈ కమీషనరు వద్దనితీర్మానము చేసినప్పటికి కూడా ఆయన అట్లాగే కూర్చొని ఉన్నారు. గత చట్టంలో మునిసిపల్ కౌన్సిలు 2/3 వంతు మేజార్టీతో కౌన్సిలరుచు transfer చేయాలి అని తీర్మానముచేస్తే తప్పకుండా చేయాలనే క్లాజు ఉన్నది. ఇప్పుడు ఈ చట్టంలో ఈ అధికారాలుకూడా తీసివేసి ప్రభుత్వము కమీషనర్లను ఇష్టమువచ్చినట్లు transfer చేయవచ్చును అని ఉన్నది. అసలు ఈ మునిసిపాలిటీలకువున్న అధికారాలు చాలా కొంచెము, అవికూడా సంకోచిత పరచడానికి ప్రయత్నముచేస్తున్నారు. పూర్వము రత్నసభాపతి మొదలియార్ కమిటీ రిపోర్టులో కమీషనర్లమీద మునిసిపాలిటీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలని సూచించారు. ఈనాడు ఈవిషయాన్ని దృష్టిలోకి తీసుకుంటే కనీసం 2/3 వంతు మెజార్టీతో కమీషనరుచు తొలగించేదానికికూడా అవకాశము లేకుండా చేసే బిల్లు తీసుకవచ్చి ఇందులో ఏమీలేదు. ఇదిచాలా చిన్నవిషయము అంటున్నారు. కమీషనర్ల సర్వీసును రాష్ట్రీయము చేస్తున్నారనడము ఏ మాత్రము సబబు కాదు. ఎందువల్ల తీసుక రావలసి వచ్చిందో అర్థము కావడము లేదు. ఎందువల్ల ఈ రోజున మునిసిపాలిటీలకు ఉన్న కొద్ది పాటీ అధికారాలనుకూడా సంకుచిత పరచినారు? రాష్ట్రీయము చేయడమంటె మునిసిపలు కవున్సిలర్లు తమ ఇష్టమువచ్చినట్లు మునసిపాలిటీలమీద పెత్తనము చెలాయించమని వుద్దేశ్యమా. ఈ నాడు మునిసిపలు కౌన్సిలు ఏదైనా ఒక తీర్మానముచేస్తే ఆతీర్మానాన్ని ఆటంకపరచడానికికూడా అవకాశాలు ఉన్నాయి. మనలాగానే మునిసిపల్ కౌన్సిలునుకూడా ప్రజానీకమే ఎన్నుకొన్నది. ఈనాడు ఇక్కడ కూర్చున్నవారిలో మునిసిపల్ చయిర్మనులుగాను, కౌన్సిలర్లుగాను చేసి ఈ కమీషనర్లక్రింద బాధపడినవారు చాలామంది ఉన్నారు. ఈనాడు అవన్నిమరచిపోయి మంత్రికాగానే అసలు ఉన్నవిషయాన్నంతా తీసివేసి ఈబిల్లును తీసుకువచ్చి పెడుతున్నారు. అందువల్ల ఈబిల్లును ఆమోదించడానికి వీలుగాని పరిస్థితిలో ఉన్నాము. వారి సర్వీసును రాష్ట్రీయము చేయడమంటే గవర్నమెంటు ద్వారానో, దేనిద్వారానో చేయడానికి వీలుంది. మునిసిపాలిటీల డబ్బుతో ఈ కమీషనర్లను పోషిస్తూ ఈ పార్టీమీద ఈ మునిసిపాలిటీలకు ఏ విధమైన అధికారాలు లేకుండాచేయడము న్యాయమా అని అడుగుతున్నాను. సెలవుకావాలంటే చేర్మెనులకు అనుమతి పొందవల్సిన అవసరము లేదా? కౌన్సిలు పర్మిషను తీసుకుంటె తప్పా?

ఈనాడు కౌన్సిలు అంత బాధ్యతారహితంగా వుంటుందనే భావము మంత్రిగారికి, ప్రభుత్వానికి ఎందువల్ల కలిగిందో నాకు అర్థము కావడములేదు. ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని శాసనసభ్యులను కోరుతున్నాను. దీనిని వారి పార్టీ సమావేశములో చర్చించారో లేదో తెలియదుకాని, నిజముగా చర్చించి ఉంటే కౌన్సిలర్లుగాను, చేర్మనులుగాను ఉన్నటువంటి సభ్యులు ఇంతమంది ఇక్కడఉండగా ఆ బిల్లు వారి పార్టీసమావేశంలో ఏవిధంగా ఆమోదింపబడ్డదో నాకు అనుమానంగా ఉన్నది. అందువల్ల దీంట్లో ఉన్న ఈ ప్రమాదాన్ని తప్పకుండా గుర్తించాలి. ఈ బిల్లులోని సవరణ ఈ విధంగా ఉంది :

'The State Government shall have power—

(a) to regulate the classification methods of recruitment conditions of service, pay and allowances and discipline and conduct of the Commissioners ;

(b) to grant leave to or to withdraw, any Commissioner, and appoint another in his place.

ప్రజాస్వామికమును ఈ నాడు ఎందువల్ల తృణీకరించవలసి వచ్చింది. ప్రజానీకమే మునిసిపల్ కౌన్సులును ఎన్నుకున్నది. మునిసిపలు కౌన్సిలుచేసిన తీర్మానమునకు కమీషనరు భిన్నంగా ప్రవర్తిస్తే వారిమీద చర్యతీసుకొనే అధికారము వారికి లేదా ? ఈ నాడు మన సెక్రటరీలమీదగాని, మన ఉద్యోగస్థులమీదగాని మన అసెంబ్లీకి అధికారము లేకుండాపోయిందా ? మంత్రివర్గానికి అధికారము లేకుండాపోయిందా? మొన్న మొన్నటివరకు చేర్మనుగా చేసివచ్చినవారు మంత్రిగావుండి కనీసం ఇప్పటి వరకు ఉన్నటువంటి అధికారాన్ని కూడా తీసివేయడానికి ఎందువల్ల పూనుకొన్నారో బోధపడటం లేదు. అందువల్ల దీనిని ఎటువంటిపరిస్థితిలోను అంగీకరించడానికి సిద్ధంగాలేము. దీనిని మార్చవలసిన అవసరము ఉన్నదని మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈనాడు amending బిల్లు తీసుకువస్తున్నాము. అది మన బిల్లులో ఒక ఆందోళన కలగగానే, లేకపోతే ఒక ఆఫీసరుకు ఇబ్బందిరాగానే దానిని తీసుకు వచ్చి ఒక form లో పెట్టమని అడుగుతున్నాము. కమిషనర్ల సర్వీసును, రాష్ట్రీయ సర్వీసు చేయడానికి ఒకబిల్లు తీసుకొని రావలసిన అవసరము లేదు. లేకుండానే చేయవచ్చును. ఆ పద్ధతి అవలంబించవచ్చు. మునిసిపాలటీల Act 1920 సం॥లో ఆనాటి బ్రిటిషు ప్రభుత్వము ప్రజాప్రతినిధుల చేతులల్లోకి పోతుందేమో అనే భయంతో వారిచేతుల్లో నే ఉంచుకొనేవారు. వారియిష్టము వచ్చినట్లు తీర్మానాలు

చేస్తారనే టటువంటి ఉద్దేశ్యముతో జాతీయభావములను అణగ గొట్టాలని తీసుకు వచ్చినటువంటి కమీషనర్లను అదేవిధముగా యీనాటికికూడా కొనసాగిస్తూ వారికి యిచ్చినటువంటి కొద్దిపాటి అధికారాలను మన జాతీయ మంత్రివర్గము అని చెప్పుకొనే టటువంటి వీళ్లు తీసివేయడానికి పూనుకున్నారంటే ఏవిధముగా సహించి ఊరుకోవాలో బోధపడటము లేదు. కమీషనర్లు ఉన్నారు. Health officers వున్నారు. ఇంజనీర్లు ఉన్నారు. వీరికి వారికి వున్నటువంటి సంబంధము ఏమిటి ? ముగ్గురు మూడుదార్లలో పోతున్నటువంటి మునిసిపాలిటీలు లెవా ? వాటినన్నింటిని ఏవిధముగా క్రోడీకరించాలి ? వాటినన్నింటిని ఏవిధముగా సమన్వయ పరచాలి ? మునిసిపల్ చైర్మనులకు, మునిసిపల్ కౌన్సిలర్లకు ఇంతకంటే ఎక్కువ అధికారాలు ఇస్తేనేగాని మునిసిపాలిటీలలో charm అనేది వుండదనే విషయాన్ని మాత్రము మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. చైర్మనుగా పనిచేస్తూ మంత్రిగారుకూడా అదేబాధను అనుభవించి వుంటారు. కాని మంత్రి కాగానే మరచిపోయి వుంటారు. అది మనయొక్క దురదృష్టమే.

THE HON. Sri A. B. NAGESWARA RAO :—మరచిపోతే దండి.

Sri PILLALAMARRI VENKATESWARLU :—మరచిపోకపోతే ఈబిల్లు ఎందుకు తెచ్చారు ? మునిసిపలు కౌన్సిలర్లుగాని, చైర్మనులుగాని, health officer గాని ఏ ఉద్యోగిఅయినాసరే ఏ నిర్ణయమునకు కట్టుబడి వుండాలనేది ఈ Act లో ఎంతవెదకినను కన్పించడము లేదు. కమీషనర్లను transfer చేయడానికి 2/3 వంతు మెజారిటీ ఎందుకు అంటాను. చైర్మనును ఎన్నుకొనుటకు 2/3 వంతు మెజారిటీ అక్కరలేదా ? మాకు ఈ కమిషనరుకు సమన్వయము గుదురుటకు లేదు కాబట్టి మాకు ఈయన వద్దనిఅంటే ఆయన తనయిష్టము వచ్చినట్లు తోకజాడిస్తున్నాడు. ఈ కమిషనరు మాకు వద్దని చెప్పడానికి చైర్మనులకుగాని, కమిషనర్లకుగాని అధికారములేదా ? ఇది ఈనాడు ఉన్నటువంటి పొజిషను. ఎంతకాలము ఈ పద్ధతిని కొనసాగిస్తారో బోధపడడములేదు. అందువల్ల ఈ బిల్లును ఈరూపంలో తీసుకురావడం చాలా పొరపాటు అని చెబుతున్నాను. ఇది పూర్వపు Act లో ఖచ్చితంగా ఉన్నది. ఇవన్నికూడా దాంట్లోనుంచి తీసివేస్తున్నారు. 2/3 వంతుల మెజారిటీతో ట్రాన్స్ఫరు చేయడానికి అవకాశము వున్నది. సెలవు కావలయునంటే ఎవరికి అర్జీ పెట్టుకోవాలి. ఈ విషయంలో చైర్మనులను కమిషనర్లు ఎందువల్ల గుర్తించకూడదు. ఈ సెలవుఅర్జీని చైర్మనుకు పంపిస్తే ఆయన దానిని మంజూరుచేసే

అధికారము లేదా ? వీరి సర్వీసును రాష్ట్రీయము చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వము అధికారముక్రింద వుంటారు కనుక ఈ అవకాశము ఇవ్వకూడదని తోసివేస్తారేమో. ఆ వాదనను అంగీకరించినప్పటికీకూడా దాంట్లో "చైర్మనుయొక్క అనుమతితో" అని ఒక చిన్న క్లాజు పెట్టుకుంటే మీకు వచ్చేటటువంటి నష్టముఏమిటి ? చైర్మను అంత దుర్మార్గుడుగా ఉంటాడని మీరు ఆశిస్తారా ? ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి ఉద్యోగి ఎంత మంచివాడయినప్పటికికూడా ఎంత సక్రమంగా ప్రవర్తించినప్పటికికూడా, వారిలోవచ్చే చిక్కులు పరిష్కారము చేయడానికి ఏమైనా మార్గము ఈ బిల్లులో ఎక్కడఅయినా ఉన్నదా ? ఎక్కడా కనిపించడములేదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ బిల్లును ఈ విధముగా ఆమోదించడము కష్టము. దానికి అనేక amendments కూడా వచ్చినవి. అన్నికూడా మునిసిపలు కమీషనర్లయొక్క అధికారాలను సంకుచితపరిస్తే మ్యునిసిపల్ కౌన్సిలుయొక్క అధికారాలకు వారు లోబడి వుండాలని. నన్ను అడిగితే కమిషనర్లనే తీసివేయాలనే చెబుతాను.

12-30 p. m.

కమిషనరు అవసరంలేదని నా ఉద్దేశం. మునిసిపాలిటీలలో మేనేజరుపదవికి కమిషనరును పెడితేచాలదా ? కమిషనరునుపెట్టి మునిసిపాలిటీల నెత్తిమీదకూడా బరువు ఎందుకు ? అసలే డబ్బులేక మునిసిపాలిటీలు అవస్థలు పడుతున్నాయి. ఇంత పెద్ద జీతాలతో కమిషనరును ఎందుకువేయాలి. Manager చేయలేనిపని కమిషనరు ఏమిచేస్తాడు ? Health officer ఆరోగ్యవిషయాలు, ఇంజనీరు ఇంజనీరింగు విషయాలను చూస్తుంటే వేరుగా కమిషనరు ఎందుకు ? ఈ పోస్టు శుద్ధ దండుగ. ఆ కమిషనరు మునిసిపాలిటీకిలోబడి పని చేయడు. కమిషనర్లను సర్వస్వతంత్రులుగా చేసినతరువాత, మునిసిపల్ కౌన్సిళ్ళకుఉండే స్వతంత్ర కార్యకలాపాలు ఏమిటో నాకు బోధపడడంలేదు. ఇకమీద కమిషనరుమీద కోపంవస్తే, నాగేశ్వరరావుగారి దగ్గరకు పరుగెత్తుకొనివస్తే వారు చేస్తారు. అంతమాత్రంగా వారిని మన్నిస్తే ఏమిపోయింది ? మామీద మీకు విశ్వాసంఉంటే మా సోదరులుమీద ఎందుకు విశ్వాసం ఉండదు ? ప్రజలచేత ఎన్నుకోనబడిన వారు Chairman ఏ పార్టీకి చెందినవారైనా తనమీద ఉన్నబాధ్యతను విశ్వాసాన్ని గుర్తించవలసియున్నది. Chairman కు అధికారాలు లేకుండాచేసి ఇంకా ఎక్కువ అధికారాలు ఇస్తాము అని చెప్పడం ఎందుకో తెలియడంలేదు. ఈ బిల్లు draft చేసినది మంత్రివర్గంకాదు. కేవలం ఆఫీసర్లు తయారుచేసారు. ఆఫీసరుకు చిక్కువస్తే ఒకబిల్లు తీసుకువచ్చే మునిసిపాలిటీ ఆక్టు సమగ్రంగా సవరించాలని తీసుకవచ్చి

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

అందరూ అంగీకరించినదే. రెండు సంవత్సరాలనుంచి అధికారంలో ఉన్నారు. మద్రాసులోకూడా కాంగ్రెసుపార్టీ యేఅధికారంలో ఉన్నది. వరుసగా ఇంతవరకు అధికారంలోఉన్న కాంగ్రెసుపార్టీ ఈ చట్టాన్ని సమగ్రంగా సవరించి ఎందుకు క్రొత్తచట్టాని చేయలేదు? ఏ ఒక్క చట్టాన్ని అయినా పూర్తిగా సవరించి తీసుకువచ్చారా ఇంతవరకు? ఒకచట్టం, దానివెనకవే amendment, బిల్లు అయిన 24 గంటలలో సిరాతీసి ఆరకుండానే దానికి amendment, ఇదేనా చట్టాలనుచేసేపద్ధతి? Amendment తెచ్చేపద్ధతి మీరు ఆలోచించుకోవాలని చెప్పుతున్నాను. మీరు ఈ రకంగా చేస్తున్నారంటే మీకు ఒకటే ధైర్యం-మీ వెనుకాల మనుష్యులు ఉన్నారు, మమ్ములను ఎన్నుకున్నారు, 5 సంవత్సరాలవరకు మమ్ములను ఎవరూ ఏమిచేయలేరు, వారి నోటికి తాళంవేస్తాం అని. ఈ అహంకారంతో, ధీమాతో ప్రవర్తిస్తున్నారు. ఇదివరకు మాదిరి 2/3 వంతులు మెజారిటీతో ప్యాసు చేస్తే transfer చేసే అవకాశాన్నిఅయినా తీసివేస్తున్నారు. మెజార్టీ తీర్మానం ప్యాసుచేస్తే చాలదా? అంతవరకు ఎందుకు? ఈ కమీషనరుతో నేను ఏగలేకుండా ఉన్నాను, మా కార్యక్రమాలను కుంటు పరుస్తున్నాడని transfer చేయించకూడదా? ప్రజలచేత ఎన్నుకోబడిన Chairman ఏ ఉద్యోగిఅయినా బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే అతనిని transfer చేయడంలేదా? మొన్న మొన్నవరకు Chairman గా ఉండి M. L. A. అయి, మంత్రి అయినంతమాత్రం చేత ప్రత్యేకంగా వచ్చేహక్కులు ఏమిటి? Constitution ప్రకారంవచ్చిన అధికారాలుతప్ప ఈనాడు అధికారాలు కుంబాచపరచడానికి కారణం ఏమిటి? మంత్రిగారు ఈ బిల్లులో ఏమిలేదు, వారిని provincialise చేస్తున్నాము అన్నారు. Provincialise చేయడానికి ఒక order చాలును. ఇదిఅంత simple కాదు. దీని వెనకాల కుంభకోణం చాలాఉన్నది. ఈనాడు రాజమండ్రి Council 2/3 మెజారిటీతో కమిషనరును transfer చేయాలని తీర్మానం ప్యాసుచేసినది, ఆ అధికారం Council కు ఉన్నది. దానితో వచ్చింది. ఈ బిల్లు ఉన్న అధికారాన్ని ఎందుకు సంకుచిత పరచాలి? కమిషనరుమీద ఒక charge frame చేసి కవున్సిలు విచారణచేసేందుకు ఏమైనా అధికారం ఉన్నదా? Council చేతుల్లో ఏమిలేకుండా చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలనుంచి పనిచేస్తున్నారు కమిషనర్లు. ఏవిధంగా పనిచేస్తున్నారు? ఎన్నో మునిసిపాలిటీలలో పన్నులు బకాయిలు పడిఉన్నాయి. వారు నిజంగా సమర్థంగా పనిచేస్తుంటే ఎందువల్ల పన్నులు సరిగ్గా వసూలు చేయలేకపోతారు? ఈ కమిషనర్లు చేస్తున్నా duties ఏమిటి? ఈ ఉద్యోగాలను నిలబెట్టవలసినపని ఏమిఉన్నది? ఈ ప్రశ్న ఈవేళ

నేను అడుగుతున్నాను. ఇదివరలో కాంగ్రెసు శాసనసభ్యులే, కాంగ్రెసుసంస్థే ఇటువంటి ప్రశ్నలు లేవదీసింది. ఇప్పుడు తిరిగి కమిషనర్ల అధికారాలు ఎక్కువచేసి పూర్తిగా నెత్తిన కూర్చోబెట్టుకోవాలని చూస్తున్నారు. శాసనసభలో చర్చించేటప్పుడు ప్రతిపార్టీ పార్టీదృష్టితో నేచూస్తే మనం ఒక్క మంచిపనికూడా చేయలేము. ఇప్పుడు ఉన్నవారిలో మా కమ్యూనిస్టుపార్టీకి చెందినవారెవరూ Chairman గా లేరు.

Sri S. BRAHMAYYA :—ఉన్నారు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—లేరు. ఆ విషయం నాకు బాగా తెలుసును. ఆ విషయం నాకే వదిలెయ్యండి. ఈనాడు కమ్యూనిస్టుపార్టీవారెవరూ Chairman గా లేరు. కాంగ్రెసువారే Chairmen గా ఉన్నారు. కాబట్టి కమిషనరులు ఉండాలని నేను అనుకోను. Chairman ఎవరైనా, ఏ పార్టీకిచెందినవారైనా, వారికి పూర్తిహక్కులు ఉండాలని—మనకున్న అన్ని హక్కులు వారికికూడా ఉండాలని—అంటున్నాను. ప్రజలకు పరిపాలన అప్ప చెపుతాం అంటున్నారు. వారికి ఇచ్చినప్పుడే మనం ఆశించే ప్రజాస్వామికం వృద్ధిలోనికి వస్తుంది. పంచాయితీ రాజ్యంఅంటున్నారు. అన్నిచోట్ల పంచాయితీలు పెట్టి ప్రజలకు అధికారం అప్పచెబుతారట. ఉన్న అధికారాలనే గొళ్లుఊడగొట్టి లాక్కుంటూ, మరొకప్రక్క ప్రజలను పరిపాలన అప్పచెబుతాం అని చెప్పడం ఎందుకు? ఈ మంత్రులు చెప్పడందేనికి ప్రజలను మోసముచేయడానికి కాకపోతే? ఇది వట్టి simple బిల్లుమాత్రంకాదు. కౌన్సిలు చేతులోవుండే కాస్త అధికారాలు కూడా పోతాయి. ఏమివచ్చినా Chairman నాగేశ్వరరావుగారి దగ్గరకో, గోపాలరెడ్డిగారి దగ్గరకో రావలిసిందేతప్ప కమిషనర్లను ఏమీచేయలేము. గోపాల రెడ్డిగారు ఇక్కడలేరు. తాము ఇక్కడ ఉండడం అవసరంలేదనుకున్నారు, పాపం. వారంటారు ఉద్యోగస్థులంతా రాక్షసులా అని. ఎవరూ రాక్షసులుకారు. అందరూ మనుష్యులే. రాక్షసకృత్యాలు చేసేటప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడే విషయమై ఆలోచిస్తున్నాం కాని ఎవరూ రాక్షసులుకారు. Councillors దుర్మార్గులు కావచ్చు Commissioner మంచివారు కావచ్చు. కాని ప్రజాస్వామికాన్ని, కాపాడుకోనడానికి కావలిసిన పద్ధతులనే మనం ఆలోచిస్తున్నాము. దీనిని simple అంటే నమ్మవద్దు అనిచెబుతున్నాను. మా పార్టీలో చర్చించకపోతే, చర్చించుకుని ముందుకురండి. ఈనాడు ఒకసారి తీర్మానంచేస్తే మార్చడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. బ్రిటిషువాళ్లుచేసిన శాసనాలను మార్చడానికి మనకు

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

ఇంతవరకు కాలేదు. Basic principle నే మార్చలేకపోయినారు. చేతిలో ఉండే కొద్ది అధికారాన్ని వదులుకోరాదని కోరుచున్నాను. Provincialise చేయుటానికి అడ్డంకులు ఏమీలేవు. G. O. ద్వారా చేయవచ్చును. Act లో లేని పనులను అనేకం రూల్సుద్వారాచేసి తరువాత చట్టం తీసుకురావచ్చును. ఎవరూ question చేయరు, Court కు పోరు. అది చేయకుండా, రూల్సుద్వారా కాకుండా దీని కోసం ప్రత్యేకచట్టం ఎందుకు ?

అందువల్ల మీరందరూకూడా ఈవిషయములో జాగ్రత్తగా ఆలోచించి కొద్ది పాటి అధికారాలైనాసరే చేతులలోనుంచి జారవిడువవద్దని హెచ్చరికచేస్తున్నాను. ఇంకొకకారణము చెబుతున్నాను. Health Officerకు, Municipal Engineerకు, కమిషనరుకు కోఆర్డినేషను ఉండాలి. ఎక్కడో కూర్చున్న Inspector of Local Boards ఏమిచెయ్యగలదు ? Co-ordination కావలసినది చేరు మేనుకు కౌన్సిలుకు కాదు. లోకలుగా ఏమీ జరుగుతుందో చేరు మేను చెయ్యాలేదా ? మంత్రులుగారు మీరు చెయ్యడంలేదా ? మంత్రి అయిన తరువాత శక్తిసామర్థ్యములు ఏలాగ వస్తాయి ? కనుక దీనిని సాకల్యముగా పరిశీలించవలెనని నేను కోరుచున్నాను. ఇక్కడ ex-chairman లు ఉన్నారు. మీరు ఇక్కడ చేసేది Inspector of Local Boards చూస్తాడా ? కాలువలు సరిగాలేకపోతే ఎవరు చూడాలి ? కమిషనరు. Health Officer, Engineer పోట్లాడుకుంటూ ఉంటే ఎక్కడో మద్రాసులోనుంచి దివ్యదృష్టితో చూడగలడా.

(At this stage Sri M. R. Appa Rao occupied the Chair.)

మంత్రిగారు పూర్తిగా ఆలోచించి ఈ బిల్లు తీసుకొని రాలేదు. దానితో ఏదో తీవ్రమైన పొరపాటు ఉండితీరాలి. డిపార్టుమెంటు ఏదివ్రాస్తే అది సంతకము పెట్టడము అలవాటు అయినది. ప్రజాస్వామ్యరక్షణ అని ఈ విధముగా చెయ్యడము న్యాయంకాదు. ఆలోచన లేకుండా ఈ మంత్రివర్గం చేస్తున్నదని ఈబిల్లుచూస్తే తెలుస్తుంది. మేము ఏదిచెప్పినా ఈమంత్రివర్గం పునరాలోచనచెయ్యదు. ఈనాడు మంత్రివర్గము తిరిగి ఆలోచించడము లేదు. అందువల్ల ఈనాడు ఈబిల్లు ప్యాసుకాక పోతే ఏమిపోయింది. తలక్రిందులు అవుతుందేమో తెలియదు. మేము ఏమిచేసినా చెల్లుతుందని అనుకోవద్దు. ప్రజాస్వామికమునకే అసలు భంగము కలుగుతూఉంది. కమిషనరుల చేతులలో కీలుబొమ్మలు అవుతున్నారు. ఈనాడు ప్రజలహక్కులకు

భంగము కలిగించేబిల్లు తృణీకరించండి. దానినిగురించి ఆలోచించుకొన వచ్చును తొందరలేదు. ఈవిషయములో ఎక్కువమంది సభ్యులు ఏకీభవిస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు చెబుతున్నారనుకోవద్దు.

SRI T. JALAYYA :—సభాపతీ, Municipal Commissioners ను గురించి ఈ బిల్లును మంత్రిగారు మన ఎదుట పెట్టడము మనకుసంతోషమే. బొబ్బిలి రాజాగారి ప్రభుత్వం ఉండగా కమిషనర్లను మనమీద పెట్టింది. కౌన్సిలుపనులకు అడ్డముగా ఉన్నారు, వారికి సర్వాధికారము ఇచ్చారు. రాజగోపాలాచారి టైములో 1939 లో నేను Chairman గా ఉన్నప్పుడు Commissioners powers తగ్గించి Chairmen కు కొన్ని అధికారాలు ఇచ్చారు. తరువాత Health Officer లకు ఎక్కువ powers ఇచ్చారు. అప్పుడు మేము చెప్పినాము. తరువాత ఇంజనీర్లను provincialise చేశారు. Commissioners కు తక్కువజీతం గనుక provincial అధికారులమీద అధికారం చెలాయించడము చాలాకష్టము. వారిని transfer చెయ్యవలెనంటె 2/3 majority ఉంటేగాని వీలులేదని Act లో ఉంది. ఇప్పుడైనా ఆక్టు మార్చాము అని అంటున్నారు. కమిషనర్లను provincialise చెయ్యకుండా ఉండాలని నేను amendment కూడా ఇచ్చాను. అయిదు సంవత్సరాలవెనుక అయినా చెయ్యవలయును. నాల్గవక్లాజు తెచ్చి మిగతా క్లాజు omit చేస్తే Municipal Commissioner లకు భంగమురాదు కనుక అది వారు ఆలోచిస్తే ఈ బిల్లును pass చేయించుకొందామని నేను చెబుతున్నాను. ఈ నాడు శాసనసభలో ఎందరో మునిసిపల్ చేర్మనులు ఉన్నారు. మునిసిపల్ చేర్మనుగా ఉన్న నాగేశ్వరరావుగారు ఈనాడు మనకు మంత్రిగా Local Administration జయప్రదముగా ఉండేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. నాల్గవక్లాజును ఉంచి మిగతా clauses ను omit చెయ్యడానికి అంగీకరిస్తారని ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

A. YERUKU NAIDU:—అధ్యక్షా! మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టులో కమిషనర్లక్రింద పనిచేసే ఇంజనీర్లమీద ఆమీద అజమాయిషీచేసి Amendment తీసుకొనిరావడము మంచిదే. కమిషనర్ల ఉద్యోగాలను Provincialise చేయవచ్చును కాని అధ్యక్షులకు ఉన్న అధికారములు అమెండుమెంటు ద్వారా తీసివెయ్యడంచాలా అన్యాయముగా ఉంది. చేర్మనుల మండలివారు అధికారాలు కావాలని కోరుచున్నప్పుడు ఉన్న అధికారాలను తీసివెయ్యడము జరుగుతుంది. పరిపాలనాధికారం కమీషనర్ల చేతులలో పెట్టడము న్యాయము కాదు.

ఐతే వారిపైని అజ్మాయిషీ చేసేందుకు మ్యునిసిపల్ కౌన్సిలుకు అధికారం ఉండాలి. కమీషనర్ క్రింద పనిచేసే ఇంజనీర్లపైగాని, Health Officer లపైగాని అజ్మాయిషీ చేసేందుకుగాను కౌన్సిలుకు ఉన్న అధికారం తీసివెయ్యడం ఏమీబాగా లేదు. వారిపై అజ్మాయిషీ చేసేందుకు council కు అధికారం ఇవ్వడానికి బదులుగా Sub Section 4 క్రింద ఉన్న అధికారంకూడా తీసివెయ్యడం ప్రజాస్వామికానికి విరుద్ధంగా యున్నది. ఈ ప్రజాస్వామ్య రోజులలో మనం పురోగమించేందుకు బదులు ఒక అడుగు వెనుకకు పోతున్నామేమోననికూడా నాకు భయంగా యున్నది. అందుచేత ప్రభుత్వం తలపెట్టిన ఈ amendment విరమించుకుంటారని నేను ఆశిస్తున్నాను.

SRI A. C. SUBBA REDDI :—అధ్యక్షా, ఈ amendment ను నేను బలపరిచే ముందుగా Minister గారికి ఒక చిన్న మనవిచేసుకొని తరువాత బలపరచాలని నా అభిప్రాయం. ఇప్పుడున్న చట్టంలోని (12) (c) (4) లో ఈ విధంగా ఉంది.

"12 (c) (4) The State Government may, at any time, remove the Commissioner from office and shall do so if such removal is recommended by a resolution of the council passed at a special meeting called for the purpose and supported by the votes of not less than two-thirds of the sanctioned strength of the council."

"I hope that the word ' remove ' in sub-section (4) means ' transfer '. That was the power the councils had previously to control the Commissioner. If sub-section (4) is deleted, the council cannot do anything. And the Commissioner will not care for the council at all. I am not against provincialization of Commissioners. On the other hand I am one of those who feel that the Commissioner should be given higher pay so that he could control the remaining officers like the Engineer, etc. In fact, a first-grade Commissioner is getting less salary than a first-grade Engineer. As the Commissioner is the administrative head of the other officers of the municipality, the Commissioner should be paid more and he

should be provincialized. But he must be under the control of the council. The Hon. Minister was a member of the Chamber of Municipal Chairmen and then he was also of the opinion that the council must be the controlling authority over the Commissioner and the Commissioner must be the controlling authority over other officers. That being the aim of the municipal councils, I request the Hon. Minister to concede to keep sub-section (4) as it is. As for the other amendments I have no objection to pass them. I hope that even my friends in opposition will have no objection if the Hon. Minister concedes to give that power to the municipal councils."

Sri V. VISWESWARA RAO :—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లు ప్రవేశపెట్టుతూ చాలా చిన్న బిల్లు అని చెప్పారు, ఇదివరకు మునిసిపల్ ఆఫీసులో పని చేసే Health Officer, Engineer ఈ రెండు post లూ provincialise చేయబడినవి కాని వారిని control చేసే Commissioner's post provincialise చేయబడలేదు. అందువల్ల వారినికూడా provincialise చెయ్యడానికి ఈ బిల్లు ఉద్దేశింపబడింది. ఇది చాలా చిన్న విషయం అని చెప్పారు. కాని ఇదిమాస్తే చిన్న విషయంగా మాత్రం కనపడడం లేదు. అసలు ఈ ఆక్టె 1920 సంవత్సరంలోనో ఎప్పుడో pass చేయబడి చాలా పురాతనమైనటువంటిది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు మనలను పరిపాలిస్తూ ప్రజలకు స్వేచ్ఛాస్వతంత్రాలు ఇవ్వకూడదనిన్నీ అణచిపెట్టి ఉంచాలనీ, తమ పనలన్నీ సేచ్ఛగా చేసుకోడానికని ఆ రోజులలో ఈ Act pass చేశారు. ఆ Act అలాకాన సాగుతుండగానే అప్పటికి కొంతమంది జాతీయభావాలు కలిగినటువంటివారు, ప్రజలకు సేవచేయాలనేటటువంటి దృష్టితో Municipal Councils లోకి వచ్చి తమ ఇష్టంవచ్చిన తీర్మానాలు pass చేసి ప్రజలకు ఉపయోగకరంగా చేస్తున్నారనీ కొన్ని సందర్భాలలో సామ్రాజ్యవాదుల పెత్తనానికికూడా ఎదురువెళ్ళి చేస్తున్నారనే ఉద్దేశ్యంతోనే ఈ Commissioners ను తీసుకువచ్చి పెట్టారు. ఈ విషయంగురించి ఇప్పుడే గౌరవసభ్యులు తెల్లాకుల జాలయ్యగారు చెప్పారు. బొబ్బిలి మంత్రివర్గంలో council ని కొంచం control చేయవలెననే ఉద్దేశ్యంతో ఈ Commissioners వచ్చారని చెప్పడంకూడా జరుగుతోంది. దీన్ని బట్టి ఈ Commissioners Councils కు పైవారాలేక Councilకు లోబడి Council Control లో వీరుంటున్నారా అనే సమస్య చాలా సందర్భాలలో Municipal Councils meeting లలో Chamber meeting లలో అనేక

Sri A. C. Subba Reddi] [23rd September 1955

సందర్భాలలో చర్చించి తీర్మానాలు చెయ్యడం Commissioner లంతాకూడా Council కు లోబడియుండాలనే తీర్మానం pass చెయ్యడం జరుగుతూ వచ్చింది. కాని ఇంతవరకూ అది జరుగుతూ వుండగానే అటునుంచి సవరణ చేయడానికి మాత్రం ప్రయత్నం చేయడంలేదు. చేయబడే సవరణ ఎల్లాంటిదంటే పాతచట్టంలో చాలా పరిమితమైన హక్కులున్నటువంటి చట్టంలో ఈనాడు ఆ పరిమితంలో ఇంకా పరిమితం చెయ్యాలనే ఉద్దేశంతోనే కొత్తసవరణ తీసుకువస్తున్నారు. ఎక్కడో రాజమండ్రిలోనో ఎక్కడో Commissionerను transfer చేయమని కోరినప్పుడో, లేక ఇంకో సందర్భంలోనో వచ్చినటువంటిదాన్ని పురస్కరించుకుని ఇప్పుడు Commissionerల నందరినీకూడా provincialise చెయ్యాలని ఈ సవరణ తీసుకురావడం జరుగుతోంది. ఇది సరియైనది కాదు. వీటిని ప్రజాపరం చెయ్యాలని చెప్పేపని, ఇంకా వీటిపై ప్రజలకు ఎక్కువహక్కులుండాలనీ ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు గల కౌన్సిల్సు Commissionerలకు లోబడి యుండవలసిన అవసరంలేదనీ, ఆ రూపంలో ఈ చట్టాన్ని సవరణచేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. Municipal Councils ఎన్ని తీర్మానాలు pass చేసినాసరే Commissioner ను transfer చేయకుండా వాళ్ళ నెత్తిమీద ఉండడానికే ఈ clause ఉద్దేశింపబడినదా అని అనుమానించవలసిన అవసరం ఏర్పడుతోంది. ఇంకో విషయం జాలయ్యగారు చెప్పారు. 2/3 వంతు Majority వస్తే చాలుననే clause ఉంచితే చాలునని నేను దాన్నికూడా అంగీకరించడంలేను. municipality majority తో తీర్మానం pass చేసినప్పటికీ అక్కడున్నటువంటి Commissioner ను తొలగించవలసిన అవసరం ఉంటుంది. Commissioner కు council కు మాట కలననప్పుడు అక్కడున్న పనులు execute కావు. కాక పోవడానికి అనేక ఇబ్బందులు ఏర్పడడంకూడా జరుగుతోంది. ఇంక పంచాయితీ బోర్డులు వాటి Executive Officers కి ఉన్న లావాదేవీలు ఎన్నో ఉన్నాయి. తీర్మానాలు అమలు జరపకుండా కాలయాపనచేస్తూ, వాటిని సమావేశ agenda లోకికూడా తీసుకురాకుండా ఉండే సందర్భాలు కొన్ని ఉన్నాయి అని స్పష్టంగా బోధపడుతోంది. ఈ ఆక్టు pass ఐననాటికి మన శాసనసభ్యులలో కొంతమంది పుట్టికూడా ఉండరు. అటువంటప్పుడు దాన్ని యీనాడు సవరించడం సరియైనది కాదనీ, ప్రజాస్వామిక హక్కులకు రక్షణ కలుగజేస్తూ ఒకబిల్లు తీసుకురావడం ఉచితంగాని, ఇటువంటి చిన్నచిన్న సవరణలు ఏదో ఎక్కడో, ఏ ఉద్యోగస్థుడికో ఆటంకం కలిగిందనే పేరుతో ఈ సవరణ తీసుకురావడం సరియైనది కాదని దీనిని పూర్తిగా సవరించుటకు ఆలోచించమని కోరుతున్నాను.

SRI A. SATYANARAYANA MURTHY :—అధ్యక్షా ! ఇప్పుడు తీసుకువచ్చి నటువంటి ఈ బిల్లులో 2 to 5 Clauses omit చేయమని అన్నారు. ఈ 4th Clause omit చేయడంమాత్రం చాలా అన్యాయంగా కనబడుతోంది. కారణం ఏమిటంటే ఈ Democracy విధానంలో అసలు Commissioners ఉండకూడదని మనం చాలా కాలంనుంచి పట్టుపడుతూఉంటే, Commissionersను transfer చెయ్యడానికికూడా వీలులేకుండా చేయడంతో మునిసిపాలిటీలలో చాలా విధాల అల్లరులు అవడానికి అవకాశం చిక్కుతుంది. ఎందుకంటే factions వల్ల Commissioners పనిచేయకపోయినప్పుడూ, తప్పుపనిచేసినా transfer చెయ్యాలని Council 2/3 Majority తో ఎప్పుడైతే resolution pass చేస్తుందో అప్పుడు చెయ్యకపోతే Council యొక్క విలువలేకుండా చేస్తున్నారు. సుబ్బారెడ్డి గారు కాని, జాలయ్యగారు కాని నేనుగాని సుమారు 10, 12 సంవత్సరాలనుంచి Chairman గా ఉండి అనుభవం గడించినవాళ్ళం. నేను Commissioners లేనప్పుడూ Chairman గా యున్నాను. Commissioner లు వచ్చిన తరువాత కూడా Chairmanగా ఉన్నాను. నాయొక్క అనుభవాన్నిబట్టి Commissioner ఎప్పుడూ transferable గానే యుండాలి. 2/3 Majority కాకుండా, Majority vote తో ఎప్పుడు pass ఔతుందో అప్పుడు transfer చేయడమే చాలా ముఖ్యఅవసరం. అందువల్ల ఇందులో "Remove from office" అనే దానికంటె ఆ పదాన్ని తీసేసి transfer అనేపదాన్ని అక్కడపెట్టి ఈ Clauseను అట్టేపెడితే అది చాలా శ్రేయస్కరంగా ఉంటుంది. Democracy ని కాపాడి నట్లుంటుంది. ఆ ఊళ్ళలో permanent గా తగవులు లేకుండా చేసినవాళ్ళం అవుతాం. కనుక ఈ Clause omit చేయకుండా అలా మార్పుచేయమని సలహా ఇస్తున్నాను.

1 p.m.

SRI T. VEERARAGHAVULU :—అధ్యక్షా, ప్రస్తుతం స్థానికశాఖా మాత్యులు తెచ్చిన ఈ సవరణను నేను బలపరుస్తూ సభలో గౌరవసభ్యులు ప్రతిపక్షంవారు వెలిబుచ్చినటువంటి అపోహాలను సందేహాలను గురించి నేను మనవి చేస్తున్నాను. అందులో సెక్షను 12, 4 వ క్లాసును గురించి బాగా తీవ్రమైన విమర్శన జరిగింది. ప్రతి పక్షసభ్యులు చెప్పేది ఏమంటే ప్రజాస్వామికానికి భంగం వాటిల్లుతుందని, ప్రజాస్వామ్య కాలమున ఎన్నిక అయినటువంటి, కౌన్సిలర్సుకు అధికారం లేకుండా చేయడం అనేది చాలా అన్యాయమని,

అందులో చైర్మనుగ అనుభవం గడించినవారుకూడ ఇటువంటి సవరణలు తేరాదని చెప్పారు. అయితే ఒకసంగతి మాత్రం మనవిచేస్తాను. అందులో ఈ సెక్షను పాఠాన్ని ఒకసారి చూడమని చెపుతున్నాను.

Clause 4 Section 2 లో ఇలా ఉన్నది.

"The State Government may, at any time, remove the Commissioner from office and shall do so if such removal recommended by a resolution of the council passed at a special meeting called for the purpose and supported by the votes of not less than two-thirds of the sanctioned strength of the council."

Discretionary language మాత్రమే ఉన్నది. Mandatory language కాదని మాత్రం మనవి చేస్తున్నాను. కనుక aims and objects ఇప్పుడు సవరణ చేయడంలో చెప్పనేచెప్పారు. ప్రభుత్వంయొక్క disciplinary control కు ఈ కమిషనరు అనేవాడు బద్ధుడై ఉంటూనే ఉన్నాడు. ఇప్పుడుగాని, ఈ సవరణ వచ్చిన తరువాతగాని మునిసిపల్ కమిషనరు 'shall' transfer అంటే మునిసిపాలిటీ గనుక 2/3 majority లో ప్యాసు చేసినపుడుమాత్రం తప్పకుండా transfer చేయాలని ఆసెక్షనుయొక్క అర్థమని సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఇపుడు మునిసిపల్ కమిషనరుఅనే అతను ఒక Council కే కాకుండా, కలెక్టరుకు కూడ బద్ధుడై పనిచేస్తున్నాడు. అందుచేత సర్వీసు regularise చేయడంవల్ల గవర్నమెంటు కంట్రోలుకు అతను అవిధేయతగా ప్రవర్తించడానికి వీలులేదు. అతను ప్రజాఅభిప్రాయం మన్నించకుండా పోతాడనే భయానికి ఏ మాత్రం అవకాశంలేదు. కనుక ఈ సవరణఉన్నది ఉన్నట్లుగా బలపరుస్తూ ప్యాసుచేయడం చాలా వాంఛనీయం అని మనవిచేస్తున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఈ వేళటి సవరణప్రాథమిక సూత్రములకు వెళ్లుతున్నది. Local Boards వచ్చినప్పటినుంచికూడాను ప్రధానవిషయం లోకల్ బోర్డుకు సర్వాధికారం ఉండవలెనని, staff అంతా కూడ దానిక్రిందనే నిర్వహణ జరుగవలెనని మనము ఎన్నాళ్లనుంచో

చెప్పుతూవచ్చాము. ఇప్పుడు ప్రధానముగా జరుగుతూ ఉండేవిషయం ఏమంటే అధికారాన్ని మార్పుచేయడమా లేదా అనేది. ఇది ముఖ్యముగా గుంటూరులో ప్రారంభం అయింది అని అనుకొంటాను. ఎందువల్ల అంటే ఇంజనీరుకు కమీషనరుకు వివాదము వచ్చినపుడు Municipality అంతాకూడాను ఒక తీర్మానంచేశారు. కాని మునిసిపల్ కమీషనరును support చేస్తూ Engineer చేసింది సరిగాలేదు, ఆయనను transfer చేయమని ఏకగ్రీవంగా తీర్మానంచేస్తే దానిని ప్రభుత్వం ఒప్పుకోకుండా వీలులేదు. ఏమైనాసరే, ఏమి జరుగుతుందో చూదామని చాలా గొడవచేసి చివరకు ఇద్దరినికూడ ప్రభుత్వం transfer చేశారు. Municipality ఎవరిని బలపరుస్తుందో అతనినికూడా transfer చేసే దురదృష్టస్థితికి తీసుకొని వచ్చి తలక్రిందులు చేశారు. ఇది నిజంకాదంటారా ? కాని ఇదిమాత్రం జరిగింది. మునిసిపాలిటీ తీర్మానానికి వ్యతిరేకంగా ప్రభుత్వం నిలబడడం జరిగింది. పత్రికలలో ఇది మేము చూచాము. అది నిజం. మెంబరు కాదంటేనాకు అభ్యంతరంలేదు. అందువల్ల ఆరక్షణకోసం దీనిని తీసుకొని వచ్చారని అనిపిస్తుంది. రెండవది ఇంకా కొన్ని Municipality లలో ఈయనను తీసి పారవేయి అనిఉంటే, ఆయనను అంతకంటే పై grade ఇచ్చి పంపించడం జరుగుతుంది. ఈవిధానం మార్పుచేయడం ఏలాగా అని చెప్పేసి వాండ్లమాట వినకుండా వాండ్లనెత్తిన నెట్టివేసేపద్ధతి పంచాయితీవాండ్లు ఇపుడు చెబుతున్నారు. Executive officer లను మీరు వేస్తున్నారు. అతను పంచాయితీ చెప్పినట్లుగా వ్యవహరించేటట్లుగా ఉంచండి. కావలెనంటే అతనికి Province లో district cadre ఇవ్వండి. కాని అధికారంమాత్రం పంచాయితీబోర్డువాండ్లకే ఉండవలెను. అట్లాగే Municipality కి మీరువేసే ఆఫీసర్లకు provincial grade ఇచ్చినప్పటికీ వాండ్లమీద అజమాయిషీ మార్చడం ఉంచడం అనేది వాండ్లకే సర్వాధికారం ఉండవలెను. Executive Officer appoint చేసినపుడు వాండ్ల confidence ఉన్నపుడే నడుపగలుగుతాడు. ఈవేళ చేసేది ఏమంటే ఇపుడు వారంతాకూడ చెప్పారు. వాండ్లను transfer చేసే దానికి వాండ్లయొక్క తీర్మానం వుండేటప్పుడే చేయవలసి వుంటుందని కోరుతున్నారు. వాండ్లు ఎవరులేకుండా మునిసిపాలిటీలు అందరుకూడ తీసిపారవేసి, పైన ప్రభుత్వంమాత్రం మేము చేస్తామనే పద్ధతిలోటి, సర్వాధికారాలు తీసుకొనేదానిలో ఉద్దేశం మునిసిపాలిటీలు ఇపుడు ఉన్నపనికూడ లేకుండా, next item ఏమంటే Commissioner కు Municipality కి తగాదా వస్తుంది. రాగానే మునిసిపాలిటీ ఏమన్నా కమీషనరు అభిప్రాయం వినలేదు. కనుక Mnnicipality ని రద్దుచేస్తే బాధ తీరిపోతుందనే పద్ధతిలోటి ఈయన రిపోర్టుచేసినదానిని అమలు జరపడానికి ఒక ఎత్తుగా అగుపడుచున్నది. నా సలహా మీకు అక్కరలేదను

కోండి. కాని మీరు దానికి తగ్గట్టుగా ప్రాతిపదిక వేస్తున్నారని నేను చెప్పక తప్పదు. మీ మనసులో ఇపుడు లేదేమో? దాని result మాత్రం ఏ విధంగా ఉంటుందంటే, లాగుకొనివచ్చే పరిణామం దూరంగా చూచినవారికి ఎవరికన్నా తప్పక అగుపడుతుంది. Municipality లో ఉన్నటువంటి దానికి ఈ వేళ cadre అంతా మార్చవలెనన్న అభిప్రాయంతో అంగీకరిస్తాను. దానికేమి ప్రశ్న లేదు. Provincial cadre ఇవ్వవలసిన అవసరం ఉంది కాని నాకు ఒక భయంమాత్రం ఉంది. వీండ్లకు డబ్బు ఇచ్చేటప్పుడు మళ్లీ ఏమన్నా deputation allowances ఇవ్వడానికి మరల ప్రారంభం అవుతుందేమో నాకు అనుమానం ఉంది. Government servant గా ఉండి మరల అతను deputed గ మునిసిపాలిటీకో, Co-operative Societies కో ఎక్కడికన్నా పంపిస్తే అతని జీతం, deputation allowance అన్ని ఇచ్చేబదులు అచ్చటనే ఉంచి ఆ cadre ఇస్తే సరిపోతుంది. Cadre కోసం ఒకటే అంటారా? ఎక్కువ జీతం ఇవ్వడం అంటారా? నాకు అర్థంఅవడంలేదు. అయిదువందలకు మించకుండా ప్రతివాడికి జీతం ఇవ్వమని నా విధానం. అందువల్ల 5 వందల జీతం ఇచ్చేపద్ధతిలో తీసుకొంటామంటే నాకు అభ్యంతరంలేదు. అది కాకుండా ఇక్కడికి వచ్చినపుడు ఈ ఎత్తుగడలతో Municipal Commissioner లందరకు, మళ్లీ ఇంకోపద్ధతి, ఇద్దరు ఇచ్చేపద్ధతి, మొత్తం హెచ్చుచేస్తామని చెప్పేసి ఇదివరకు జరిగిన అన్యాయాన్ని, సరిచేస్తామని double అన్యాయం చేసి, ఎక్కువజీతం యిచ్చేపద్ధతి create చేసేటట్లయితే అది చాలా అన్యాయం. ఆ పద్ధతి కాకుండా Government ఎంత జీతం ఇవ్వదలచుకున్నదో, Municipality వద్దనుంచి వసూలుచేస్తారు. అభ్యంతరంలేదు. కాని ఈ వేళ తక్కువ cadre లో జరిగేది ఇపుడు ఒకచోటనుంచి మరొకచోటికి transfer చేసినపుడు అతనికి transfer deputation allowance వసూలుచేస్తున్నారు. వీనిలో కూడ ఒకమాట "అంతా కాని కొంత కాని" అని అన్నారు. ఇందులో ఎంత వసూలు చేస్తారో తెలిస్తే మాకు కొంత బాధ తీరేది అనుకోండి. అది ఏమిలేదు. కనుక నేను మనవిచేసేది ఏమంటే, కమిషనరు ఎప్పుడూకూడా అక్కడ వున్నంతవరకు వాండ్ల confidence సంపాదించి. వాండ్ల administration నడపవలెను. లేక Municipality చేరి సగభాగం అని కొట్టుకునిచస్తారా? అపుడు చాణక్య రాజ్యమంతా ఏలుతారు. బాధలేదు. అదీకాకుండా ఏకగ్రీవంగా ఉంటే పంచాయితీలలో ఈయన వ్యవహారం ఎందుకు? ఆరోజున గవర్నమెంటు వస్తుంది. ఇద్దరు పోట్లాడుకొంటారు. మేమువచ్చి కోతిపిల్లల తగాదా తీరుస్తామని నిర్ణయంచేస్తారు. ఇది రద్దుచేస్తామని తీసుకొంటారు. ఆ పద్ధతి లేకుండా cadre ను అంతా మార్చచేసేపద్ధతి తీసుకొని రావలసిన అవసరంఉంది. అయితే యిదిమాత్రం సరికాదు.

అతనికి provincial cadre ఇవ్వడానికి అభ్యంతరంలేదు. కాని Municipal అధికారులు సహకరించడానికి వీలులేదు. ఈ పద్ధతితోటి ఈ omissions వారు చెప్పినట్లుగానే ఎక్కువ అనుభవం గలవారు అంతా చెప్పారు. వాండ్లు మునిసిపల్ చైర్మను అంతా చెప్పినపుడు మాకు సర్వాధికారాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మాకు ఇచ్చిన తరువాత వాండ్లు యిటు త్రిప్పుతారు, అటు త్రిప్పుతారు. మాకు అభ్యంతరంలేదు. నేనుకూడా అదే అంగీకరిస్తున్నాను. ఆ విధంగా Government ప్రతిపాదన తీసుకొనివస్తే చాలా బాగాఉంటుందని చెప్తూతూ విరమిస్తున్నాను.

SRI G. JAGANNATHA RAJU :—అధ్యక్షా, మంత్రివర్గం మన ఎదుట ప్రతిపాదించిన ఈ సవరణను గురించి వాదోపవాదాలు జరిగినాయి. అనేక భిన్నాభిప్రాయాలు వ్యక్తపరచారు. ఏది ఎట్లున్నప్పటికీ, ప్రభుత్వం ఈ సవరణ తీసుకుని వచ్చేటప్పుడు కేవలం ఈ 4 వ క్లాజు తీసివేసినట్లయితే కౌన్సిలు వారి అధికారాన్ని సంకుచిత పరుస్తామనే దృష్టి ప్రభుత్వానికి తట్టలేదనే అనుకోవలసి ఉంది. నిజంగా కనుక కౌన్సిలువారి అధికారాన్ని సంకుచిత పరుస్తాము అని తట్టినట్లయితే ఈ 4 వ క్లాజు మటుకు మినహాయించి 2, 3, 5, క్లాజు అందులోనుంచి రద్దుపరచవలసినదిగా ప్రభుత్వం కోరిఉండేది అని నేను ఊహిస్తున్నాను. మిగతా విషయాలలో మటుకు ఎవరికి ఎట్టి అభ్యంతర కరంగా ఈ సవరణలేదు. న్యాయం చేత ఈ రోజులలో కౌన్సిలు వారి అధికారాలను ఎక్కువగా పెంచవలెను అని అందరు ఆలోచిస్తున్న సమయంలో కౌన్సిలు వారి అధికారాన్ని సంకుచిత పరచవలెనని ప్రభుత్వం అనుకొంటుందని నేను అనుకోడానికి ఎక్కడ అవకాశంలేదు. అదిఏదో oversight వల్ల జరిగింది అని నేనే ఊహిస్తున్నాను. నాలుగవక్లాజు ఉంచినట్లయితే బహుశ ప్రతిపక్షంవారికికూడ ఏమి అభ్యంతరం ఉండకూడదు. సవరణలో కేవలం కమీషనరుకు సంబంధించిన క్లాజులు తీసివేయాలనేఅభిప్రాయంతో బహుశ 4 వ క్లాజునుకూడ రద్దుపరచవలెనని అనుకొని ఉంటారు.

ఇప్పుడు మన మంత్రిగారు మనం చెప్పిన సంగతులన్నీ విన్న తరువాత ఆ clause ను ఉంచడానికి ఏమి సంకోచించరని ఆశిస్తున్నాను. అంతేకాక Council లో two-thirds majority కాకుండా, numerical majorityతో ఈ కమిషనర్సును రద్దుపరచవలెనని మనమందరము అభిప్రాయ పడుతున్నాము. మొత్తము Act కు సవరణ తీసుకువచ్చేటప్పుడు అదికూడా సవరణ చేయడానికి తగు ఏర్పాట్లు మంత్రిగారు చేస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు ఈ నాలుగవక్లాజును

మట్టుకు ఉంచి మిగతా సవరణలను ఆమోదించవలసిందిగా సలహా ఇస్తూ సభ్యులందరు కూడ, ఇందుకు అంగీకరించవలెనని కోరుతున్నాను.

SRI K. VENKATARAMANAYYA: Mr. Speaker, Sir, with reference to the amending Bill brought forward by the Hon. Minister in charge of Local Administration, I have to say that he himself, till recently elevated to the Ministership, was the Municipal Chairman of Rajahmundry, one of the important towns of Andhra Desa, and he has known what a Chairmanship is. Under the existing rules, the Commissioner is the sole authority in the municipality and the elected Chairmen and the Councillors are reduced to the position provided for a public meeting arranged anywhere in the town. After the resolutions are passed, the councillors have to get out and look to the Commissioner for implementing them. This is absolute negation of democratic Government. This District Municipalities Act was first enacted in 1920 when most of the members were nominated. Now times have changed and we are now living in a different world; we have got independence and local self-government is intended to train people in the art of Government. Instead of this purpose being served, the posts of Commissioners were created in 1930 and thus practically the position of Chairman was reduced to the position of a president of any other Ad Hoc Committee meeting. Now, after the attainment of Independence, real swaraj and real local self-government is necessary and the elected representatives should have a commanding voice in the administration of the town. Instead, we now find in the amending Bill the negation of it. Instead of bringing this piece-meal amendment to an Act passed about 35 years ago, it is high time that we recast the Bill, reconsider the entire Act relating to the Local Administration and bring forward a comprehensive Bill to suit the present needs of the country and the present times. The existing Act is an antiquated one and no use is going to be served by piece-meal amendments. I think there are already 30 or 40 such amendments and nobody knows how many amendments are there

and what the effect of these amendments is. It is high time that the entire Act is consolidated. Then the people will understand where we are and what the powers of the elected people are. In the district boards, the President is the authority and he is assisted by a Secretary. In the municipal councils the Chairman and the Councillors are subordinate to the Commissioner who is all in all, the only restriction being that all correspondence to the Government from the Commissioner should pass through the Chairman. This position is highly regrettable. The Commissioner, the Electrical Engineer, the Public Works Engineer and other officers should be strictly subordinate to the council and the council should be the administrative authority. Instead the Council is reduced to the position of a mere advisory body and we know the fate of such advisory bodies. The advice of the elected representatives is never accepted. Sir, if still that position is to be maintained, owe unto the local self-administration. We have got Independence and we have got our Indian administration and local self-administration should be a reality and not a mere farce. Therefore, Sir, deletion of sub-section (4) of section 12 is not good. Also the sub section itself is not properly worded. One Hon. Member has said that 'remove from office' means 'transfer'. But the wording does not give that meaning. 'Remove from office' does not mean 'transfer from place to place'. If even this provision is taken away, the Commissioner will become all-powerful. It is also required, under the same provision, that two-thirds majority should vote for the removal of Commissioner. I think a working majority should be a sufficient ground for transferring a Commissioner. Otherwise, if we have no faith or confidence or trust in the ability and integrity of the elected members and the Chairman, then what is the use of having an elected council? When the majority of members of a council pass a resolution, the Commissioner should be transferred for reasons mentioned in the resolution. Now by deleting this relevant provision, not only we are reducing the position and prestige of the Chairman, we are further making the Commissioner all-powerful in the

municipal administration and that is not the object of democratic institutions. I would therefore request the Hon. Minister to reconsider the position and bring forward a consolidated Bill to suit the present times, and not to follow antidiluvian methods or procedures laid down in the old Act. I take very strong objection for the deletion of sub-section (4). I quite agree with the Hon. Minister for Local Administration when he said that the Commissioner should be put in a position to control and co-ordinate the work of the other heads of departments. But that is not the object of this amending bill and each of these amendments does not achieve that object. I would therefore suggest to the Hon. Minister to defer all the amendments except the one relating to provincialisation of Commissioners, and bring forward a comprehensive Bill to suit the present needs. I have no objection to the amendment relating to the provincialization of the posts of Commissioners, but they should be under the control of the Chairman and the municipal council. If that is not done, the entire local administration is a mere farce. With these few observations, I recommend to the House the adoption of the provision relating to provincialization of Commissioners. As regards the other amendments, I request the Hon. Minister to re-consider them.

SRI S. BRAHMAYYA:—అధ్యక్షా, Commissioners service ను provincialise చేస్తూ ప్రతిపాదింపబడిన సవరణబిల్లులో 4 వ క్లాజు మాత్రం మినహాయించి, మిగతా సవరణలను నేను బలపరస్తున్నాను. కేవలం పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ సవరణబిల్లు ప్రవేశపెట్టబడిందనే సంగతి అందరకు తెలుసు. కాని ప్రతికక్షులు దీన్ని తీవ్రంగా విమర్శించారు. మంత్రిగారిమీద నిందావాక్యములుకూడ పలికారు. అది సరియైనది కాదని నా అభిప్రాయము. వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ రాజమండ్రి మునిసిపాలిటీలో ఈ మధ్యన జరిగిన గలాటాను పునస్కరించుకొని ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లు సెలవిచ్చారు. రాజమండ్రిలో గలాటా జరిగింది. ఆగస్టు నెలలో, కాని ఈ బిల్లు పెట్టబడింది. జూలై నెలలో. అందుచేత దానికి, దీనికి సంబంధంలేదని వెంకటేశ్వర్లు మనవిచేస్తున్నాను. అయితే ప్రజాస్వామ్యదృష్టిలో వెంకటేశ్వర్లు మాట్లాడినదాంట్లో కొంత సత్యంలేకపోలేదు. దాన్ని

23rd September 1955] [Sri S. Brahmayya

1 p. m.

పురస్కరించుకొనికూడ సోదరులు చాలామంది మాట్లాడారు. అది, ఈ Commiss-ionersకునూ, Councilsకు అవినాభావ సంబంధం ఉంటేనే, అక్కడ పరిపాలన సక్రమంగా జరుగుతుంది. లేకుంటే పరిపాలనలో చాలా ఆటంకాలు ఏర్పడుతాయి. దానివల్ల ప్రజలుకూడ చాలా ఇబ్బందులు పడవలసివస్తుంది. ఇప్పుడు ఈ అధికారంలో ఉన్నటువంటి చేర్మన్‌గా నివ్వండి, చేర్మన్ పార్టీగా నివ్వండి నిత్యము కమీషనరు దగ్గరకు వెళ్లి ఏదో ఒక పనిచేయ్యమని బలవంతపెట్టడం సహజంగా జరుగుతూ ఉంటుంది. అటువంటప్పుడు అది న్యాయమైనది కాదని తెలిసినప్పటికికూడ, అవిధంగా కమీషనరు చేయవలసి వస్తుంది. కనుక ఆ Commissioners service provincialise చేసినట్లయితే, వారిని బలపరచినట్లవుతుందేమోననే ఉద్దేశంతో ఆ క్లాజును మినహాయించవలసిందని చెప్పారు కాని మరొక ఉద్దేశంతో మాత్రం కాదు. అయితే యిప్పుడు మునిసిపాలిటీలలో కమీషనర్లుండాలా, అక్కర లేదా అనే సమస్యమాత్రము మన ముందులేదు. కమీషనర్లు ఎందుకు అని కొంతమంది మిత్రులు మాట్లాడుతూ చెప్పారు. ఎందుకు అనే సమస్య వచ్చినప్పుడు మనము పూర్తిగా దాన్నిగురించి మాట్లాడవచ్చు. అది వేరేసంవత్సరములో దానికి ఒక amendment చేయబడినప్పుడు, ఆసందర్భము మనముందు వచ్చినప్పుడే దాన్నిగురించిమనముమాట్లాడ వచ్చునుగాని యిప్పుడు యీ బిల్లుకు సంబంధించినంతవరకు, ఆ విషయమునుగురించి మాట్లాడకూడదు. ఇప్పుడు కమీషనర్సుయొక్క వుద్యోగాలు provincialise చేసే సందర్భము యిప్పుడు వచ్చిందిగాన, యిప్పుడా విషయమునుగురించే మాట్లాడవలసి యున్నది. ఈ ఉద్యోగములు provincialise చేసేముందు, సోదరులు మాట్లాడిన ప్రకారము యీ బిల్లులోని 12వ సెక్షను నాల్గవక్లాజును పూర్తిగా మినహాయింపు చేయాలి. వారందరితోబాటు నేనుగూడ అది మినహాయింపుచేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మంత్రివర్గము దానికి అంగీకరించాలి. ఈ విషయములో యంతోమంది సభ్యులకు వ్యతిరేక అభిప్రాయమువున్నదని మంత్రివర్గము తెలుసుకోవలసిన అవసరము వున్నది. ఈ యాక్టు amend చేయబోయే సందర్భములో అంతకన్న దీన్నిగురించి ఎక్కువవిషయాలు మాట్లాడవలసిన అవసరములేదు. కమిషనరుకు, మునిసిపల్ చేర్మనుకు మధ్య వుండవలసిన అవి నాభావసంబంధము విషయములో కమిషనర్లువుంటే పరిపాలన ఎంతవరకు సౌలభ్యముగా వుంటుందో, వారు లేనిపక్షములో ఏ విధంగా వుంటుందో అనే విషయాలు మనము ముందుముందు యీ యాక్టు amend అయ్యే సందర్భములో మాట్లాడవచ్చు. కాబట్టి మంత్రివర్గానికి మనవి చేసేది యేమిటంటే, యీబిల్లులోని నాల్గవక్లాజును మినహాయింపుచేసి మిగతాక్లాజులు అన్నింటితో యీ బిల్లును ఆమోదించటానికి యిక్కడ మా కెవ్వరికిని ఆక్షేపణ లేదు.

SRI A. KALESWARA RAO :—అధ్యక్షా మహాశయా, 1930 వ సంవత్సరములో, ఇదివరకు అమలులో వున్న District Municipalities Act ను సవరణచేసే సందర్భము వచ్చినప్పుడు నేను అప్పుడు శాసనసభ సభ్యుడినిగా వున్నాను గనుక సెలెక్టు కమిటీలో వున్నాను. అప్పుడువచ్చిన సవరణను నేనుకూడా అటకాయించాను. అది యేమిటంటే మునిసిపాలిటీలలో కమిషనరు, Health Officer, ఇంజనీరు వారిని ప్రవేశించ పెట్టుతామని అంటే, వారు రాకుండా మేము యింకా కొంత మంది ఆసవరణను అటకాయించాము. ఆ టైములో నేను బెజవాడ మునిసిపాలిటీకు చేర్మనుగా వున్నాను. ఆ కాలములో అధికారము అంతా మునిసిపల్ కౌన్సిలుకు చేర్మనే అధికారిగా వుండేవాడు. అప్పుడు Municipal Chairman యే executive Head గా వుండేవాడు. మునిసిపాలటీకి సంబంధించిన అధికారము అంతాగూడా చేర్మనుదే. నిజమైన ప్రజారాజ్యము అంటే అప్పుడే వుండేది. 1930 వ సంవత్సరములో Muncipalities Act కు సవరణ బిల్లువచ్చినప్పుడు మేము అందరము Select Committee Stage లో నే resignచేసి వెళ్ళిపోయాము. ఆ సమయములో Lahore తీర్మానము వచ్చింది. అందువల్ల కాంగ్రెసు మెంబర్లుగా వుండే మేమందరము resign చేసి వెళ్ళిపోవలసివచ్చింది, వెళ్ళిపోయాము. అందువల్ల ఆయాక్టు అప్పట్లో ప్యాసుకాకుండా నిలిచిపోయింది. ఆ తరువాత బొబ్బిలివారు వచ్చారు. వారు వచ్చిన తరువాత మరల యీ amending Bill తీసుకొని వచ్చారు. అది amend చేసేటప్పుడు 1933 వ సంవత్సరంనుంచి Municipalities కు Health Officers ను, Commissioners ను, Engineers ను, తీసుకొని వచ్చి ప్రవేశపెట్టారు. వారందరు వచ్చినారేగాని అందులో ఏదైన చెబితే వినేవారు కాదు. Municipal Chairman యొక్క అధికారము practical గా యేమీ లేకుండా వున్నది. కౌన్సిలు మాత్రము తీర్మానాలు చేస్తూ వుండేవి. కాని ఆ తీర్మానాలు అన్ని అమలు పెట్టటానికి కమిషనర్లు వుండేవారు. తరువాత డాక్టరు రాజన్ గారు Health Minister గా వచ్చిన కారణమున, యీ Health Department వారిని కూడా యీ Municipalities కు తగిలించారు. ఆ Health Officers ను చేశారుకాని, మాట చెబితే వినేటట్లుగా వారు లేరు. కనుక ఆ విధంగా Municipal administration సాగుతూ వచ్చింది. ఇప్పుడు దీన్ని అంతా మార్చడములో Municipalities లో Provincial Officer గా వారిని చేయవచ్చు. వారికి జీతాలు యివ్వవచ్చు. వారినందరిని మర్యాదగా చూడవచ్చును కాని, వారు Municipalities లో పనిచేయటానికి వేసిన తరువాత వీరి services "lent to the Municipalities" అనే మోస్తరుగానే వున్నది. వారిని ఆ విధంగా వేసినను Municipal Chairman కు subordinate గా, వారి

control లో ఉండడము చాలా అవసరమని నా అనుభవాన్నిబట్టి చెబుతున్నాను. దీనిని గురించి నేను ఒక question కూడా పంపించాను. కాబట్టి యీ విషయాలు అన్ని మంత్రిగారు సమగ్రంగా ఆలోచించి Municipal administration లో వీరు గూడా అనుభవము కలవారు గనుక Municipal Chairman కు ఎటువంటి అధికారాలు ఉండాలో, యిప్పుడు వున్న అధికారము యింకా విస్తృతము చేయాలని నా అభిప్రాయము గనుక యీ చేర్మనులకు వుండే అధికారాలు సరియైన పద్ధతిలో యింకా విస్తృతముగా వుండే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. Chairman కు ఏవిధమైన అధికారము లేకపోతే, పరిపాలనా సౌలభ్యము సరిగా వుండదని నా నమ్మకము కాని యింతవరకు జరిగేది. ఎట్లా వున్నది అంటే మునిసిపల్ కమిషనర్ల ఉద్యోగాలు provincialise కాకుండా, యితరులకంటె తక్కువగా త్రిశంఖ స్వర్గములో వున్నారు. Municipal chairman కు కూడా లోబడ్డ వారుగాకూడా లేరు. వీరిస్థితి ఎట్లావుందంటే, అటుపూర్తిగా provincial officers గాలేరు, ఇటు Chairman కు subordinates గా లేరు. అటుయిటు కాకుండా వున్నారు. అందువల్ల అంతేమటుకు అయినావారి వుద్యోగాలు provincialise చేయటానికి అంగీకరించవచ్చు. కాబట్టి మనసభ్యులు చెప్పినట్లు Clause (4) ను రెండు వంతులు మెజారిటీతో తీర్మానముచేస్తే, యీ మునిసిపల్ కమిషనర్లను గవర్నమెంటు transfer చేయవచ్చు. ఇప్పుడు యీ సవరణబిల్లులో వుండేమాటలు "May" అంటే "Shall" అనే నా అభిప్రాయముకూడా. గవర్నమెంటు విధానములో వారి అభిప్రాయము ఆ విధంగా వుందో లేదోగాని, యీ మాట వుపయోగించడములో వారికి సమయము వచ్చినప్పుడు, వారికి యిష్టముఅయితే "may" అని, యిష్టము లేకపోతే "shall" అనేవిధంగా ఉపయోగ పరుస్తున్నారేమో". "May" అంటే "Shall" అనికూడా అని నా అభిప్రాయము. పోనీయండి ఈరెండువంతులు అక్కరలేదు. "No Confidence motion వచ్చినప్పుడు మాత్రము వెంటనే Municipal commissioner గాని, Health Officer గాని, Engineers గాని, వెంటనే వెళ్ళిపోయే సూత్రము యీబిల్లులో వుండడము మంచిదని నా అభిప్రాయము. ఈ విషయాలన్నియు యీ సవరణబిల్లు ప్యాసుచేసే సందర్భములో యావత్తు సంగతులు విచారించవలసియుంటుంది. Municipal chairmen కు, Commissioners కు నిజమైన democracy, అంటే ప్రజారాజ్యాధికారాలు యిచ్చే విషయములో, అక్కడ రాజమండ్రిలో ప్రజారంజకుడుగా పనిచేసిన శ్రీ నాగేశ్వరరావు (చెర్మనుగావున్నారు, అనుభవముగలవారు గనుక) వారియొక్క

Sri. A. Kaleswara Rao] [23rd September 1955

అనుభవముతో, వారి హయాములోనే యీ Municipal administration బాగా వృంధేటట్లు చేస్తారని అనుకుంటున్నాను. వారు చేసేదానికి మేము అందరము తోడ్పడతామని చెబుతున్నాను. ఈ విషయములో నేను వారిని గట్టిగా కోరుతున్నాను. అయితే యిప్పుడు మునిసిపాలటీలకువున్న స్వల్పహక్కులు తీసివేయకుండా వుంటారని ఆశిస్తున్నాను. ఇప్పుడు యీ బిల్లు తెచ్చారుగనుక Municipal-Commissioners ను transfer అనేదాన్ని తీసివేయకుండా, వారి వుద్యోగాలు provincialise చేయండి. దానికి మేము అభ్యంతరము పెట్టడములేదు. Health officers, Engineers తోపాటు provincialise చేయండి. అంతవరకుచేస్తే మాకేమి అభ్యంతరములేదు. వారి provincialisation కు మేము అడ్డము పెట్టడము మా తాత్పర్యముకాదు. తరువాత ఎట్లాగైనా ఒక సమగ్రమైన బిల్లు తీసుకొనిరావడము అవసరము కాబట్టి ప్రస్తుతము యీ బిల్లుమటుకు అంగీకరించవలసిందని నేను కోరుతున్నాను.

SRI P. SURYANARAYANA :—అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు రాజమండ్రిలో మునిసిపల్ చేర్మనుగా కొంతకాలముగా వుండివున్నారు. వారికి మునిసిపల్ కమిషనరుగారికి, వీరి యిద్దరి మధ్యవున్న powers, మంచిచెడ్డలు అన్నీ వారికి బాగా తెలుసును. వారికి అన్నిసంగతులు తెలిసివుండియే, బిల్లులో నాల్గవ క్లాజును తీసుకొనివచ్చి పెట్టారు. కాని దీనికి సభ్యులు అందరు వ్యతిరేకిస్తున్నారు. ఈ నాల్గవ క్లాజుతప్ప తక్కిన క్లాజులన్నిటిని వారు ఆమోదిస్తున్నారు. అదేమాదిరి నేనుకూడా ఒప్పుకుంటున్నాను, ఈ సందర్భములో ఒక చిన్న ఉదహరణ చెప్పదలచుకున్నాను. మా శ్రీకాకుళములో తిరుపతి మునిసిపల్ మేనేజరుగావున్న మునికన్నయ్యగారిని Municipal Commissioner గా వేశారు. వారి హయాములో మునిసిపాలిటీ తరఫున appointments committee ఒకటివుంటున్నది. ఈ కమిటీలో మునిసిపల్ చేర్మను, కమిషనరు, మరొక కౌన్సిలరువుంటారు. ఈ ముగ్గురితో ఆ కమిటీవుంటున్నది. ఈ కమిటియొక్క functions ఏమిటంటే, మునిసిపాలిటీకి సంబంధించినంతవరకు ఎవరినైన appoint చేయడముగాని, తీసివేయడముగాని చేస్తూవుంటుంది. ఈ మునిసిపాలిటీలు మంచి చెడ్డలు చూస్తూవుండేవారు. అట్లాజరుగుతుండగా, మునిసిపల్ కమిషనరుగావున్న మునికన్నయ్యగారు ఒక కమిటీ మీటింగుకు చేర్మనుగారిని పిలువకుండానే ఆయనంతట ఆయన నలుగురు గుమస్తాలను appoint చేశారు. ఆ సంగతి చేర్మను, కౌన్సిలర్సు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చారు. ప్రభుత్వము వారిని వెంటనే అక్కడినుంచి transfer చేశారు.

ఇంకా ఆ విషయము enquiry లోనే వున్నది. ఈ విధంగా అనేకమంది కమిషనర్లు వస్తూవుంటారు పోతూవుంటారు. అందరు మంచిగా వుంటారని చెప్పలేము. అందరు చెడ్డవారుగా వుంటారని చెప్పలేము. ఈ సంగతులన్నీ మంత్రిగారికి తెలుసును. ఇటువంటి విషయాలు అన్నీ కూడా మంత్రిగారికి తెలిసివున్నప్పటికినీ యింకా యీ చేర్మనుల పవర్సు ఎక్కువచేయాలి అని సభ్యులు కోరే సమయములో, యీలాంటివి అన్నీ తీసుకొనివచ్చి మంత్రిగారు పెట్టుతున్నారంటే, వారు ఏ అభిప్రాయముతో పెట్టారో అర్థము కాకుండా వున్నది. కాబట్టి యీ విషయాలన్నీ మంత్రిగారు పునరాలోచించి వేరే ఒక సమగ్రమైన బిల్లును తెస్తే బాగావుంటుందని సభ్యులు కోరుతున్నప్పుడు యీ నాడే యీ బిల్లును ప్యాసు చేయటానికి మంత్రిగారు పూనుకోవటము అంత బాగాలేదని నా అభిప్రాయము. ఒక వేళ యీ బిల్లునే ప్యాసు చేయాలని వుద్దేశించినట్లయితే యీ బిల్లులోని నాల్గవ క్లాసును తీసివేసి తక్కిన బిల్లును ప్యాసుచేయించవచ్చునని నా అభిప్రాయము. ఏది ఏమైనప్పటికినీ యీ విషయము బాగా గమనించి ప్యాసుచేయించాలంటాను. ఈ నాడు యీ బిల్లు pass చేస్తే, యిది శాశ్వతముగా వుండిపోతుంది కాబట్టి, బాగుగా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతూ విరమిస్తున్నాను.

Sri P. SUNDARAYYA :—అధ్యక్షా, ప్రభుత్వము ఇలాంటి బిల్లులను ఎంత నిర్లక్ష్యముతో తెస్తున్నదని చెబుతూ రోజూ మీకు అనేక ఉదాహరణలు చెబుతున్నాను. ఇది మరొక ఉదాహరణ అని చెప్పవలసి ఉంటుంది. జిల్లాబోర్డులను, పంచాయితీబోర్డులను సవరిస్తూ ఒక చట్టాన్ని తీసుకురాబోతున్నామని మంత్రిగారు గత శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు. "మాకు మునిసిపల్ అధికారులను కూడా పెంచే ఉద్దేశ్యము వున్నది. దానికి తగిన రీతిగా ఒక చట్టాన్ని తీసుకువస్తామని కూడా చెప్పారు. కాని వారు ఆఖరుకు తెచ్చినది కవున్సిలర్ల రాష్ట్ర సర్వీసు చేస్తామని రాష్ట్ర సర్వీసుచేసినా, కేంద్ర సర్వీసుచేసినా నాకేమీ అభ్యంతరము లేదు. ఈ రాష్ట్రప్రభుత్వము ఇచ్చే జీతాలకన్నా కేంద్రప్రభుత్వము ఎక్కువ ఇస్తుంది. కాని ఒకవైపున మునిసిపల్ కవున్సిలర్లను రాష్ట్రసర్వీసుక్రిందకు తేవడమే ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము అని చెబుతూ ఎక్కడో ఒక చిన్న మారుమూలవున్న clause క్రింద చూపించారు. Clause 12.c. 1, 2, 3, 4 omit చేయాలనికూడా చెప్పారు. అందువల్ల చాలా ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడింది. మునిసిపల్ కవున్సిలు 2/3 వ వంతు మెజారిటీతో "మాకు ఈ కమీషనరువద్దు" అని తీర్మానముచేస్తే ప్రభుత్వము ఆతనిని, తప్పనిసరిగా తొలిగించి తీరాలని చెప్పి clause 12.c., sub clause లో ఉన్నది. ఈ clause ను మినహాయించకుండావుంటె మేము మిగిలిన clauses అన్నిం

టిని అంగీకరిస్తామనిచెప్పి ప్రభుత్వాన్ని కోరాము. అప్పుడు మంత్రిగారు ఏదో చెప్పబోయారు, మళ్లీ మధ్యలో ఏమనుకున్నారోగాని మాట్లాడకుండా ఊరుకున్నారు. బహుశా మళ్లీ మంత్రివర్గ సమావేశము జరగనిదే యేమీ చేయదలచుకుంది చెప్పలేరేమో ? అసలు మునిసిపల్ act క్రింద మునిసిపలు కౌన్సిలర్ల హక్కులను ఎక్కువ చేయడానికి బిల్లు తీసుకువస్తారని అందరూ ఆశిస్తూ ఉంటే ఉన్న అధికారాలను ఊడ బెరకడము జరుగుతోంది. అనేకమంది కాంగ్రెసు సభ్యులుకూడా ఈ clause 12. c. 4 ఎంత అన్యాయమైనదో చెప్పారు కాబట్టి నేను దానినిగురించి ఎక్కువగా చెప్పదలచుకోలేదు. ప్రభుత్వమువారు మనస్ఫూర్తిగా దీనిని మార్పు చేయాలనుకున్నట్లయితే ఇప్పటికేమి మించిపోలేదు. చేయవచ్చును. కౌన్సిలులో అధికసంఖ్యాకులు మునిసిపలు కమీషనరును తొలగించవలెనని తీర్మానముచేస్తే వెంటనే తొలగించాలని ఒక సవరణతీసుకువస్తే ఈ బిల్లును ఇంత సేపుచర్చించినందుకు కొంతఅయినా ఉపయోగము ఉంటుంది. ఆ విషయము ఒక్కటే కాదు.

"The Commissioner shall, save as otherwise provided in this Act, hold office for a period of three years from the date of his appointment. An outgoing commissioner shall be eligible for re-appointment if otherwise qualified."

అంటే ఇప్పుడు ఏ మునిసిపలు కవున్సిలు అయినా మూడేళ్ళకన్నా ఎక్కువ అధికారంలో ఉండేదానికి వీలులేదు. ఒకవేళ వుండవలెనంటె ప్రత్యేక పరిస్థితిలో తప్ప మామూలుగా వుండేదానికి వీల్లేదనిచెప్పి ఒక clause వున్నది. దానినికూడా ఇప్పుడు తొలగించారు. ఎందువల్లనో అర్థముకావడము లేదు. ఒక మునిసిపలు కవున్సిలు 5 ఏండ్లు ఉండవచ్చును. 7 ఏండ్లు వుండవచ్చును అని అన్నారు. అది కేవలం ప్రభుత్వంయొక్క దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. దానిని ఎన్నేళ్లు ఉంచాలనుకుంటే అన్నేళ్లు ఉంచవచ్చును. దానిని తీసివేయాలనుకున్నట్లయితే ఒక ఏడాదిలో తీసివేయవచ్చును. ఒకరోజులో తీసివేయవచ్చును. ఒకగంటలో కూడా తీసివేయవచ్చును. అటువంటి అసాధారణశక్తి మంత్రివర్గానికి వుందని మేము ఈ చట్టరూపంగా చక్కగానే గుర్తిస్తున్నాము. ఎందువల్ల "మూడుఏండ్లు" అన్న కాలపరిమితి తీసివేయవలసి వచ్చింది. మేము ఇవన్నీ రూల్సులో తెస్తాము అంటున్నారు. పోనీ మీరు కనీసం రూల్సును ఈ శాసనసభ ఆమోదానికి కాని, కనీసం శాసనసభ్యులలో ఎవరుఅయినా ఈరూల్సు మంచిదికాదు అని అభ్యంతరము తెలిపేడానికయినా దానిని table మీదపెట్టి మాయొక్క అనుమతి

పొందిన తరువాత అమల్లోకి తెస్తామనిచెప్పి rules making పద్ధతిన ఏమైనా మాకు అధికారం ఇచ్చారాఅంటే అదిలేదు. చట్టంలో మునిసిపల్ కవున్సిలు యొక్క హక్కులను పరిమితి చేసేటటువంటిది తీసివేసి, శాసనసభకుకూడా rules making లో అధికారము లేకుండాచేస్తూ కేవలం ప్రభుత్వమే తీసుకోవడము అనేది ఏమాత్రము ప్రజాతంత్రము కాదని చెప్పవలసి వస్తుంది.

"The Commissioner shall be a whole time officer of the Municipality and shall not undertake any work unconnected with his office without the sanction of the Municipal Council and the State Government."

దీనిని వదలివేయమంటున్నారు. అంటే ఇకముందు దీనిని తీసివేసి ప్రభుత్వము ఏమిచేస్తుంది? మునిసిపాలిటీయొక్క బాధ్యత నిర్వహించడానికి ఒక whole time officer ను పెట్టుకుంటే ఏదో ఆఫీసరు అని పెట్టుకొని ఇంకా ఇతరపనులు చేయించేదానికికూడా ఈ చట్టము ఏమీ అడ్డమురాదు. మునిసిపాలటీలలో ఇప్పుడు యింకే యితరమైన పనులువున్నా వాటిని ప్రభుత్వము చేయించాలన్నట్లయితే మునిసిపల్ కవున్సిలుకూడా అంగీకరిస్తేగాని వీలులేకుండా వున్నది. ఈ హక్కును కూడా తొలగిస్తున్నారు. దీనిని తీసివేయడము అనేది గవర్నమెంటువారికి ఒక్కరికే rules making power చేయడానికి సర్వజ్ఞత ఉన్నట్లు, మునిసిపలు కవున్సిలుకు అటువంటి సర్వజ్ఞత లేదనిచెప్పి ప్రభుత్వముయొక్క అభిప్రాయమా ? ఉన్న హక్కులకు తీసివేయడానికి రాష్ట్రీయ సర్వీసు అని తీసుకురావలసి వస్తున్నది. ఈ విషయాలన్నింటిని జాగ్రత్తగా పరిశీలించడానికి తగినంత సావకాశము వున్నట్లయితే ఈ క్లాజు ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యములకు ఏ విధముగా ఉన్నది? ఇది out of order అనిచెప్పి, మీముందుకు ఒకపాయింటు ఆఫ్ ఆర్డరు తీసుకురావలసివచ్చింది. ఆక్లాజు చర్చకువచ్చినప్పుడు మీముందు దానిని తప్పకతీసుకురాగలనని చెబుతున్నాను. ఈ బిల్లుయొక్క ముఖ్యోద్దేశం provincialisation of the Municipal service అని చెప్పి మునిసిపాలిటీల హక్కులను తొలగించవచ్చును అని చెప్పి ఒక సవరణ చట్టము అనేది objects of the bill కు అనుగుణంగా ఉంటుందా అనేది ఈక్లాజు చర్చకువచ్చినప్పుడు point of order తీసుకు రాదలచుకున్నాను. అప్పుడు అధ్యక్షులవారు ఏకంగా రూలింగు ఇస్తారో చూడవలసి వుంటుంది. ఈ బిల్లుయొక్క ఉద్దేశ్యము ఒకటి అందులో వ్రాసినది ఒకటిగా వున్నది. అందువల్ల దీనిని మాకు ప్రత్యేకంగా చెప్పవలసి వస్తుంది. అసలు ఎంత నిర్లక్ష్యముగా

Sri P. Sundarayya] [23rd September 1955

ప్రభుత్వోద్యోగస్థులు చేశారని ప్రభుత్వము తప్పించుకొనడానికి వీలులేదు. ఉద్యోగస్థులు ఏమిచేసినా ప్రభుత్వము బాధ్యత వహించవలసి వున్నది. ఎంత నిర్లక్ష్యంగా దీనిని మీరు శాసనసభముందు పెట్టిందిన్నీ కనబడుతూనే ఉన్నది. దీనితరువాత వచ్చే బిల్లులోకూడా ఇటువంటి అసంబద్ధమైనటువంటి, అర్థము కానటువంటి, నిర్లక్ష్యముగా తెచ్చినటువంటిదిగా దానిస్వభావము కనపడుతోంది. మునిసిపల్ హక్కులను తొలగించడానికి 6 వ సెక్షను తీసుకుంటే.

"The Commissioner shall be paid out of the municipal fund, such salary and allowances not exceeding in the aggregate eight hundred rupees per mensem as may, from time to time, be fixed by the State Government." అని వున్నది.

అంటే ఏమిటంటే మునిసిపాలిటీలకు కమీషనర్లుగా వేసేవారికి ఆంధ్రరాష్ట్రములో ఇప్పుడు ఉన్నదానిని బట్టి అది గత జనాభా లెక్కల ప్రకారము 1,65 వేలు వున్న బెజవాడ పట్టణమునకు కానీయండి 25 వేలు వున్న గుంటూరు పట్టణమునకు కానీయండి ఏ పట్టణమునకైనా మునిసిపల్ కమీషనర్లుగా నియమించినవారికి నెలకు జీతము, భత్యము కలిపి 800 రూపాయలు కన్నా ఎక్కువ ఇచ్చేదానికి వీలు లేదు అని చెప్పివున్నది. ఇప్పుడు ఆ క్లాజునుకూడా తొలగించివేస్తాము అంటున్నారు. ఇప్పుడు కొత్తక్లాజు ప్రకారము మునిసిపల్ కమీషనర్లకు ప్రభుత్వమే ఏర్పాటుచేసి వారికి జీతభత్యములు నిర్ణయిస్తారు. అది అంతాకూడా మునిసిపల్ కౌన్సిలు ఇచ్చుకోవలసి వుంటుంది అని పెట్టినారు.

ప్రజలమీద పన్నులువేసి వసూలు చేసుకొనే బాధ్యత మునిసిపల్ కౌన్సిలుది. కొత్తకొత్త పన్నులువేసి కొత్తకొత్తపన్నులు చేసుకొనమని ప్రభుత్వం, వారికి రోజూ పాఠాలు చెబుతూ వాళ్లు వసూలుచేసిన డబ్బు అంతాకూడా, ప్రభుత్వము వారి ఇష్టము వచ్చినట్లు ఉద్యోగులనువేసి వారికి 800 రూపాయలు జీతాలు మీరు ఇవ్వమనడము న్యాయమా లేదా అని చర్చకుపెట్టండి. "అంతకన్నా యే పరిస్థితిలోను ఇవ్వకూడదనే" క్లాజు తీసివేసి ఇంకా ఎక్కువ ఇచ్చేదానికోసం అవకాశం వుండేట్లుగా మీరు ఒక బిల్లు తెచ్చారంటె అర్థము లేకుండా వున్నది. పోనీ ఎక్కువగా ఇచ్చే డబ్బు ప్రభుత్వమే పెట్టుకొంటుందంటే అటువంటిఅవకాశం ఆక్లాజులో ఎక్కడా కన్పించడము లేదు. జీతమును మునిసిపల్ కౌన్సిలు నిర్ణయించేదానికి హక్కులేదు. ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ప్రభుత్వము ఈ సందర్భములో హక్కులన్నీ కుదిరిస్తూ వస్తోంది.

"Leave may be granted to the Commissioner by the State Government. Whenever such leave is granted, the State Government shall appoint some person to officiate in his office."

అని ఇదివరకటిచట్టంలో ఉన్నది.

ఇవన్నీ కూడ మునిసిపాలిటీలకే వదలివేయండి. ఈ రోజున మునిసిపాలిటీలకు ఉన్న కాస్త అధికారాలనుకూడా ప్రభుత్వము తీసుకుంటోంది. ఈ విషయము నేను ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించదలచుకొన్నాను. ఈ పంచాయితీ రాజ్యము కావాలని, పంచాయితీ సాధనకు స్వపరిపాలన పరిమితము చేయాలని, directive principle గా మన రాజ్యాంగంలో అంగీకరించబడి ఉన్నది. కాని ప్రభుత్వము ఆచరణలో చేస్తున్నది యేమిటి ?

Constitution లో ఉండే directive principles ప్రకారం, పంచాయితీలద్వారా పరిపాలన సాగించాలంటే గ్రామాలలో పంచాయితీలు, పట్టణాలలో మునిసిపాలిటీలు, జిల్లాలలో జిల్లాబోర్డులుద్వారా పరిపాలన సాగించవలసివుంటుంది. దానిని వీరు అమలుచేయదలచుకున్నారా ? లేక బుట్టదాఖలుచేయదలచుకున్నారా ? అమలు చేయదలచుకుంటే, మునిసిపాలిటీలకు ఉన్న అధికారాలనుకూడా తీసివేసి ప్రభుత్వం appoint చేసిన Commissioners ద్వారా సర్వాధికారాలు చెలాయిస్తూ ప్రజలచేత ఎన్నుకోబడిన సభ్యులను Adhoc కమిటీగా మార్చడం ఎందుకు ? అనవసరంగా ప్రభుత్వం డబ్బు దుర్వినియోగంచేయడం ఎందుకు? రాజ్యాంగచట్టంలోని directive principles ఒకశతాబ్దానికో, 10 శతాబ్దాలకో, అమలుచేయడానికే తప్ప ఈ రోజున అమలుచేయడానికి లేదు అంటారా, చెప్పండి. మునిసిపాలిటీలను రద్దుచేస్తూ ఒక బిల్లు తీసుకురండి. పంచాయితీలను రద్దుచేస్తూ ఒక బిల్లు తీసుకురండి. ఈ అసెంబ్లీ ఉన్నది. మీకు మెజారిటీ ఉన్నది. మంత్రివర్గమే అన్నింటికి సరిపోతుంది. మిగిలిన పనులు ఉద్యోగులచేతనే చేయిస్తాము అని చెప్పండి. పైనుంచి క్రిందవరకు అన్నీ ప్రభుత్వమే సాగించవచ్చు. అపుడు గ్రామాల్లో కక్షలు ఉండవు. పార్టీ తగాదాలు లేకుండా పోతాయి. అనవసరమైన శ్రమ అంతా పోతుంది. లేదా స్థానిక స్వపరిపాలన క్రమంగా అమలు జరుపదలుచుకున్నారా ? ఈ ఉద్యోగులును సంస్థలకు ఆధీనంగా చేయాలేకాని బుట్టదాఖలుచేసి అమలుజరుగకుండాచేసే అధికారం వారికి ఉండకూడదు. యేమైనా అంటే ఆలోచించుకోవాలి, time కావాలి

Sri P. Sundarayya] [23rd September 1955

అంటారు. ఆరునెలలు క్రితమే అధికారంలోనికి వచ్చాము అంటారు. 1945 నుంచి కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నది. 1950 లో రాజ్యాంగచట్టం ప్యాసైనది. 5 సంవత్సరాలుగా అన్నిరాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలు ఉంటూవచ్చాయి. మొన్న జరిగిన ఎన్నికలకు పూర్వం ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వమే. ఈ రోజున ప్రభుత్వంలో వున్నవారు గత ఎనిమిదేండ్లుగా ప్రభుత్వంలో ఉన్నవారే కాని క్రొత్తగా ఆకాశంలోనుంచి ఊడిపడినవారు కారు. రాజకీయ పోరాటాల్లో ఉండివచ్చినవారే. మేము ఏ అభిప్రాయాలకు ఇంకా రాలేదు, ఆరునెలల క్రితమే అధికారంలోనికి వచ్చాము అని చెప్పడం సవ్యమైనది కాదు. మీ విధానం ఏమిటి? ఎన్ని సంవత్సరాలు కావాలి మీ విధానం నిర్ణయించుకోడానికి? ఈ పద్ధతి యేమాత్రం సవ్యంగా లేదు. ఈ బిల్లును తీసికొనివచ్చిన నాగేశ్వరరావు గారితో స్థానిక స్వపరిపాలనగురించి అనేకసార్లు మాట్లాడినపుడు తమయొక్క అనుభవంబట్టి స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారాలు ఉండేట్లు చేయుట తమ సంకల్పమని, రాజమండ్రి మునిసిపాలిటీలో పొందిన తమ అనుభవాలను మంత్రియై మరిచిపోవడంలేదని చెప్పారు. ఈ అధికారాలను వృద్ధిచేస్తూ త్వరలో బిల్లును తీసుకువస్తానని ఈ శాసనసభా వేదిక పైనే చెప్పి ఉన్నారు. ఈ బిల్లు ఆ అభిప్రాయాలకు యే విధంగా అనుగుణంగా వున్నదో ఆలోచించాలని కోరుచున్నాను. వారి మనస్సులో యేమివున్నది అనేది కాదు సమస్య. మనస్సులో యేమివున్నదో తెలుసుకోడానికి జ్యోతిషశాస్త్ర పండితులము గాము మేము. దానిమీద మాకు నమ్మకంకూడా లేదు. మంత్రివర్గంగూడు పురాణి చేసిందా అనేదికూడా కాదు సమస్య. అనేక మునిసిపాలిటీలలో జరుగుతున్న తతంగాలను గురించి చెప్పడానికి మా దగ్గర రికార్డు లేదు. ఉంటే మీ పాలసీ యేమిటో మేము బైటపెట్టగలము. విజయవాడ మునిసిపాలిటీలో చాలా గందర గోళాలు జరిగాయి. విశ్వాస రాహిత్య తీర్మానాలు, passport నిరాకరణలు అనేకం జరిగాయి. మునిసిపాలిటీ వ్యవహారాలు సక్రమంగా జరగడంలేదని supersede జరిగిందని పత్రికలో వార్తలు వచ్చాయి. అర్డరు వచ్చినట్లు విన్నాము. ఇంతలో అధ్యక్షులమీద విశ్వాసరాహిత్య తీర్మానం అమలులోనికి వచ్చింది. క్రొత్త అధ్యక్షుడు వచ్చాడు. Supersede చేసిన ఆర్డరు రద్దు సగందారిలో అయినదో, విజయవాడ రైల్వేస్టేషను దగ్గర అయినదో తెలియదు. మంత్రిగారికి ఆఫీసువరకు వచ్చిందో, సెక్రటేరియటునుంచి బయలుదేరిందో లేదో, మంత్రిగారి సంతకం వరకు వచ్చి కొట్టేసే స్థితిలో ఉన్నదో తెలియదు. రికార్డులు మాదగ్గర ఉంటే ఏ సంగతి చెప్పేవారము, వెనక్కు తెప్పించారని అందరూ

అనుకున్నారు. మీరు దురుద్దేశంతో చేశారా అన్నది సమస్య కాదు. Supersede చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, అధ్యక్షులు మారేటప్పటికి అర్హరు రాకుండా పోయిందని అంటే ప్రజలు అనుమానిస్తున్నారు. మంత్రివర్గం చేసే పనులు ఏ ఉద్దేశంతో చేసినా, ప్రజలు వారిమీద ఆరోపణలు చేయడానికి వీలులేకుండా చేయాలి. మధ్యాహ్నం వచ్చే బిల్లు గురించి కూడా ఇటువంటిదే ఉన్నది. జనవరి ఒకటి నుంచి ఇల్లా ఎన్ని బిల్లులు తీసుకువస్తారో ఎవరికి తెలియదు. ప్రభుత్వ వ్యవహారం చేయవలసిన పద్ధతి ఇది కాదు, ప్రభుత్వ విధానాన్ని, వ్యవహారాలను సాగించడానికి-కాంగ్రెసు పార్టీ ప్రయోజనాలను రక్షించడానికి అయినా-ఇది పద్ధతి అవుతుందా అని నేను అడుగుతున్నాను. ఇదేనా పరిపాలనా వ్యవహారాలు నడిపించడములో సరియైన పద్ధతి అని నేను అడుగుతున్నాను. ఈ బిల్లులు అన్నీ ఏదో చేసేయాలనే ఆదుర్దా తప్ప ఈ ప్రభుత్వానికి ఒక విధానం లేకుండా ఉన్నది. ముఖ్య మంత్రిగారు ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అని చెబుతూంటారు. ఎప్పుడూ ఆలోచనలోనే పడకుండా త్వరలోనే నిర్ణయించుకునే విధానానికి రండి. వాటిని అమలు చేయడానికి పూనుకుంటే పని జరుగుతుంది. ఆలోచనలతోనే 10 సంవత్సరాలు గడిపాము. ఆలోచనలతోనే గడుపుతుంటే, ఒక మంచి విధానం కూడా అమలు చేయలేము. మీకు మెజారిటీ ఉన్న సంగతి ప్రతి పక్షానికి చెప్పనవసరం లేదు. చెప్పినంత మాత్రంచేత మీ మెజార్టీ తగ్గిపోయేది ఏమీలేదు, హెచ్చేదిలేదు. మీరు ప్రజల కోసం చేయదలచుకున్నది, చేయదలచుకోనిది ఒక విధానం మీదకువస్తే దానినిబట్టి నడిచేదానికి వీలు ఉంటుంది. ఇందులో అటువంటిది ఏమీలేదు. మనరూల్సు ప్రకారమే మంత్రిగారు దీనిని ఉపసంహరించుకొని, వేరే క్రొత్త బిల్లు తీసుకువస్తే, బాగుంటుంది. అనవసరంగా రికార్డు పెరుగకుండా ఉంటుంది. రమణయ్య నాయుడుగారు చెప్పినట్లు వేరొక amendment బిల్లు ఎలాగైనా తీసుకురావలసి వుంటుంది. Removal from the office కు ద్వివిధ అర్థాలు ఉన్నాయనిపిస్తుంది. Removal అంటే, transfer కాదని ఒక లాయరు, Chairman చెబుతున్నారు. Removal from the office అంటే transfer కాదు. ఉద్యోగంనుంచి ఊడబెరకడమే. Oxford Dictionary చూసినా removal అంటే Transfer అని ఉండదు. Removal from the station అని లేదు, Removal from office అని ఉన్నది. ఈ విధమైన బిల్లుకు మరొక సవరణ తెచ్చేబదులు ఒక సమగ్రమైన బిల్లు ఆలోచించి తెస్తే బాగుంటుంది. ఈలోపుగా కమిషనర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయకపోతే మునిగిపోయేది ఏమీలేదు. ఈ విషయం ఆలోచించి స్థానిక స్వపరిపాలన శాఖలు

రక్షించే పద్ధతిలో బిల్లు తీసుకురావాలని దీనిని వుపసంహరించుకోవాలని సలహా ఇస్తున్నాను.

The House then rose for lunch.

[AFTER LUNCH AT 2-30 P. M.]

THE HON. SRI A.B. NAGESWARA RAO :—అధ్యక్షా! ఈఅంశం మీద 13 మంది గౌరవసభ్యులు మాట్లాడారు చాలాకాలమై Chairmanలుగా వున్నవారు, Councillors గా వున్నవారు, ఇప్పుడు Chairman గా వున్నవారు చాలా మంది మాట్లాడారు. వారిలో చాలామంది 12 (c) లోని 4 వ sub-section ను retain చెయ్యమని చెప్పారు. ప్రజాస్వామిక సంస్థలను తీనికోని వెళ్లి ఆఫీసర్ల చేతులలో పెడుతున్నారని దురభిప్రాయం ప్రతిపక్షం వారు వెలిబుచ్చారు. దానికి కారణము ఏమిటో తెలియదు ప్రజాస్వామికముమీద వారికి ఎంత నమ్మకము వున్నదో కాంగ్రెసు సభ్యులకుకూడా అంత నమ్మకం వున్నదని చెప్పవలసిన ఆవశ్యకత కల్గింది. Municipal Council లో నేను ఎంతో కాలము వున్నాను. 17 సంవత్సరములు Councillor గాను, 7½ సంవత్సరములు Chairman గాను వున్నాను. చేశాను కూడా దానిలో కష్టములు సుఖములు వున్నవి. దానిలో Chairman గాని Commissioner గాని నడచుకొనే తీరునుబట్టి ఆఫీసర్లను బట్టి సభ్యులను బట్టి కూడా ఈ కష్ట సుఖాలు వుంటాయి. ఏదైనా అవసరం వచ్చినపుడు adjustment కావలెను. అంతేగాని సర్వాధికారాలు నాకే ఉన్నవి అని Council అనుకొని, సర్వాధికారాలు నాకే ఉన్నవని Commissioner అనుకుంటే జరగేవనికాదు. ఈ Commissioners 1953 లో వచ్చారు. అప్పుడుకూడా ప్రజాస్వామికమువల్ల ఎన్నుకోబడిన మంత్రులవల్లనే కమిషనర్లు ఏర్పాటు చేయబడ్డారు. అప్పటి అవసరాలను బట్టి వారిని వేశారు. కొంతమంది సభ్యులు నన్ను ఉద్దేశించి నిన్నటిదాకా ఇంకా ఎక్కువ Powers కావలెనని చెప్పి, ఇప్పుడు అక్కరలేదు అంటున్నావు" అంటున్నారు. నేను ఇప్పుడుకూడా Councils కు ఎక్కువ అధికారం కావాలనే అంటున్నాను. దీనిని గురించి Chamber of Chairman కృషి చేస్తున్నది. నేను కొంతకాలం ఆ Chamber యొక్క Working Committee లో ఉన్నాను. సభ్యుడుగా పనిచేశాను. ఇప్పుడుకూడా వారి సభలకు వెళ్లుతున్నాను. ఈమధ్యనే కొంతకాలం క్రిందట వారి వర్కింగు కమిటీ విశాఖపట్నంలో కూర్చొని కొన్ని amendments సూచించి డిపార్టుమెంటుకు పంపించారు. ఇప్పుడు వాటిని డిపార్టుమెంటు పరిశీలిస్తోంది. అందులో no confidence motions కు 2/3 majority ఉంటే

23rd September 1955] [Sri A. B. Nageswara Rao

కమిషనర్లను తొలగించవచ్చుననే సూచనకూడా వాటిలో ఉన్నది. కాని ఈనాడు numerical majority మీద transfer చెయ్యవలెనని కొంత మంది కోరుతున్నారు. ఆవిధముగా గనుక Chamber సవరణ సూచిస్తే తప్పకుండా ఆలోచిస్తాము. రేపటి రోజున Chamber యొక్క Executive Committee, సమావేశం 25 న తేదీన general body ల సమావేశాలు జరుగుతాయి. దానికీ హాజరౌతాను. న్యాయము, ధర్మము ఆలోచించి ప్రజా స్వామ్యం దృష్టిలో ఉంచుకొని ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రతినిధుల గౌరవ ప్రతిష్ఠలను ప్రభుత్వం కాపాడ గలదని మనవి చేస్తున్నాను. ఈ విషయములో వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ provincialisation ను అనే దానిని executive order తో చేయవచ్చును అన్నారు. ఇది executive orders తో చేసే పనికాదు. అందుకు సావకాశము లేదంటున్నాను. "రాజమండ్రి కౌన్సిలులో తగాయిదాలు వచ్చాయి కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లు తయారు చేసినారని" బహ్మయ్యగారు చెప్పారు. ఈ బిల్లు జూలై నెలలో publish అయినది. రాజమండ్రి తగాయిదాలు ఆగస్టులో వచ్చాయి. కాబట్టి దానికి దీనికి సంబంధంలేదని మనవి చేస్తున్నాను. కమిషనర్ Head of the Department గా ఉండి, అతని వద్ద ఉన్న ఇద్దరు ఆఫీసర్లు State Services కు Recruit అయి వారి మంచి చెడ్డలు ప్రభుత్వం చేతులో ఉన్నప్పుడు, వారిపైఅధికారైన కమిషనరుయొక్క మంచి చెడ్డలు కూడా ప్రభుత్వం చేతులో ఉండడము న్యాయం, ధర్మం. కమిషనర్ల ఉద్యోగములను provincialise చేయవలెననే అభిప్రాయం 1933 నుంచీ ఆలోచనలో ఉన్నట్లుగా శ్రీ జాలయ్యగారు చెప్పారు. సుందరయ్యగారు, వెంకటేశ్వర్లుగారు Councils లో లేకపోవడం మూలాన వారికీవిషయం తెలియక పోవచ్చును. Majority of the Municipal Councils ఆవిధంగా తీర్మానములు ప్యాసు చేసినవి. వారి అభిప్రాయములను బట్టే ఈ బిల్లు తీసుకొని రాబడిందని సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ మార్పులు comprehensive గా తీసుకొని రాకూడదా? ముక్కలు, ముక్కలుగా తీసుకు వస్తున్నారు. ఇది ప్రభుత్వానికిఅలవాటు అన్న విమర్శచేయబడింది. కమిషనర్ల వుద్యోగాలను provincialise చేయవలెననే అభిప్రాయం చాలాకాలంనుండి వుంది. ఈవిధంగా ఇంతవరకు Commissioner service ను provincialise చేయనందువల్ల ప్రతిరోజు తగాయిదాలు వస్తున్నవి. గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు గుంటూరులో Engineer కు, Commissioner కు తగాయిదాల రావడము కొన్ని రోజులవరకు ఒకరిని transfer చెయ్యకుండా. తరువాత ఎందుకు transfer చేశారు అని

Sri A. B. Nageswara Rao] [23rd September 1955

కూడావారు అన్నారు. ఇటువంటి విమర్శలు కూడా ఉండవలెను అనే అభిప్రాయము తోనే ఈబిల్లు తీసుకురాబడిందని మనవిచేస్తున్నాను.

తరువాత ఇప్పటికికూడా సభ్యులకు మనవిచేసేది ఏమిటంటే Chamber of Chairmen వారు పంపించే సూచనలుగాని, సవరణలుగాని-deletion కు గాని కొత్త sections యొక్క చేర్పులు గానీ, వారు చెప్పినవన్నికూడా సత్యముగా, సక్రమముగా హృదయపూర్వకముగా ప్రభుత్వం ఆలోచించి Councils కు ఎక్కువ power ఇవ్వడానికి ప్రయత్నంచేస్తుందని మనవిచేస్తున్నాను. రమణయ్య నాయుడు గారు కమిషనర్లు లేనికాలంలో powerful గా Chairman చేసిన అనుభవములు వున్నవి. వారు Chamber of Chairmen లో member కాక పోయినా జనరలు బాడీ మీటుంగుకు వచ్చి వారి సలహాలను చేంబరుకు ఇచ్చి వాటిని ప్రభుత్వానికి తెలియజేస్తే ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను.

3 p. m.

Sub-clause ను omit చేసే విషయంలో మాట్లాడుతూ మూడు సంవత్సరాలే కాదు, ఇంకా ఎక్కువ కాలంకూడా కమిషనర్లను ఒకే చోట వుంచవచ్చు, 7 సంవత్సరాలైనా చేయవచ్చు 9 సంవత్సరాలైనా చేయవచ్చు అని సుందరయ్య గారు దానిమీద కొంచము వ్యాఖ్యానంచేశారు. ఒక్కసారి కమిషనర్లు Government service క్రిందకువచ్చిన తరువాత Fundamental Rules ప్రకారం ఏ Government వుద్యోగీ మూడు సంవత్సరాలకంటె ఎక్కువ ఒకచోట వుండడానికి సావకాశంలేదని మాత్రం మనవి చేస్తున్నాను. తరువాత 5 వ sub-clause ను omit చేసే విషయం గురించికూడా విమర్శించారు. "Commissioner as a whole time officer of the Municipality shall not undertake any work unconnected with his office without the sanction of the Municipal Council and the State Government" అనే దానిని remove చేయడం గవర్నమెంటువారి ఇష్టంవచ్చినట్లల్లావారు చెప్పిన పని కమిషనర్లచేత చేయించుకోడానికే అనికూడా వారు విమర్శించారు. పూర్వ కాలంలో మూడు సంవత్సరాలో, మూడు సంవత్సరాలు కాకుండానో వున్న Commissionerను కూడా అప్పటికప్పుడు transfer చేయడం, వారిష్టంవచ్చిన Commissioner ను తీసుకువచ్చి వెయ్యడం తటస్థించేవి. కమీషనరు Government servant ఎప్పుడైతే అయినాడో ప్రభుత్వ సూచనలు,Councilచేత pass చేయబడిన

తీర్మానాలూ అతను అమలుపరుచునట్లు చూడవలసియుంటుంది. అల్లా అమలుపఱచక పోతే ప్రభుత్వంచర్యతీసుకోడానికి సావకాశం వున్నది. కాబట్టి వీటి అన్నింటి దృష్ట్యా ఈ బిల్లు తప్పకుండా ప్యాస్ చేయించవలసినదని కోరుతున్నాను. ఎక్కువ మంది సభ్యులు 4 వ sub-section ను retain చేయమన్నారు. కాబట్టి House అందుకు permission ఇస్తే retain చేయుడానికి నాకేమీ అభ్యంతరంలేదని మనవిచేస్తూ ఈ బిల్లు దయచేసి ఏకగ్రీవంగా అంగీకరించమని మిమ్మల్ని కోరుతున్నాను.

MR. SPEAKER : The question is :

"That the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955 be taken into consideration."

The motion was carried.

Clause 2.

Sub-clause (1)

THE HON. SRI A. B. NAGESWARA RAO : Sir, with the permission of the House I beg to move that item '(4)' in sub-clause (1) be deleted.

MR. SPEAKER : Now the effect of the motion of the Hon. Minister is that sub-clause (4) will remain in the main Act and that the sub-clauses (2), (3) and (5) will be omitted from the main Act.

SRI P. SUNDARAYYA : Sir, I rise on a point of order.

Items 2, 3, 5 లను omit చేస్తూ 6, 7, 8ని substitute చేయాలని. నా point of order ఏమిటంటే ఈ బిల్లు objects లో Commissioners ను part time service వుద్యోగస్థుల క్రింద మార్చాలని ఆశయమా ? Sub-clause 2 లో మూడేళ్ళని వున్నది. అది Fundamental Rules క్రింద వస్తుందని చెప్పవచ్చు. కాని Fundamental Rules క్రింద గవర్నమెంటు వుద్యోగి 55 ఏళ్లు దాటితే retire కావాలి. కాబట్టి ఇది అవసరంలేదని చెప్పవచ్చు. Clause 4 తీసివేశారు. 5 వ clause లో Commissioner should be a whole time officer of the Municipality and shall not undertake any work unconnected with his office without the sanction of the Municipal Council and the State Government. Provin-

cialise చేస్తే ఏ ఇతరపనీ చేయడానికి వీల్లేదు, అనేది automatic గానే వస్తుంది. కాని ఈ సవరణ ఏమిటంటే 'without the sanction of the Municipal Council' అనేది omit చేయడం జరుగుతుంది. Municipal Council యొక్క permission తీసుకుంటేనే, ఆ Municipal Commissioner బాధ్యతలు తప్ప ఇతరపనులు చేయడానికి కొంతవరకైనా అవకాశం వుండదు. Commissioner ప్రభుత్వోద్యోగి అవుతాడు కాబట్టి Municipal Council యొక్క అనుమతి లేకుండా ప్రభుత్వం ఏమి చెబితే దాన్ని చేయుటకు అవకాశం ఇస్తుంది.

Mr. SPEAKER : What is his position ? He will be just like any other public servant.

Sri P. SUNDARAYYA :—నా point of order ఏమిటంటే ఆకిలిగా provincialise చేయడం అనే పేరుతో Municipal Council యొక్క అధికారాన్ని తగ్గించి వేయడం జరుగుతోంది.

Mr. SPEAKER : That is a power vested with the Government. The Municipal Council gets whatever power is given to it by the Statute. The Municipal Council is not a sovereign body. It is a body created under a Statute.

Sri P. SUNDARAYYA :—ఆ point నిజమే అనుకోండి Municipal Act లో ఎంతవరకూ హక్కులుంటాయో అంతవరకే గాని, అంతకన్న ఎక్కువ ఉండవనుకోండి.

Mr. SPEAKER :—Exactly. No inherent powers.

Sri P. SUNDARAYYA :—నా point of order దానికి సంబంధించినది కాదు. ఈ ఎసెంబ్లీకిగాని, ప్రభుత్వానికిగాని ఇది చేయడానికి హక్కుందా? Of course Municipality నే రద్దుచేయడానికి హక్కు ఉంది అనుకోండి.

Mr. SPEAKER :—Exactly.

Sri P. SUNDARAYYA :—నేను ఆ question raise చేయడం లేదు. ఈబిల్లుయొక్క object ను గురించే నేను concern అవుతున్నానుగాని శాసన సభకు హక్కుందా లేదా అని నేను ప్రశ్నించడంలేదు. శాసనసభకు అన్ని

హక్కులూ ఉన్నాయి. Municipality ని పూర్తిగా రద్దుచేసి కేవలం Commissioner ద్వారానే పరిపాలన సాగించడానికి గవర్నమెంటుకు పూర్తి హక్కున్నది. అదివేరే సమస్య.

" Municipal Commissioners hold a responsible position as executive authorities of Municipal Councils. They are answerable both to the Municipal Councils whose resolutions they have to carry out and to the State Government under whose disciplinary control they work. They are responsible for running the municipal administration on sound lines. They have not been constituted into a regular State Service, whereas the Municipal Health Officers and Municipal Engineers, whose work the Municipal Commissioners supervise and co-ordinate as the executive head of the municipal administration have been constituted into a regular State Service. This has placed the Commissioners in an anomalous position. It is, therefore, considered that this anomaly should be removed by constituting Municipal Commissioners also in a State Service and recovering the cost of that Service from the municipal fund.

అందుచేత ఈబిల్లుయొక్క object అంతాకూడా to constitute a State Service మాత్రమే. అంతేకాని Municipality యొక్క హక్కును తగ్గించుటకు ఏ మాత్రంకాదు. మంత్రిగారుకూడా ఈరకంగానే చెబుతున్నారు. ఈబిల్లు యొక్క వుద్దేశ్యం administration లో యున్న ఒక anomaly ను రద్దుచేయడం మాత్రమే. Health Officers, ఇతర Executive Engineers వీళ్ళందరినీ State Services చేశారు కాబట్టి వాళ్ళ worksupervise చేయడానికి వున్నటువంటి Municipal Commissioners ని కూడా State service చేయడమే ఈబిల్లుయొక్క objects and purpose అని వున్నది.

Mr. SPEAKER :—" How is that provision inconsistent with the object? "

Sri P. SUNDARAYYA :—ఈరకంగా చేస్తునారనే పేరుతో, Municipal Council కిచ్చిన అధికారాన్ని Clause 4 తగ్గిస్తూయున్నదని చెబితే మంత్రిగారే దాన్ని ఉపసంహరించుకున్నారు. Municipal Commissioner

బాధ్యతతోపాటు ఇంకే బాధ్యతైనా Commissioner నిర్వహించాలంటే, Municipal Council, State Government ఇద్దరూ అంగీకరించాలనియున్నది. ఇప్పుడే State service అనేపేరుతో Municipal Council కు ఇష్టంలేక పోయినాసరే State Government వుద్యోగస్థుడు కాబట్టి నీవు ఈ బాధ్యతతో పాటు ఇంకోపనికూడా చేయమంటే అతడు చేయవలసి వస్తుంది. ఈ section drop చేయడంవల్ల అటువంటి అధికారం ప్రభుత్వానికి సంక్రమిస్తోంది. కాని ఈబిల్లుయొక్క వుద్దేశ్యం Municipal Council యొక్క అధికారాన్ని సంకుచిత పరచి ప్రభుత్వాధికారం పెంపొందింప చేసుకోడానికి కాదు. కాబట్టి ఇది కేవలం ఒక anomalous position రద్దు చేసేది మాత్రమే కాబట్టి మంత్రిగారు 5 వ section కూడా ఉపసంహరించుకోవాలి. లేకపోతే 5 వ సెక్షనుకూడా చర్చకు పెట్టి దాన్ని Act లో లేకుండా చెయ్యాలి. అందుచేత దాన్ని allow చేయకూడదని నేను కోరుతున్నాను.

Mr. SPEAKER :—What has the Minister got to say on the point?

THE HON SRI A. B. NAGESWARA RAO:—అధ్యక్షా, సుందరయ్య గారు కొంచెము తప్పు అభిప్రాయంలో పడ్డారేమో అని నేను అనుకొంటాను. కమిషనరుకు Municipal Act ప్రకారం కొన్ని powres ఉంటాయి. ఆ కమిషనరుగారు Act లో నిర్వచించబడినట్లు ఆయనవిధులను తు. చ. తప్పకుండా చేయాలనే మా అభిప్రాయం. కౌన్సిలు చెప్పింది అతను చేసినా చేయకపోయినా బాధ్యత గవర్నమెంటుదే. ఈ రోజున అతడు గవర్నమెంటు ఉద్యోగిగా అంగీకరించ బడుతూ ఉన్నాడు. కాబట్టి అతను చేయవలసిన విధులన్నీ సూచించబడ్డాయి. కాబట్టి section 5 అవసరం లేదు అనే అభిప్రాయంతో ఈ సవరణ చేయబడిందేగాని వేరు ఉద్దేశ్యంతో కాదు. కౌన్సిలులో చెప్పింది చేయాలా అక్కరలేదా, కౌన్సిలు చెప్పింది సక్రమమైన పద్ధతా, కాదా, అని విమర్శించుటకు కమిషనరును ఏర్పాటు చేయడంలేదు. Act కు సంబంధించినంతవరకు సక్రమమైన పద్ధతినే కమిషనర్లు అవలంభించాలనే అభిప్రాయంతోనే ఈ సవరణ చేయబడింది. ఇదివరకు కమిషనర్లు కొంతవరకు మునిసిపాలిటీలకు కొంతవరకు గవర్నమెంటుకు బాధ్యులుగా వుండడంవల్ల పనులు సక్రమంగా జరగటం లేదనే అభిప్రాయంతో యికముందు గవర్నమెంటుపూర్తిగా బాధ్యంవహించి ఆ ఆఫీసర్లను appoint చేసి వారు సక్రమముగ చేయవలసిన విధులను సక్రమంగ నడిపించడంకోసమై ఈ provincialisation వచ్చిందిగాన sub clause 5 ను delete చేయడానికి అంగీకరించవలసినదని సభ్యులను కోరుతున్నాను.

MR. SPEAKER : How is that inconsistent with the clause of the Bill? The question before the House is not whether this legislature is or is not competent to bring forward this amendment.

SRI P. SUNDARAYYA : That is a question of *intra vires* or *ultra vires*.

MR. SPEAKER : Government have come forward with a Bill to provincialise the service of the Commissioners of Municipalities. They are given the status of an ordinary Government servant. There is nothing wrong in that.

SRI P. SUNDARAYYA : My point is, that without the sanction of the municipal council, Government cannot ask the Commissioners to do or refrain from doing any act. They say in the Statement of Objects and Reasons, that they want to provincialise the service of Commissioners ; but, here they are doing more than that. They should have said also in that Statement of Objects and Reasons that without the sanction of the Municipal Council concerned the Commissioner cannot do any other job.

MR. SPEAKER : You cannot read such a meaning into it. I rule it out.

THE HON SRI A. B. NAGESWARA RAO:—Section 18(a)ను.

"The executive authority shall carry into effect the resolutions of the council, furnish to the council such periodical reports regarding the progress made in carrying out the resolutions of that body in the collection of taxes as the Council may direct, and perform all the duties and exercise all the powers specifically imposed or conferred on the executive authority by this Act and subject, whenever it is hereinafter expressly so provided, to the sanction of the Council and subject to all other restrictions, limitations, conditions herein after imposed, exercise the executive power for the purpose of carrying out the provisions of this

Act and be directly responsible for the due fulfilment of the purposes of this Act.'' అని ఉన్నది.

Municipal Act ప్రకారం కమిషనరుకు ఏమి powers ఉన్నయో అవి చేసి తీరాలి. అందువల్ల ఈ section delete కు చేయవలసిన అవసరం ఉంది.

He will do all things for the Muncipal Council.

SRI P. SUNDARAYYA : Suppose the Municipal Council refuses him permission to do a thing, but the Government gives him permission to do it.

MR. SPEAKER : Already there is the inherent powers of master and servant. You will find it from the words 'The State Government, may, at any time, remove the Commissioner etc'.

SRI PILLALAMARRI VENKATESWARLU :—ఇప్పుడు మంత్రి వర్గం Section 12 c (4) అశ్లే పెట్టుతూ ఉన్నామనే హామీతో అందరిని తృప్తి పడమని చెప్పుతున్నారు. Ramanayya Naidu గారి ఉపన్యాసం, కాంగ్రెసు బెంచిలోనుంచి ఇతర ఉపన్యాసకుల ఉపన్యాసాలు మంత్రిగారు జ్ఞాపకంచేసుకున్నా వారి ఉపన్యాససారాంశం, 12 c (4) అట్టే పెట్టడం మాత్రమే కాదు. ఒక అమెండుమెంటు మనముందుకు వచ్చింది. Municipal Act అంతాకూడ amend చేస్తాం చేస్తాం అని చాల సంవత్సరములనుంచి చెప్పుతూ ఉన్నారు. అది అట్లానే వుంటూండడం జరుగుతోంది క్రియలోకివచ్చినపుడు చూచి సంతోషించ వలె నేకాని, మాటలు విని ఆనందించేస్థితిలో లేరు. ఆలాంటప్పుడు ఈ అవకాశం వచ్చినపుడు దానిని తీసివేసినంతమాత్రాన తృప్తిపడలేకుండా వున్నాము. 12 c (2) కూడా వుంది. అదికూడా equally important అని అనుకుంటూ వున్నాను. నా amendment Section 7 కు వస్తుంది.

Mr. SPEAKER :—The motion before the House is "that in sub clause (1) of clause (2) sub-sections 2, 3 and 5 shall be omitted from the Act''.

SRI PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా, దీంట్లో sub-section 2 omit చేయడం అంటే, ఏ ఉద్యోగస్థుడైనా సరే మూడు

సంవత్సరములకు పైన ఒకే చోట ఉండడానికి వీలులేదు, అనే Rule దీనికి కూడ వర్తిస్తుంది. అందువల్ల Sections 12 (2), (3) ఉండనవసరంలేదని చెప్పారు. కాని మనం ఇంకొక చోట చూస్తున్నాము. కొన్ని కారణాలవల్ల extend చేసే టటువంటి అవకాశము మంత్రిగారికి ఉన్నదని. అందువల్ల Commissioners మూడు సంవత్సరములకుపైన ఒకే మునిసిపాలిటీలో ఉండడానికి వీలులేదు అని categorical-గా ఉన్నది. దీన్ని అదేవిధంగా పెట్టినందువల్ల ఏవిధంగా provincialise చేయడానికి నష్టం వస్తుందో నాకు బోధపడడం లేదు. కనుక 12 (c) అదేవిధంగా ఉండాలి. "It will be mandatory upon the Government to transfer any Commissioner who has stayed for three years" అనే టటువంటి విషయం స్పష్టంగా దాంట్లో చెప్పబడింది. అది అట్లాగే ఉండాలని అభిప్రాయపడుతున్నాను.

ఈ సందర్భంలో మరొక విషయం చెప్పుతున్నాను. సరే, Commissioners service ను provincialise చేస్తున్నారు. మన రాష్ట్రములో మొత్తం Commissioners వుంటే ఏ పాతికో, లేక 30 మందికంటె ఎక్కువ వుండరు. కాని మునిసిపాలిటీలలో వున్నటువంటి ఇతర staff, inferior staff మొదలగు వారి విషయమై ప్రభుత్వము ఏమైనా ఆలోచిస్తున్నారా లేకపోతే Commissioners ఒకరు మాత్రమే వీరికి అగుపడుతున్నారా? మునిసిపాలిటీలో ఒకరి సర్వీసును provincialise చేసే విషయం వచ్చినప్పుడు, మునిసిపాలటీలో పనిచేస్తున్నటు వంటి ఇతర staff, గుమస్తాలు, inferior staff, అందరి విషయంకూడ చెప్పి ఉంటే చాలా సంతోషపడి వుండేవారము. ఇప్పుడు, Commissioners యొక్క services ను provincialise చేయడమే ప్రభుత్వంయొక్క ముఖ్యోద్దేశం గాని మరొకటి కన్పడలేదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Inferior servants ను కూడ provincialise చేయాలని వారి అభిప్రాయమైతే, అది కొంచెము హాస్యాస్పదంగా వుంటుంది. 30 రూపాయలు పుచ్చుకుంటూ ఈ ఊర్లో కొంపకూడ దొరకుండ బాధపడే వారిని ఏవిశాఖపట్టణమో మరి ఇంకెక్కడో మార్చడమంటే అతని గతి ఏ మవుతుందో ఆలోచించవలసిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Sri PLLALAMARRI VENKATESWARLU :—మంత్రిగారు ఈ వేళ కొంచెము వుద్రేకంగా వున్నట్లున్నది. అసలు provincialise చేయడమంటే,

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

ఈ 30 రూపాయలు తీసుకొనే వుద్యోగస్థులను, inferior servants ను మార్చమనికాదు. Inferior service లో, మునిసిపల్ scavengers మొదలగు వారుంటారు. వీరిని provincialise చేయడంవల్ల వారికి ప్రత్యేక advantages, rights వస్తాయి. వాటికోసం మేము వారి services కూడ provincialise చేయమని అడుగుతున్నాము గాని వారిని transfer చేయమనికాదు. వారిని transfer చేయకుండా provincialise చేద్దామంటున్నాను. కనుక మంత్రిగారు ఇవన్నీ ఆలోచించవలసిన అవసరమున్నది. కేవలము ఈ 25, 30 మందో Commissioners ను మాత్రమే provincialise చేయడానికే వుద్దేశింపబడినట్లుగా ఈబిల్లు తీసుకురావడమనేది ఏమి సమజసంగా లేదని అనుకొంటున్నాము. ఇంకా అవసరమైతే దీనిని ఒకరోజు postpone అయినా చేసి, దీనితోపాటు మిగతా staff అంతటిని కూడ provincialise చేసే బిల్లును తీసుకురావలసిన అవసరమున్నదని సూచిస్తున్నాము. కనుక 12 (c) (2) తప్పకుండా అట్లే పెట్టాలని అంటున్నాము. మీరు 12 (c) (2) omit చేయాలనే అన్నప్పుడు, (2) (3) (5) ఇవి విడివిడిగా వోటుకు పెడితే బాగుంటుంది. కాబట్టి ఆవిధంగా పెట్టవలెనని కోరుతున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, దీంట్లో 4 వ క్లాజును అట్లాగే వుంచుదామని అన్నారు, సంతోషము. కాని తరువాత బిల్లు అంతా పాస్అయి 4 వ క్లాజు ఈ రూపములో వున్నట్లయితే, దానికి legal difficulties ఏర్పడుతాయేమో అనే అనుమానం వున్నది. అందుకోసం దాంట్లో wording కూడ మార్చవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు, "The State Government may at any time remove the Commissioner" ఇక్కడ remove చేయడం అంటే ఊరినుంచి remove చేయడంకాదు, అసలు వుద్యోగంనుంచి remove చేయడమని అర్థమవుతుంది.

Mr. SPEAKER :—We are now not concerned with the interpretation of the clauses.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—దాన్ని ఎట్లా సక్రమంగా చేయాలో చూడకుండా చేస్తే, High Court వాడు ఇది చాలా poor constitution, ఒక దానికొకటి సంబంధం లేకుండా వున్నదని అంటారు.

23rd September 1955]

Mr. SPEAKER :—Let us not talk of the functions of the High Court.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—వాళ్ళ functions గురించి అనడంలేదు. వాళ్ళే మనలను అంటారు. మనము జాగ్రత్తగా వున్నట్లయితే మనలనేమి అనుకోకుండావుంటారు. Legal గా proceed అవుతున్నప్పుడు, ఒకదానికొకటి సమన్వయపరచుకుంటూ చేయవలెను. కనుక Inconsistencies ఏవి లేకుండా చూడవలసి యుంటుంది.

MR. SPEAKER :—What is the inconsistency now.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఇప్పుడు ఒకరిని appoint చేసి అక్కడ వేస్తున్నారు. ఆ తరువాత అతనిని remove చేయడమంటె ?

MR. SPEAKER :—On the recommendation of the Municipal Council, he will be removed. Is not the Government framing charges and removing officers for misconduct ? Similarly the Municipal Council recommends that he should be removed for misconduct.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Is it a transfer or removal.

MR. SPEAKER :—We don't know what that removal means What becomes of him later on, we do not know.

SRI VAVILALA GOPALAKRISHNAYYA : If the Government does like this, it will become a laughing stock.

MR. SPEAKER : Dismissal or transfer.

SRI VAVILALA GOPALAKRISHNAYYA : Transfer.

MR. SPEAKER : You can bring in an amendment.

SRI VAVILALA GOPALAKRISHNAYYA : Let us be careful about the wording also.

MR. SPEAKER : I will now put each sub-section separately to the vote of the House just to satisfy Sri Venkateswarlu.

The question is :

"In section 12-C of the main Act, sub-section (2) be deleted."

The motion was carried.

MR. SPEAKER : The question is :

"In section 12-C of the main Act, sub-section (3) be deleted."

The motion was carried.

MR. SPEAKER : The question is :

"In section 12-C of the main Act, sub-section (5) be deleted."

The motion was carried.

CLAUSE 2,

SUB-CLAUSE (2).

MR. SPEAKER : The motion before the House is :

"Sub-clause (2) of clause 2 do stand part of the Bill." There are some amendments to this sub-clause. There is one amendment given notice by Sri T. Jallayya. It runs thus :

Insert the following paragraph after new sub-section 7 (a):

" 'Commissioners' include all those that have worked as such ever since the creation of the posts of Commissioners in 1933, or those that worked as Commissioners for ten years and retired as such."

Do you want to dig people out of their graves! (Laughter) I suppose the hon. Member is not moving his amendment.

SRI T. JALAYYA :—I am not moving the amendment.

MR. SPEAKER :—Then there is the amendment of Sri. Venkateswarlu. It runs thus :

"Add the following at the end : (in line 13) "on the recommendation of the Municipal Council and if any resolution passed by a majority vote in the

> Council concerned requesting the Government to transfer the Commissioner and proposed to take action against the officer, the State Government shall forthwith transfer the officer concerned and institute an enquiry into the conduct of the officer concerned as a preliminary step and proceed further, if necessary and further make the Commissioners subordinate to the Municipal Council concerned."

I think this makes a mess of the whole thing. (Laughter).

SRI PILLALAMARRI VENKATESWARLU : It is already a mess by clubbing together all the sub-sections in one sub-clause. Each sub-section constitutes a separate principle.

Mr. SPEAKER : Shall we at least now try to fit it in or drop it.

SRI PILLALAMARRI VENKATESWARLU : No, I would not drop it Sir, because there is a principle involved in this.

Mr. SPEAKER : What is the principle ? You have won your principle.

SRI . PILLALAMARRI VENKATESWARLU :—That is true to some extent only. మెజారిటీతో తీర్మానంచేస్తే, వెంటనే చర్యతీసుకొనే అవకాశంగా వుండాలి అనేది ఒకటి అవసరం వున్నది.

Mr. SPEAKER : They are procedural matters which clearly Government has got to follow before they deal with an officer under disciplinary action.

SRI PILLALAMARRI VENKATESWARULU :—అదికాదు. నేను చెప్పేది వినండి. If you insist, I am prepared to withdraw. Apart from that, ఇప్పుడు ఏమివస్తున్నదంటే, దీనిలో యిది State Government service అయింది. Municipal Coucnil యీ ఆఫీసరు corrupt ఈ విషయములో యాక్షను తీసుకోవాలని ఒక తీర్మానంచేస్తుందనుకోండి. అలాంటప్పుడు యీ Conncil by itself cannot do anything. Now Muncipal Council has no right or has nothing to do with the

Commissioner. అంతా State Government service లోకి పోయింది. State Government ఏమిచేయ దలచుకుంటే అది చేయవచ్చు. అటువంటి సందర్భములో మునిసిపల్ కౌన్సిలు తీర్మానము Dead Letter Officeలో పడినట్లే అవుతుంది. అప్పుడు దాన్నిగురించి ఎవరూకూడ చేయగలిగింది ఏమీ వుండదు. అలాంటప్పుడు దీనికి యాక్టులో provision లేకపోతే how are we going to protect the interests of the Municipal Council? మునిసిపల్ కౌన్సిలు యీ officer corrupt అని ఒక తీర్మానంచేస్తే, అప్పుడు ఆ ఆఫీసరుమీద గవర్నమెంటును యాక్షను తీసుకోమని అంటే,

If the Government is not in agreement with the Municipal Council's view, what is the protection for the Municipality? From that angle only I am saying this. If you think that it would not fit in here, that is a different matter and at least a majority vote may be taken and accepted.

MR. SPEAKER: The Government want two-thirds majority.

SRI PILLALAMARRI VENKATESWARLU: Why two-thirds majority?

MR. SPEAKER: Till now you are upholding the cause of the Municipality and now when the Government say 'No, No, and the Municipal Council is given more powers.........

SRI PILLALAMARRI VENKATESWARLU: They do not say. They will never agree to that.

SRI P. SUNDARAYYA:—పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు యిచ్చిన సవరణ మొత్తము clause 12 (c) కి general provision క్రిందకూడా వుంటుంది అంటే ఆ సవరణకు "provided" అని పెట్టి చేర్చాలి.

MR. SPEAKER: "The State Government shall have the power to regulate the classification, method of recruitment, conditions of service, pay and allowances, discipline and conduct of the Commissioner" అని వుంది. ఆ తర్వాత:
"and also make them subordinate to the Municipal Council." రావాలన్నమాట.

SRI P. SUNDARAYYA: To grant leave or to withdraw, the State Government has got power.

I want only to replace sub-sections (6), (7) and (8). With regard to sub-sections (6) and (7), I am not going to quarrel with them as they are. But I am going to add a proviso.

MR. SPEAKER : It looks to be inconsistent.

SRI P. SUNDARAYYA : It is not inconsistent. They have put so many inconsistent provisos.

MR. SPEAKER :—I quite see by a proviso, you can curtail some of the powers which are inconsistent but how is it inconsistent ? We have retained sub-section (4). In view of sub-section (4) being retained there, why not you revise your opinion about your amendment ? That is what I am saying Mr. Venkateswarlu. If sub-section (4) is not there, Mr. Venkateswarlu's amendment would be certainly relevant and I would have split it into two clauses, one about the removal or disciplinary action by majority vote and the other making him subordinate to the Council. But now that sub-section (4) is there, how is this consistent, when we in one breath higher up in the Act say that he shall be removed by a two-thirds majority vote and lower down a step below how can we say that by a majority vote, some disciplinary action shall be taken and also remove him ? How is that consistent ? We have got the rules. Any amendment which is inconsistent with the clause which has been accepted by the House...........

SRI P. SUNDARAYYA : This amendment should be put only like this...........

Sri A. KALESWARA RAO :— Mr. Speaker, 12 వ సెక్షను clause (c) sub clases (3),(4),(5) ను గురించి ప్రభుత్వంవారు amending bill పెట్టారు. ఇందులో sub clause (4) వుంచుతున్నారు. ఈ amending bill లో section ను, clause ను ముట్టుకున్నప్పుడు దానికి ఏదైనా ఒక amendment పెట్టాలంటే, పెట్టవచ్చు. నేను దానికి కాదు అనను. కాని clause (4) లో ఉన్న "remove" అనే పదానికి బదులు "transfer" అనో, మరొకటో exact గా పెట్టవలెగాని, మరల "provided" అని వేరే తీసుకొనిరావటం

Sri A. Kaleswara Rao] [23rd September 1955

out of order, అది చెల్లదని అంటున్నాను. దాని విషయము అధ్యక్షులవారి అభిప్రాయము సెల వివ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER:—That is exactly what we are considering now.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Provided అని పెట్టటము చెల్లదు, amendment కాదు అని కాళేశ్వరరావు గారు వాదన చేస్తున్నారు. అది మీరు consider చేయాలి.

MR. SPEAKER : Sub-clause (4) of rule 64 of the Rules of Procedure of the Assembly lays down that :

> " an amendment on a question must not be inconsistent with any previous decision on the same question given at any stage of the same Bill or motion ".

Sub-section (4) has been retained. Now you are bringing in another clause which is inconsistent with sub-section (4).

SRI P. SUNDARAYYA : I want to move the amendment in the following way. This amendment was given earlier taking that sub-section (4) will be omitted. Now sub-section (4) being there, my proviso would be at the end of sub-section (2), I only want to insert the following proviso :

> " Provided the Commissioners are made subordinate to the Municipal Council concerned."

That is all my simple proviso.

MR. SPEAKER : How do you modify ? They are already subordinate to the Provincial Government.

SRI P. SUNDARAYYA : I will argue how this proviso is in order. " Provided the Municipal Commissioners are made subordinate ' also ' to the Municipal Council concerned." I have added ' also '.

ఈ proviso ఆ రకంగా వచ్చినప్పుడు అది ఆర్డరులో వుంటుంది. Bill యొక్క object ఏమిటి ? ఈ ఉద్యోగస్థుల posts అన్నీ provincialise

చేయమని గదా ! Provincialise చేస్తున్నప్పుడు, వారియొక్క జీతాలు, Conditions of service, disciplinary rules, మునిసిపాలిటీకి సంబంధించినంతవరకు ప్రభుత్వమువారిచేత చేయించడము, ఇవి అన్నీ చేయించవలసిన బాధ్యత ప్రభుత్వముపై వుంటుంది.

Clause 7 (C) is there to recover from the Municipal Council concerned the whole or such proportion of the salary etc. We will have it as a proviso.

ఇవి అన్నీ ఉన్నట్లయితే దానినికూడ ఒక proviso గా చేర్చవచ్చును.

MR. SPEAKER : Yes, we will add this as a proviso. What does the Hon. Minister say ? Mr. Sundarayya says at the end of clause (c) there are all the powers of the State Government. He wants a further sort of clause added to it, provided further that the Commissioners are made subordinate to the Municipal Council concerned. Now we are at the point whether such an amendment is admissible or not. Whether it will be passed or not is a different matter. Do not be worried about it.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఇక్కడ ఉన్న amendment లో proviso లేదండి.

MR. SPEAKER : You have sprung a surprise on us saying that you will retain sub-section (4). I must be fair to them. Now that you want to retain sub-section (4), they want to change their amendment. I think it is fair that I should allow such an amendment.

THE HON. SRI A.B. NAGESWARA RAO : Yes. Certainly. They can be allowed but my point is.........

MR. SPEAKER : All right, have the proviso. You put it more precisely.

THE HON. SRI A. B. NAGESWARA RAO : I am going to oppose that, Sir.

MR. SPEAKER : Of course, you will oppose. Whether you oppose it or not, I am putting it to the House. You cannot concede anything. The House has to decide the point.

SRI A. KALESWARA RAO :—'Provided he shall also be subordinate to the Municipal Council concerned' ఇది amended Sub-clause (4) అన్నమాట.

MR. SPEAKER :—Sub-clause (4) కు ఈ proviso పెడతామంటారా?

SRI A. KALESWARA RAO :—కావాలి. లేకుంటే అర్థంలేదు. It is too vague and therefore it should not be admitted.

MR. SPEAKER : You bring it as an amendment to sub-section (4) because that must be by a separate motion. But supposing they want to add it at the end of sub-clause (C).

SRI A. KALESWARA RAO : It is an amendment inconsistent with the spirit of the amendment that is brought by the Hon. Minister.

MR. SPEAKER : Let us not go into the spirit of the Act. Show me how it is inconsistent with any previous provision? Let us not go into the Act. Let us confine ourselves to the body of it.

THE HON. SRI A. B. NAGESWARA RAO : An officer cannot be a subordinate to the Government on one side and on the other side to the Municipal Council. He cannot be subordinate to both. He is only a subordinate doing duties of the Municipal Council.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, నా సవరణ "Provided the commissioners are made, subordinate to theMunicipal Council concerned" అని. దీనిని వారికి ఏదైనా objections వుంటే,

వరణాలు move చేయమనండి. అంతేకాని, యివన్నీ confusion క్రింద తీసుకొని రాకూడదు.

ఇప్పుడు మంత్రిగారు point of order raise చేస్తూ, యిది సరియైన amendment కాదు, కమీషనరు యిద్దరికీకూడ subordinate గా వుండటానికి వీలులేదని objection పెడుతున్నారు.

Mr. SPEAKER : That word 'Subordinate' will land us in a dubious position.

"Subordinate to the appointment, punishment, promotion and transfer". Is the Municipal Council going to do all these things? Are you going to subject that poor creature to two agencies, not one agency, one the Government and the other Municipal Council? You are not giving the right to the Municipality to increase his pay.

Sri P. SUNDARAYYA : They are being recovered from the Municipal Council.

Mr. SPEAKER : They are being paid by the Government from the Consolidated Fund. That is why they are called 'Provincial Government Servants.'

Sri P. SUNDARAYYA :— గవర్నమెంటువారు ఇచ్చే ఉద్యోగాలు గురించిగాని, జీతాలుగురించిగాని వాటికి సంబంధించినంతవరకు నేను ఏమీ సవరించమనడము లేదు. ఆ హక్కులన్నీ ప్రావిన్షలైజేషన్ ద్వారావారికి వస్తాయి. వచ్చినతరువాత వారిజీతాలు నిర్ణయించారు. ఏ కండిషనులో పని చేయాలో చెప్పారు. కాని ఈ రకంగా మునిసిపల్ కమీషనర్లుగా చేసే వుద్యోగస్థులందరు వాళ్లు రోజురోజూ పనుల్లో ఈ మునిసిపాలిటీలు చెప్పేట్లు చేయలేదు. అది మాత్రమే చేయమంటున్నాము.

Mr. SPEAKER : That may be your intention. But the word 'subordinate' when you make it a part of the Statute here saying that he shall be a subordinate.........

Sri P. SUNDARAYYA : In carrying out the Municipal functions.

MR. SPEAKER : The Hon. Member will say how it fits in the clause.

THE HON. SRI A. B. NAGESWARA RAO : That is what I read in Section 13 (a), Sir. He is to act according to the resolutions that are passed by the Council. He has to do all these things. When he does not do it, the Government is ready to take action against him according to the Rules.

MR. SPEAKER : It will be redundant.

SRI P. SUNDARAYYA : Here the proviso makes it compulsory that Government.........

MR. SPEAKER : Let us put in something which is consistent. I think Sri Venkateswarlu will do well to save us from all this bother by withdrawing.

THE HON. Sri K. CHANDRAMOULI :—ఎప్పుడు అయితే ఒక ఆఫీసరును provincialise చేశారో ఆ ఆఫీసరు Provincial Government క్రింద వుంటారు. అప్పుడు మునిసిపాలిటీకి ఆయన leading ఆఫీసరుగా అయిపోతాడు. మామూలు duties లో ఏమైనా జరుగుతూవుంటే జరుగవచ్చును. మునిసిపాలిటీలకు కూడా ఇప్పుడు అతను executive officer గా వారి resolutions యేవైనా execute చేయకపోతే, functions చేయకపోతే చర్యతీసుకోవచ్చు.

They have naturally a grievance and a right to complain. Dual subordination can never work and it is not the spirit of the Act.

SRI P. SUNDARAYYA:—నేను మంత్రిగారియొక్క వాదనతో అంగీకరించలేదు. ఎందుకు అన్నట్లయితే dual subordinate, triple subordinate, quadruple subordinate అనేది యే సమస్యలేదని ఇదివరకు మునిసిపాలిటీ యాక్టులో కూడా. పనులుచేసేదానికోసము without the sanction of the council and the state government అని రెండు చెప్పినప్పుడు ఇద్దరూ sanction అని చెప్పి అక్కడకూడా double control అనేది వున్నది. Dual subordinate అనేది difficult కానేకాదు. ఇక్కడ principle insist

చేస్తున్నాను. మనము Provincialise చేయడము మునిసిపాలిటీలకు హానిమీద ఏమీహక్కు వుండదనేది కాకుండా......

G. JAGANNADHA RAJU :— Point of order, Sir. ఇప్పుడు మొట్టమొదట సవరణ 2, 3, 4, 5 క్లాజులు అనేది ఒకటి, అందులో 2, 3, 5 deletion కు ఒప్పుకుంటే, 4 వ క్లాజు retain చేయడానికి గవర్నమెంటు అంగీకరించింది. అందుచేత నాల్గవక్లాజు retain చేస్తున్నారు. కనుక ఎవరు అయినా amendment move చేసినట్లయితే ఇంకొక క్లాజును గురించి amendment move చేయవలసివస్తున్నది. మిగతా విషయములో 7 వ క్లాజు ఆఖరున proviso లో పెట్టడము అనేదానికి దీనికి సంబంధం లేదు. తరువాత వేరే వస్తుంది. 6, 7 క్లాజులను ఎట్లా అమెండు చేయడము అనేది అయిపోతుంది. ఈ 4 వ క్లాజుకు ప్రత్యేకంగా amendment చేయదలచుకుంటే retain చేస్తున్నారు గనుక నాలుగవ ఆర్డరులో వుంటుందితప్ప similar గా proviso క్రింద మేను యేదో amendment move చేస్తాము అనుకొనేది శాస్త్రవిరుద్ధం అని మనవి చేస్తున్నాను. చేయదలచుకుంటే ఈ క్లాజు 4 లోనే amendment యేదైనా...

Mr. SPEAKER :—క్లాజు 4 అని కాదండి, ఇక్కడ rules కు విరుద్ధము అని చూడాలి. I have to consider with the rules.

SRI G. JAGANNADHA RAJU :—Rules consider చేసినప్పుడు వేరే రావలసి వస్తుందితప్ప.

MR. SPEAKER :—I am now considering the question whether it is admissible under the rules or not. I am not bothered about the inconsistencies it may lead to and all that. Whether it is admissible under the rules or not is the point for me. Rule 41 I was reading to Mr. Sundarayya saying that an amendment or a questionmust not be inconsistent with any previous decision on the same question given at any stage of the Bill or the motion. We have now got to examine and see whether on this question we have already given any decision by incorporating a Section there or allowing a Section to be retained there.

P. SUNDARAYYA :—మీ ముందువున్న సవరణ యేమిటంటే 2 వ క్లాజు, 2 వ సబ్ క్లాజు 15 వ లైనులో చేర్చమన్నాను. ఇప్పుడు వారుచేసిన

Sri P. Sundarayya] [23rd September 1955

point of order 2, 3, 4, 5 ఇక్కడ sub clause 4 omit చేశారని కాబట్టి ఎక్కడ సవరణపెట్టాలని మేము అక్కడ సవరణపెట్టదలచుకోలేదు. ఎందుకు అన్నట్లయితే వాళ్లకు మెజారిటీ వున్నది కాబట్టి 2,3,4 ఎట్లాగో వారు తీసివేస్తారు కాబట్టి అది తీసివేసిన బిల్లు యే రకంగా వుంటుందో చూచుకొని బిల్లు మొత్తానికి ఒక general provision ఆఖరున తగిలించాలనిచెప్పి మేము ప్రయత్నము చేస్తున్నాము. ఇప్పుడు 2, 3, 5 తీసివేసి 4 మాత్రము వుంచి వీళ్లు సవరణ పెట్టడానికి వీలులేకుండా చేయాలని శాసనసభ మధ్యతెచ్చేదానికి సాధ్యములేదు. ఇప్పుడు 4 ఉన్నప్పటికికూడా మేముపెట్టిన సవరణ యేమిటంటే sub clause 2, sub clause 2 ఆఖరున యేమైనా provision పెట్టేదానికి వీలుంటే ఆ provision ఈ బిల్లుకు విరుద్ధముకాదు. ఉన్నదా లేదా అని చూడాలి. తప్పితే ఇంకొకటే కాదు. మాయొక్క ప్రొవైజో ఇక్కడ సక్రమంగానే వున్నది.

'Provided the Commissioners are made subordinate to the Municipal Council concerned' అని ఉండాలి.

MR. SPEAKER:—So we shall come to it after we dispose of sub-sections (6) and (7). Mr. Ramakrishna Raju may enlighten us on this matter. Whether under the rules an amendment can be moved or not. Now whether it is good or bad, let us not go into the merits of it. Now they want to add it as a proviso after (c), saying that he shall also be a subordinate to the Municipal Council also. If it is admissible under the rules, I will put it to the House.

SRI R. B. RAMAKRISHNA RAJU : It is a discretion in you, Sir. If you think that a man can be a subordinate to two bodies.. ......

MR. SPEAKER : That is a matter for the House to decide.

SRI R. B. RAMAKRISHNA RAJU : Suppose the House agrees. How is the man to function ? As Mr. Sundarayya says, if they are going to define that 'subordination to the Council' means, that is a different matter. He is an officer of the Government. He is subject to the control of the Government. But you want to put some further control in the Council also. You must define what kind of control

you want to give to the Council and whether this control conflicts with the control of the Government or not that is a matter which must be gone into. But without specifying what kind of control the Council should have, you simply say that he must be a subordinate to the Council. That amounts to saying that the man is made subordinate to two bodies.

MR. SPEAKER: You are now discussing the merits of the amendment.

SRI R. B. RAMAKRISHNA RAJU: You must go into the merits of the amendment and decide whether the amendment is allowable or not.

MR. SPEAKER: Then I will pose a question by way of answer to you. Was he not a subordinate to two agencies before ?

SRI R. B. RAMAKRISHNA RAJU: I do not know much about it. I have not much to do with Municipal Council. I cannot say what the position was. But now when he is provincialised, he becomes a regular servant of the Government. It is a matter for you to decide Sir. If you think the amendment is in order, you may put it. But I should think it is a matter for discretion vested in you to decide whether the amendment is inconsistent with the previous decision.

MR. SPEAKER: That discretion should not be arbitrarily used. Now I will put it last now we will take sub-clause (2) of 2. For sub-sections (6). (7) and (8), the following sub-sections shall be substituted. The Hon. Minister for Local Administration will please see that there cannot be sub-sections (6) and (7). They will be sub-sections (3) and (4). They have to be renumbered. Now (2), (3) and (5) are gone. They will now become sub-sections (3) and (4). Sub-section (3) which we have retained will be Section (4). Section (4) which we have retained will be (2). It is only a consequential verbal amendment and these two will be (3) and (4). So I put both of them together. You want me to put the

proviso first ? I will put these two sub-sections (6) and (7) and then your proviso.

SRI P. SUNDARAYYA : The proviso is not limited to (6) and (7) alone. In fact, sub-clause (2) replacing (6), (7) and (8) is coming up. It is a limiting proviso for Section 12-C.

MR. SPEAKER : I may tell Mr. Sundarayya that the constitution of these Municipal Commissioners as Government servants is only under this clause and there are various sub-clauses. The proviso is at the appropriate place.

Now the question is :

"that sub-sections (6), (7) and (8) of the original Act be deleted and (6) and (7) of the present Bill be substituted."

The motion was carried.

MR. SPEAKER : Now I will put the amendment of Sri Venkateswarlu to the vote of the House.

The question is :

"Provided the Commissioners are made subordinate to the Municipal Councils."

The motion was declared lost.

Sri P. Sundarayya demanded a poll. Then the House divided thus :

Ayes.

1. Sri K. V. S. Padmanabha Raju.
2. Sri A. Yeruku Naidu.
3. Sri M. Satyanarayana Raju.
4. Sri Vavilala Gopalakrishnayya.
5. Sri B. Sankarayya.
6. Sri V. Visweswara Rao.
7. Sri P. Satyanarayana.
8. Sri G. Busanna.
9. Sri S. Seetharamayya.
10. Sri Mahammad Tahseel.

11. Sri G. Ramunaidu.
12. Sri P. Sundarayya.
13. Sri Pillalamarri Venkateswarlu.
14. Sri S. Vemayya.
15. Sri A. Venkatrama Raju.

Noes.

1. Hon. Sri K. Chandramouli.
2. Srimathi Ammana Raja.
3. Srimathi B. Rukmini Devi.
4. Sri M. R. Appa Rao.
5. Sri Ayyapu Reddi.
6. Sri G. Bapaiah.
7. Sri Y. Channaiah.
8. Sri P. Bapayya.
9. Sri A. Bhagavantha Rao.
10. Hon. Sri A. B. Nageswara Rao.
11. Sri S. Brahmayya.
12. Sri J. Chandramouli.
13. Sri N. Chenchurama Naidu.
14. Sri N. P. Chengalraya Naidu.
15. Sri Chitambara Reddi.
16. Sri N. Govindarajulu.
17. Sri Gadiraju Jagannadharaju.
18. Sri T. Jalayya.
19. Sri A. Kaleswara Rao.
20. Sri P. Kodandaramayya.
21. Sri Pragada Kotayya.
22. Sri L. Lakshmana Dass.
23. Sri Ch. S. R. V. P. Murty Raju.
24. Sri S. Narayanappa.
25. Sri P. Rajagopal Naidu.
26. Sri B. Rajayya.
27. Sri Rajaram.
28. Sri T. Ramachandra Reddi.
29. Sri P. Ramacharlu.

30. Sri Kottapalli Punnayya.
31. Sri M. Ramayya.
32. Sri N. Ramulu.
33. Sri P. Rangareddi.
34. Sri M. Rangayya.
35. Sri K. Santhappa.
36. Sri Chowdari Satyanarayana.
37. Sri A. Satyanarayanamurti.
38. Sri Raja Sagi Suryanarayana Raju.
39. Sri B. Subbarao.
40. Sri A. C. Subba Reddi.
41. Sri Sheik Mowla Saheb.
42. Sri Challa Subbarayudu.
43. Sri C. P. Thimma Reddi.
44. Sri T. Veeraraghavulu.
45. Sri K. Venkataramanayya.
46. Sri D. Venkataramana Reddi.
47. Sri G. Venkata Reddi.
48. Sri K. Venkataratnam.
49. Sri A. Lakshmunaidu.
50. Sri V. Kodandarami Reddi.
51. Sri B. Venkata Sivayya.
52. Sri Vijaya Bhaskara Reddi.
53. Sri R. B. Ramakrishna Raju.
54. Sri P. Narasimhapparao.
55. Sri P. Suryanarayana.
56. Sri S. Ranganatha Mudaliar.
57. Sri B. Rama Reddi.

Ayes 15 : *Noes* 57

THE MOTION WAS LOST.

MR. SPEAKER : Now I put the short-title (Clause I) to the vote of the House.

The question is :

"That the Short-title (Clause I) do stand part of the Bill."

The motion was carried.

MR. SPEAKER : Now I put the Preamble to the vote of the House.

The question is :

"that the Preamble do stand part of the Bill."

The motion was carried

THE HON. SRI A. B. NAGESWARA RAO : I move, Sir, that 'The Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955' be passed into Law.

MR. SPEAKER : Motion moved :

'That the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955' be passed into Law.

SRI A. C. SUBBA REDDI : Mr. Speaker, Sir, to be more definite about the clause relating to the removal of the Commissioner, if the Hon. Minister agrees to insert the word 'transfer' in place of 'remove', that will be more definite. After all, the word 'removal' might be interpreted in any way later on. If it is 'transfer' it is a more appropriate word there. It is better if it is there. Even in the Third Reading, if you all agree you can............

MR. SPEAKER : No amendment at this stage. We are now at the third reading. The Government will take note of what you have observed.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఇది amendment కానే కాదు. ఉద్యోగంలోనుంచి ఊడదీయడం అంటే మార్పు కాదు. అది చిన్న విషయం కాదు. Municipal Council 2/3 majority గాని pass చేస్తే ఉద్యోగములో నుండి transfer చెయ్యవచ్చును అనేది అమెండుమెంటు కాదా? సభ్యులు కావాలె నంటే వేరే బిల్లు తీసుకొనిరావచ్చును. 3rd reading లో ఈ విషయం తీసుకు రావడానికి వీలులేదు అని చెబుతున్నాను.

MR. SPEAKER : The question is :

"That the Madras District Municipalities (Andhra Amendment) Bill, 1955 be passed into law".

The motion was carried and the Bill was passed into law.

(2) THE MADRAS DISTRICT MUNICIPALITIES (ANDHRA SECOND AMENDMENT) BILL, 1955.

THE HON. SRI A. B. NAGESWARA RAO : Mr. Speaker, Sir, I beg leave of the House to move

"That the Madras District Municipalities (Andhra Second Amendment) Bill, 1955 be taken into consideration"

మామూలుగా మునిసిపలు ఎలెక్షన్లు October 31 లోపుగ కావడం నవంబరు ఒకటవ తేదీకి కొత్త Councils అమలులోనికి రావడమువుంది. కాని కొన్ని సంవత్సరాలుగా అసెంబ్లీ వోటర్లలిస్టే దానికి వోటర్లలిస్టుగా ఉంటూ ఉంటేది. ఎలెక్షను కమిషను ఆజ్ఞానుసారముగా ఇవి నార్మలుగా అయితే సెప్టెంబరు 30కి intensiveగా అయితే October 15 కు తయారు అవుతాయి. ఈ వోటర్ల లిస్టులు వచ్చినతరువాత ఎలెక్షన్లు పెట్టడం సవ్యం అన్న అభిప్రాయముతో వాయిదా వెయ్యడం జరిగింది. నవంబరు ఒకటికి కౌన్సిళ్లు ఏర్పాటు కావలెనంటె ఆగస్టు సెప్టెంబరులలో ఎన్నికలు జరుగవలెను. ఆగస్టు సెప్టెంబరుకు వోటర్ల లిస్టు తయారు కాలేదు. కాబట్టి ఎన్నికలు జరపడానికి వీలు కాలేదు. January ఒకటికి కొత్తకౌన్సిళ్లు ఏర్పాటు కావలెనని సవరణలో ఉన్నది.

తరువాత amendments కూడా చాలా వున్నవి. చాలా కౌన్సిల్సు వార్డులు Redistribution కావలెను అన్నాయి. ఒక వార్డులో 300 వోటర్సు ఇంకో వార్డులో 500 లు ఉన్నారు. సవరణచెయ్యవలసి ఉంది కాబట్టి దయచేసి మూడు నెలలు extend చెయ్యడానికి పర్మిషను ఇవ్వవలెనని కోరుచున్నాను. ఈ కారణంవల్ల మూడు నెలల time అదనముగా అడిగింది ప్రభుత్వం. గాని ఏ పరిస్థితులలో అయినా Electoral Rolls తయారు కాకపోయినా, బందోబస్తు ఇబ్బందులవల్లగాని exigencies వల్లగాని అనుకొన్న ప్రకారం మూడునెలలు ఇటుగాని అటుగాని ఎన్నికలు జరపడానికి provision Madras District Boards Act లోనే వున్నది. పంచాయితీ ఆక్టులోకూడా మూడునెలల కాలపరిమితి ఇవ్వాలని దానిలో వ్రాసివుంది. ఒకవేళ date fix చేస్తే ఆ date కు యే ప్రమాదంవల్లగాని, ఏ అవాంతరంవల్ల గాని ఎన్నికలు జరపడానికి సావకాశం వుండకపోవచ్చును. ఈ మూడునెలలలోనే సరి అయిన కారణాలు చూపించి నోటిఫైచేస్తాము. కాన ప్రభుత్వానికి సావకాశము ఇవ్వవలెనని కోరుచున్నాను.

[23rd September 1955

MR. SPEAKER : Motion moved :

"That leave be granted to introduce the Madras District Municipalities Act (Andhra Amendment) Bill, 1955 and the Bill be taken into consideration."

There is a motion from Mr. Vemayya by way of a dilatory motion to refer it for circulation.

SRI S. VEMAYYA : I am not moving my amendment.

MR. SPEAKER : There is another amendment in the name of Sri Vavilala Gopalakrishnayya that the Bill be referred to a Select Committee.

SRI VAVILALA GOPALAKRISHNAYYA : Sri, I move :

"That the Bill be referred to a Select Committee."

ఆర్డినరీ ఆక్టులు అయితే అంత బాధలేదు. కాని మునిసిపలు ఎలెక్షన్లు టైము ప్రకారము జరుగవలెను. మొదట ప్రభుత్వం మూడునెలలు extend చేశారు. పోనీ మూడునెలలు అనుకుంటే తరువాత 6 నెలల extend చెయ్యవలెనని అదనపు వ్యవహారంవచ్చింది. దాని స్వభావం ప్రజలకు చెప్పవలసిన అవసరంవుంది. elections జరపడం విషయములో ఇది న్యాయమైన విధానము. ఆదివంకు వున్న పద్ధతి మార్చడానికి ఆలోచిస్తున్నారు. మొట్టమొదట విదేశ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వోటింగు అంతా ballot system లో జరుగుతూవుండేది. దానివల్ల ప్రయోజనములేదు. ఇదితప్పు. పేరువద్ద (X) గుర్తుపెట్టడంలో ప్రజానీకం ముందుకు రావడానికి అవకాశంలేదు. దానిని మార్చవలెను.

MR. SPEAKER : I would like to tell for the information of Mr. Gopalakrishnayya that his amendment about the method of voting is not now before the House. I have not yet admitted it. Now we are at the main motion that the Bill be taken into consideration. We are dealing with the subject of elections and ballot paper.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—ఈ బిల్లును Select Committeeకి పంపవలెను. ఎంతో అవసరంవుందని నేను మనవిచేస్తున్నాను. కారణములు యేమిటో, substantialగా చూపించవలసిన అవసరంవుంది. కాబట్టి

Sri Vavilala Gopalakrishnayya] [23rd September 1955

ప్రధానమైన మార్పుతీసుకొని రావడానికి ప్రభుత్వం ఉద్దేశించింది. ఇవి మనసులో ఉంచుకొని సెలక్టుకమిటీ పనిచెయ్యవలెను అనేది నేను చెప్ప తలచుకున్నాను.

Mr. SPEAKER : Where is the need to refer to balloting and all that?

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—బిల్లు తీసుకొని వచ్చింది ఎలెక్షన్స్‌ను postpone చెయ్యడానికి. కానిపాతపద్ధతి కాకుండా ఇంకా కొత్త పద్ధతిలో తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. వివరములుగురించిచర్చ జరపడానికి అవకాశములు ఇవ్వడానికి సెలక్టు కమిటీ వేసినప్పుడు బిల్లులో అదనపు క్లాజులు తీసుకొని వస్తారేమో చూడాలి. Select committee stage లో అవకాశము వుంది దానిలో main point postponement చెయ్యడము. Preamble కు గాని, Act అమలు చెయ్యడానికిగాని వ్యతిరేకముకాదు.

Mr. SPEAKER : Is it your point that it should be remitted to a Select Committee so that the whole thing may be overhauled. We have got specific amendments here before the House. Even if it goes to a Select Committee, the Select Committee has got to consider those amendments. It cannot make a roaming enquiry into the whole Act and if it does and brings in a fresh Bill, it will have to be published and all that. You know that.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—గుర్తు పెట్టే పద్ధతి బాగుండదని 1935 శాసనం సందర్భంలో వచ్చిన లోథియన్ కమిటీ చెప్పింది. వారు సమగ్రంగా విచారించారు. విచారించి, అనేక దేశాలలోని పరిణామాలన్నీ చూచి ఇది మంచి పద్ధతి కాదు. ఈ బాలటు కాగితం మీద గుర్తుపెట్టే పద్ధతి తీసెయ్యాలని చెప్పారు. ఆ తరువాత 1935 Act ప్రకారం జరిగినటువంటి elections అన్నీ కూడా రంగుపెట్టెల పద్ధతిలో నడచిన తరువాత ఇది బాగాలేదు. Colour blindness ఉన్న వాళ్ళకు కష్టంగా యుంటుంది. దాన్ని మార్చడం అవసరమని చెప్పారు. 1950 లో వచ్చిన Constitution ప్రకారం ఎన్నికలు జరిగినప్పుడు adult franchise తీసుకురావడం adult franchise తో పాటుగా election గుర్తులుగల పెట్టెలపద్ధతులు చీకటిలో ఐనా వెలుతురులో ఐనా కనబడే లాగున నల్లసిరాతో symbol గుర్తుపెట్టి election జరపాలని నిర్ణయించి

ఎన్నికలు జరిపారు. ఇప్పుడు ఆ పద్ధతి మళ్లీ చేయాలనే, ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది కనుక అది సరియైనది కాదని చెప్పక తప్పదు. ఆ పద్ధతి ఇదివఱకటికంటె ఎన్నికలలో జయప్రదంగా సాగిందనేది ప్రతివాళ్ళూ ఒప్పుకుంటున్నారు. Constitution ప్రకారం secrecy of బ్యాలట్ maintain చేయబడ్డది. అదే దీంట్లో కూడా అమలు జరిపారు. చంద్రమౌళిగారు స్థానిక పరిపాలనా మంత్రిగా పంచాయితీ బోర్డు Act తీసుకువచ్చినప్పుడు adult franchise ప్రకారం ఎన్నికలు జరపాలని నిర్ణయించావని చెప్పారు. మళ్ళీ దాంట్లో కూడా చేతులెత్తే పద్ధతి వచ్చేటప్పటికి అది పనికిరాదు, అది మార్చేసి అన్ని పంచాయితీలలో కూడా ballot పద్ధతే ఏర్పరుస్తాం అని చెప్పడం జరిగింది. ఈ elections postpone చేయవద్దనీ, ఇది పూర్వపు పద్ధతినే జరగాలనీ చెబుతున్నాం. మూడు సంవత్సరాలైపోయింది, వెంటనే జరుపుతామన్నారు. Chamber of Municipal Chairman వారు 5 సంవత్సరాలవఱకూ పొడిగించాలని చెప్పారు. అది మేము అంగీకరించడంలేదు. మూడు సంవత్సరాలకే నడుపుతామని చెప్పారు. Elections కి postings చేస్తున్నామన్నారు. 1955 వ సంవత్సరంలో elections అన్నీ పూర్తి అవుతాయి, అందుకు నేను హామీ ఇస్తున్నానని స్థానిక స్వపరిపాలనా మంత్రిగారు ఈశాసన సభలో చెప్పారు. ఆవిధంగా జరుగుతా యనుకున్నాం. అది కాస్తా ఇప్పుడు మళ్ళీ postpone చేసి ఆరు నెలలువరకూ పెట్టడానికి అవకాశం ఇచ్చే పరిస్థితి తీసుకువస్తున్నారు. కనుక ఇది సమగ్రంగా విచారించడానికి Select Committee వేసి ఆలోచిస్తే, ప్రజాభిప్రాయంకూడా సమీకరిస్తే ఈ రెండింటినీ సమగ్రంగా సరిచెయ్యడానికి వీలవుతుంది కనుక అది సెలెక్టు కమిటీకి పంపించాలనే అభిప్రాయంతో నేను ఇది move చేస్తున్నాను.

MR. SPEAKER : You have no seconder. Under the rules for want of a seconder, it falls through.

SRI P. SUNDARAYYA : I am seconding it.

MR. SPEAKER : The motion before the House is :

"That the Bill be referred to a Select Committee."

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా! ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి కారణం ఓటర్లలిస్టు తయారుకాలేదని మంత్రిగారు సెలవిస్తున్నారు. నిన్న లేదు మొన్ననే general elections ఐనాయి, ఆ list లన్నీ ఉన్నాయి.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఓటర్ల list లేదని చెప్పలేదండి. ఓటర్ల list లు కొత్తగా తయారవుతున్నాయి. దాని ప్రకారం చెయ్యడం మంచిది న్యాయం, అని చెప్పాను.

SRI P. NARASIMHAPPA RAO: —నా మనవి ఏమిటంటే పొడిగించడానికి మీకు ఉద్దేశ్యంవుంటే చాలా మ్యునిసిపాలిటీలు 5 సంవత్సరాలు కోరాయి, ఆ ప్రకారంగా మీరు 5 సంవత్సరాలు పెట్టండి. లేదా వెంటనే general elections పెట్టండి. ఈ బిల్లుమీద discuss చేయడానికి అవకాశం లేకుండా మీ పార్టీకి మెజారిటీ ఉందిగదా అని బిల్లులన్నీ గబా గబా పెట్టేస్తున్నారు. General elections ఇప్పుడు పెట్టేస్తే పెట్టేయ్యండి లేదా చాలా మ్యునిసిపాలిటీలు కోరాయి కనుక 5 సంవత్సరాలు వాయిదా వెయ్యండి. పంచాయితీ బిల్లు ఒకటి పెట్టబోతున్నారు. District Boards కాలపరిమితి మీ ఇష్టంవచ్చినట్లు పొడిగించేస్తున్నారు. Extension మటుకు కూడదు. లేదంటే ఒక కమిటీకి వేయవలసినదని నేను కోరుతున్నాను.

SRI P. SURYANARAYANA :—అధ్యక్షా! గౌరవనీయులైన మంత్రిగారు electoral rolls తయారు కాలేదు. ఇంకా కొన్ని హెచ్చు తగ్గులు ఉన్నాయని చెబుతున్నారు. నేను మ్యునిసిపల్ Councillor గా చాలా కాలంబట్టి పనిచేస్తున్నాను. మా మ్యునిసిపాలిటీ చాలా వెనుకపడియున్నది దానిలోకూడా electoral rolls తయారైనాయి. అన్ని వార్డులూ సమానంగా పంపకం జరిగాయి. తతిమ్మా మ్యునిసిపాలిటీలలోకూడా అల్లా జరిగిందని నేను చెబుతున్నాను. కాని మంత్రిగారు ఏ సలహానుబట్టో ఎందునుబట్టో గత దఫా 3 మాసాలు extension కోరారు. జనవరి 1st కు కొత్త Councils వస్తాయని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ 6 మాసాలనిఅంటూ పొడిగిస్తున్నారు. అదిన్యాయంకాదనీ మళ్ళీ ఆలోచించి డిసెంబరు నాటికైనా elections తెప్పించమని వారికి మనవిచేస్తున్నాను. వారు మంత్రిగారైనందువల్ల వారి ఇష్టంవచ్చినట్లు వదిలించడం సరికాదని, ఇది న్యాయంగా, ధర్మంగా చేయవలసినదని మనవిచేస్తున్నాను.

SRI RAJA SAGI SURYANARAYANA RAJU :—మంత్రిగారు మూడు మాసాలంటే వారు ఆరు మాసాలంటున్నారు. మాకు అగమ్యగోచరంగా వుంది. అది ఏమిటో సెలవివ్వాలి.

SRI P. SURYANARAYANA :—గత దఫా మూడు మాసాలని చెప్పారు. ఇప్పుడు మళ్లీ మూడుమాసాలనీ మొత్తం ఆరుమాసాలని తేలుస్తున్నారు.

మంత్రిగారంటే ధర్మకర్త, న్యాయమూర్తి న్యాయం ఇచ్చేవారు కనుక వారు న్యాయంగా పరిశీలించకుండా వా రిష్టంవచ్చినట్లు తీసుకువెళ్ళిపోతూంటే దానికి అడిగే వా రెవరున్నారు ? కంచే చేనుమేస్తే మరిదాన్ని అడిగే వా రెవరు కాబట్టి మంత్రిగారిని మళ్ళీ డిసెంబరునాటికైనా elections తెప్పించమని అది న్యాయమనీ మనివి చేస్తున్నాను.

SRI V. VISWESWARA RAO :— అధ్యక్షా ! మంత్రిగారు చాలా simple గా ఓటర్ల లిస్టు తయారుకాలేదు కాబట్టి నవంబరులో జరగవలసిన ఎన్నికలు జనవరికి వాయిదా వేస్తున్నాం అని చెప్పేసి మొత్తం మూడుమాసాలని చెప్పారు. అసలు ఈ మంత్రివర్గానికి వాయిదాలు వేయడం మంచినీళ్ళ ప్రాయంగా వుంది. ఈ మ్యునిసిపల్ elections అన్నీ వాయిదా వెయ్యాలని జిల్లాబోర్డు ఎన్నికలుకూడా వాయిదా వెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించుకుందని ఈ రోజు పత్రికలలో కూడా పడడం జరిగింది. అసలు ఈ ప్రభుత్వం Local Boards అన్ని elections లేకుండా వాయిదాలువేస్తూనే కాలం గడపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిసారీ time అయిపోయినప్పుడల్లా వాయిదావేయడం జరుగుతోంది. ఓటర్ల list తయారు కాలేదంటున్నారు. చాలా పంచాయితీ బోర్డులలో చాలా మునిసిపాలిటీలలో ఓటర్ల list లు తయారైనాయి. ఎక్కడో intensive area లని ఉంటేటటువంటి ప్రాంతాలు కొద్దిమాత్రమే ఉంటాయి. Normal revision అంతా సెప్టెంబరు 30 నాటికి ఐపోతుందని మంత్రిగారు మధ్యలో చెప్పారు. మంచిదే. ఈ విధంగా ఐతే దాన్ని ఒక నెలలోనే పూర్తిచేసి elections పెట్టడానికి ప్రయత్నంచేయవచ్చును. కాని లోగడకూడా శాసనసభలో ప్రశ్నల సందర్భంలో చెబుతూ వాయిదా వెయ్యడానికి సిద్ధంగాలేమన్నారు. కొన్ని మ్యునిసిపాలిటీలు Chamber of Municipalities కు 5 సంవత్సరాలు కాలపరిమితి చెయ్యాలన్నీకోరారు. కొన్ని Municipalities కు 3 సంవత్సరాలుచేయమని కోరారు. మేము ఈ సంవత్సరాంతంలో జరుపుతామని హామీ ఇచ్చాము. కాని మంత్రిగారు ప్రశ్నల సందర్భంలో ఇచ్చిన హామీని కాపాడుకోవటానికి పూనుకోలేదు. రాజాసాగి సూర్యనారాయణ రాజుగారు మూడు మాసా లంటారు, 6 మాసా లంటారు అంతా అగమ్యగోచరంగా ఉందంటున్నారు. 3 మాసాలని బిల్లులో కోరారు. 3 మాసాలు అటుగాని ఇటుగాని అనికూడా ఒక సవరణ పెడుతూయున్నారు. ఆ విధంగా ఏదో ఒక పేరుతో వాయిదా వెయ్యడానికి పూనుకుంటున్నారుగాని వెంటనే జరపాలని వారి ఉద్దేశ్యంకాదు. అంతేకాదు గతసారి ఎన్నికలకు ఓటరు list లు తయారయినాయి. మనప్రభుత్వానికి వాయిదా వేయకుండా ఎన్నికలు జరపడం సాధ్యం

Sri V. Visweswara Rao] [23rd September 1955

కాదా అని సందేహించవలసిన అవసరం ఏర్పడుతోంది. ఇది సాంప్రదాయం అని కూడా చెబుతున్నారు. ఎన్నికలలో స్వేచ్ఛ అనేది ఆ నాటి కానాడు పోతోంది. మొట్టమొదట ఎన్నికలు marking పద్ధతిలో జరిగినవి. ఇప్పుడు వయోజనులందరకూ ఓటు హక్కు వచ్చింది. వయోజనులందరకు ఓటు హక్కు ఇచ్చినతరువాత వెనుకటివలె కొద్దిమంది ఆస్తులున్న వారికి చదువుతున్న వారికి మాత్రమే కాకుండా వయోజనులందరకూ ఓటు హక్కు ఇచ్చినతరువాత వాళ్ళంతా polling station కు వెళ్ళి marking పద్ధతిలో ఓటు చెయ్యాల నేది ఎంత కష్టసాధ్యమో మీరే ఆలోచించండి. వ్రాయడం రానివాళ్లు మార్కు చెయ్యాలంటే ఎన్ని ఓట్లు మురిగిపోతాయో మీరే ఆలోచించండి. ఈ మధ్య Madras రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు, 6 లక్షలఓట్లు మురిగిపోయాయని ప్రకటించారు. మనరాష్ట్రంలో ఎన్ని ఓట్లు మురిగిపోతాయో మీరంతా ఆలోచించండి. దీన్నిగురించి అనేక సంవత్సరాలుగా ఆందోళనచేస్తూ వచ్చాము. ఓటర్లందరకూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కావాలని రంగుపెట్టెపద్ధతి తీసుకువచ్చారు కాని colour blindness ఉన్న వారికి కష్టం. దానినికూడా మార్చి ఎన్నికల చిహ్నాలను ఉపయోగంలో తీసుకొనివచ్చారు.

General election లో ఉపయోగపడింది. Assembly election లో వుపయోగపడింది. Municipal election లు అలా జరిగినవి. సరిఅయిన పద్ధతి అవి చాలామంచిపద్ధతి అని అనుకోవడం జరిగింది. గత శాసన సభ ఎన్నిక చూచితే ఎక్కడ కూడ మరిగిపోయిన ఓట్లు లేవని, ఎక్కడైనా ఉంటే ఏకొద్ది ఓట్లో తప్ప, అవికూడ తెలియక అమాయకపు ప్రజలు పెట్టెమీద పెట్టినవి తప్ప మురిగిపోయిన ఓట్లు అంటూ లేవు. అటువంటి సందర్భంలో ఈనాడు కొత్త పద్ధతి అంటూ పాత పద్ధతులను తీసికొనిరావడం చూస్తూఉంటే ఎలక్షను అనేది ప్రజాస్వామ్యముగాక తిరిగి పాత పద్ధతులలో, ఎప్పుడో విడిచిపెట్టబడిన పద్ధతులకు వెళ్ళిపోవలెనని చేసే ప్రయత్నం గాని, అంతకన్నా వేరేకాదు. ఈ రూపములో ప్రజలయొక్క స్వేచ్ఛను అంత అరికట్టివేసి చదువురాని వాండ్లందరిని అక్కడ ఉండే presiding ఆఫీసర్ల దయాదాక్షిణ్యానికి విడిచిపెట్టేసి ఆయన దగ్గరకు వెళ్ళి నేను ఫలానివాడికి వోటువేయబోతున్నాను. దీనిలో రహస్యం ఏమి ఉంది? Ballot Paper లో గుర్తు పెట్టలేరు. గుర్తుపెట్టే పద్ధతి అంటూ ఉన్నారు. అది పెట్టడం ఎలా సాధ్యం అవుతుందో నాకు అర్థం కావటంలేదు. ఈమధ్య మంత్రివర్గం ఇది అంతా మేము ప్రజా అభిప్రాయం సేకరించడానికి పూనుకొంటు ఉన్నాము, ఆరు వారములలో ప్రజా అభిప్రాయం అంతాకూడా పంపించాలని ప్రజా అభిప్రాయానికి విడిచిపెట్టామన్నారు. కాని ప్రజా అభిప్రాయం ఏమి అయింది? అనేక మునిసిపల్ కౌన్సిళ్లు ఏకగ్రీవంగా

తీర్మానాలుచేసి పంపించినాయి. కొన్ని Municipality లు majority తీర్మానాము చేసి పంపించినాయి. ఈ మార్కింగు పద్ధతి మంచిదికాదు. దానిని రద్దు చేయాలి. దీనిని ఉపసంహరించుకొనవలెనని అనేక మునిసిపాలిటీలు తీర్మానాలుచేసి పంపించినాయి. ప్రజా అభిప్రాయం ఆ రూపంలో వచ్చింది. కాని ఏమి జరిగింది. ఆరు వారములు కాకమునుపే ప్రజా అభిప్రాయం ఎట్లు వచ్చిందో కూడా, పత్రికలకు, ప్రజలకు తెలియపరచకుండానే ప్రభుత్వంవారు ఒక ఆర్డరు పంపించారు. ఏమని ? కొన్ని పెట్టెలు చేయించుకోడానికి మునిసిపాలిటీలకు అన్నిటికి కూడా Inspector-General of Local Boards సూచనను అనుసరించి తాకీదులు వ్రాసి పంపించారు. ప్రజా అభిప్రాయానికి విడిచిపెట్టిన మంత్రివర్గం ప్రజా అభిప్రాయంయొక్క ఫలితాన్ని తెలుసుకోనకుండానే ఇటువంటి ఆర్డరును పంపించారంటే ప్రజా అభిప్రాయాన్ని ఖాతరు చేయకుండా ప్రజా అభిప్రాయం అంటూ దాని చాటున ఇటువంటి ఆర్డరు పంపించారు అంటే అది సరియైన విధానం కాదని చెప్పవలసిన అవసరం ఉంది. ఇంతవరకు అసలు వోటర్ల లిస్టుమీద నెంబర్లు వేయడం సరికాదు అని దానివల్ల మంచి ఫలితాలు రావటంలేదని చెప్పి అనేక మంది వోటర్లు వోటుచేయడానికే రాకుండా పోవటంగాని, వచ్చినపుడు తాము స్వేచ్ఛగా ఓటుచేసే హక్కు పోతుంది అనుకునే ఈ రోజులలో ఓటర్లు ballot boxes దగ్గరకు వచ్చి presiding ఆఫీసరు వద్దకు వచ్చి నేను ఫలానా వ్యక్తికి వేస్తాను అంటూ అతను ఏవిధంగా వేయగలుగుతాడు? ఏవిధంగా తన ఓటు franchise స్వేచ్ఛగా అమలు చేసుకో కలుగుతాడ నేది ఆలోచించవలసియున్నది. ప్రొద్దున కాశేశ్వర రావుగారు చెప్పారు. పూర్వం చాలా ప్రజాస్వామ్యం ఉండేది. కాని క్రమేపి కమిషనర్లు అని వాండ్లకు అధిక పవర్సు ఇస్తూ మునిసపల్ కౌన్సిల్సును ఏ నాటికి ఆనాడు దిగ్బంధము చేయడం జరుగుతుంది. ఈనాడు తగ్గిందనికూడ చెప్పారు. అదేవిధంగా పూర్వము కొద్దిమందికి ఓట్ల హక్కు ఉండినపుడు ప్రజా స్వామ్యము ఉండేదేమోగాని, ఈనాడు వయోజన ఓటింగు హక్కు అందరు వుపయోగించుకొనే అవకాశం లేకుండా చేయటం జరుగుతుంది. ఇది సరియైన విధానం కాదని చెప్పవలసిన అవసరం వుంది. ఇదే రూపంలో తీసుకొంటే ఆ నాటికి ఈనాటికి మనము వెనుకకు పోవడం అనేది జరుగుతుంది గాని ఈనాడు Municipal ఎలక్షనులలో ఈ ఓటర్లలిస్టు సరిచేయడం అని చెప్పే పేరుతోను లిష్టులు తయారు కాలేదని ఎన్నికలు వాయిదా వేయడం సరియైనదికాదు. ఇది మనకు ప్రభుత్వానికి చాలా రోజులనుంచి తెలుసు. నవంబరునాటికి ఎన్నికలు జరుపవలెనని కాని ఈ సంవత్సరం సెప్టెంబరు 30 గాని అంతకుముందుగాని ఓటర్లలిస్టు తయారుచేయడానికి అవకాశంవుంది. ఇప్పు

Sri V. Visweswara Rao] [23rd September 1955

టికి మామూలుగ సామాన్యంగా జరిగేవోట్లకూడ ఓటర్లలిస్టు తయారు అయిపోయినవి. కొన్ని Municipalities మాకు wards విభజించవలెనంటె వాటికికూడ సమాధానం ఇచ్చారు. ఇప్పటికి అప్పుడేకూడ విభజన జరుగవలసిన అవసరంలేదని సమాధానంకూడ ఇచ్చారు. విభజన జరుగకుండా ఎన్నికలు జరుగవచ్చునని సమాధానం ఇస్తూ ఇపుడు అదికూడ జరుపవలెను కొబట్టి wards విభజనజరుగవలెను. కొబట్టి మేము వాయిదా వేస్తున్నామంటే, ఆనాడు చెప్పినదానికి, ఈ నాడు చెప్పేదానికి సమన్వయం కనపడడంలేదు. కొబట్టి వాయిదా వేయడానికి చేసిన సూచన గాని వేరుకాదు. మామూలుగ పంచాయితి, మునిసిపల్, District board elections కూడా వాయిదా వేయడం జరుగుతున్నది. బెజవాడ మునిసిపాలిటీ తీసుకోండి. ఇదిగో supersede "చేస్తున్నాము" "చేస్తున్నాము" అని చెప్పారు. నా మిత్రుడు సుందరయ్యగారు చెప్పినపుడు అర్థరుపడిందో, అర్థరు పడుతుందో, లేక బెజవాడవరకు వెళ్లిందో నాకు తెలియదు, అని సుందరయ్యగారు చెప్పారు. ఆ నాడు T. V. S. Chalapathi Rao గారు continue అయివుంటే తప్పకుండా supersede అయివుండేదే. ఇప్పుడు Chalapathi Rao గారు దిగిపొయ్యారు కొబట్టి, కాంగ్రెసు చేర్మను ఎన్నుకోబడ్డాడు కొబట్టి supersession కోసం కోరలేదు. ఆర్డరు పడటానికి సిద్ధంగావుంటే ఆపివేశాం అని బహిరంగసభలో చెప్పడం జరిగింది. కాంగ్రెసువారు చేర్మనుగా ఉంటేను, కాంగ్రెసు అధికారంలో ఉంటేను, supersede చేయకుండామానడం లేకపోతే supersede చేస్తుందా అని అడుగవలసిన అవసరం రాబోతుంది. ఈ రూపములో పరిపాలన సాగుతూవుంటే ఈ లోకల్ బోర్డులు ఎందుకు ? ఒక్కసారి తీసివేసి అన్నిటికి నామినేషను చేయండి. అన్నిటిని మీ వాండ్లను, మీ పార్టీ వాండ్లను నియమించివేసి, పరిపాలన సాగించండి సక్రమంగా పాలించవచ్చును. ఎందుకు waste of money ? పార్టీలకు money తగాదావుంది. బీదలు నానా ఇబ్బందులు పడడం జరుగుతుంది. Polling stationకు వెళ్లి ఓట్లు ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతుంది. Nomination పద్ధతి ప్రారంభిస్తే మంచిది. ఎన్నికల పేరుతో ఈ తతంగంచేయడం సరికాదు.

* SRI N. P. CHENGALRAYA NAIDU :—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లు ప్రతిపాదించేటప్పుడు దీనికి కారణాలుకూడ సెలవిచ్చారు. ముఖ్యంగా కొన్ని wards లో 7 వందలు, 8 వందలు ఓటర్లు వున్నారు. కొన్ని wards లో 5 వేలు, 6 వేలవరకుకూడ ఓటర్లువున్నారు, గనుక అన్ని వార్డులలోను ఓటర్లసంఖ్య సక్రమంగా ఉండేటట్లు ఏర్పాటుచేసేందుకే నేను వాయిదా కోరుతున్నాను అని వారు మనవిచేసినారు. ఇది న్యాయమైన కారణమే. అందువల్ల సభ్యులు ఎవరు

ఆక్షేపించవలసిన అవసరం లేదు. అని అనుకొంటున్నాను. ముఖ్యంగా wards విభజించేటప్పుడు, objections అన్నీ call for చేయాలి. మిగతా ప్రజలకందరికి తెలియజేయాలి. అందువల్ల, ఇదంతా కొంత time తీసుకొంటుందంటే దానికి ఆక్షేపించవలసిన పనిలేదు. అందువల్ల మంత్రిగారు కోరినట్లు జూలై మొదటి తేదీవరకే కాకుండా, న్యాయంగా ఈ Chamber of Municipal Councils కోరినట్లు ఇది అయిదు సంవత్సరములవరకు పొడిగిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా, ఇక్కడ శాసనసభలో వుండేవారే ప్రజాప్రతినిధు లనుకోవడం పొరబాటు. మునిసిపల్ Chairman కూడ ప్రజలచేత ఎన్నుకోబడినవారే. ఈ Chairman లో కూడ అన్నిపార్టీలకు సంబంధించినవారున్నారు. వారందరుకూడా ఏకగ్రీవంగా 5 సంవత్సరములవరకు పొడిగించవలెనని కోరినప్పుడు మనం, శాసన సభ్యులుగా ఉండేవారు ఆక్షేపించేది అంత బాగుండేదేమోనని మనవిచేస్తున్నాను. అసలు మంత్రిగారు 5 సంవత్సరములవరకుకూడ కోరలేదు. జూలై మొదటితేదివరకే కోరినారు. న్యాయంగా ఈ wards విభజించేటప్పుడు ప్రజల ఆక్షేపణలన్నీ కూడ మనం తెలుసుకోవలసి యుంటుంది. కనుక వారు న్యాయంగా ఈ విభజనచేయాలంటే జూలైవరకే వ్యవధి చాలదు. 1957 మార్చివరకైనా పొడిగించవలసిందని మనవి చేస్తున్నాను. అయితే శీఘ్రంగా ఎన్నికలు జరగాలని ప్రతిపక్షంవారు, అంటే నరసింహ అప్పారావువంటి వారుకారు, మిగతావారు, చెప్పినారు. ఎందుకు మరల అంత త్వరలో ఎన్నికలు జరగాలంటున్నారో తెలియడం లేదు. మొన్ననే ఎన్నికలు జరిగాయి. మన శక్తి అంతాకూడ రుజువుచేసుకొన్నాము. కాబట్టి, మరల ఎన్నికలకు ఎందుకు అంత అవసరపడవలసినది అర్థంకాకుండా ఉన్నది.

SRI V. VISWESWARA RAO :—మునిసిపల్ ఎలెక్షన్స్‌లో ఎన్నికయ్యేవారుకూడ ప్రజాప్రతినిధులే కాబట్టి వాయిదా వేయకుండా time ప్రకారం మూడు సంవత్సరాలలోపల ఎన్నికలు జరగాలని కోరడం జరుగుతున్నది. వారుకూడ ప్రజాప్రతినిధులే కాబట్టి వారికి వున్నటువంటి హక్కులన్నీ శాసనసభ్యులైన మనం అపహరించడం సరియైనది కాదని సభ్యులకు గుర్తుకు తెస్తున్నాను.

SRI N. P. CHANGALRAYA NAIDU:—ఇక్కడ మేము గెలిచినామనే విధంగా మొన్ననే ఎన్నికల జరిగాయి. పార్టీల బలాబలాలుకూడ తేలినాయి.

SRI PILLALAMARRI VENKATESWARLU :—మొన్న జరిగిన ఎన్నికలు మునిసిపల్ ఎన్నికలుకాదు, అసెంబ్లీ ఎన్నికలని గుర్తించవలసిందని కోరుతున్నాను.

SRI N. P. CHANGALRAYA NAIDU :—ఏ ఎన్నికలైనా, ఓటర్లు ఒక్కరే. అప్పుడు వోటుచేసినవాళ్ళే, ఇప్పుడు ఓటుచేస్తారు. గ్రామాలసంగతి కాదనుకోండి. మునిసిపాలిటీల సంగతి చెప్పుచున్నాను. కాబట్టి అప్పుడు ఓటర్లు వేరు. ఇప్పుడు వేరు అనుకోడం పొరబాటు. అందువల్ల కొన్నిరోజులు ఓర్చిన తరువాత మరల మనశక్తి చూసుకోవడం బాగుంటుంది. ఇంత అవసరంగా మనం ఎన్నికలకు పోవడం బాగులేదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఈ wards విభజనకు ఆక్షేపణలు కోరవలసియుంటుంది, వాటికి కొంత గడువిచ్చి, వాటిలో ఏవైన పొరబాట్లుంటే సర్దుకోవలసి యుంటుంది. కనుక దీనిని పొడిగించవలసిందని మనవి చేస్తున్నాను. ఈ మునిసిపాలిటీలలో, ఇప్పుడు ప్రజాప్రతినిధులే, అంటే Chairman, Councillors ఉంటున్నారు. గనుక కొంతకాలము పొడిగించినకూడ వీరే, ప్రజా ప్రతినిధులే ఈ పరిపాలనచేసుకొంటారు. కాబట్టి మనం అంత అవసరంగా ఎన్నికలు కోరడం భావ్యంకాదు. జిల్లాబోర్డులంటే, అక్కడ Special Officers ఉన్నారు. ప్రజాప్రతినిధులు లేరు కాబట్టి అటువంటి జిల్లాబోర్డులకు గడువు పొడుగించకూడదని చెప్పవచ్చుగాని ఇక్కడ ప్రజాప్రతినిధులే ఉన్నారు. గనుక పొడిగించకూడదని చెప్పడం భావ్యంకాదని మనవి చేస్తున్నాను.

*SRI L. LAKSHMANA DAS :—అధ్యక్షా, ఇప్పుడు మన మంత్రి వర్గము ఈ మునిసిపల్ కౌన్సిల్స్ ఎన్నికల గురించి కొంతకాలము కోరడం చాలా సమంజసమైనదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఇపుడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత, మళ్ళీ మునిసిపల్ ఎన్నికలకు పోవలెనంటె ఇప్పుడు wards లో ఉన్న అవకతవకలన్నీ సరిదిద్దవలసి యుంటుంది. కొన్ని చోట్ల 3 వందల జనాభా ఉంటే, కొన్ని చోట్ల 3 వేలు జనాభా ఉన్నట్లు తెలుస్తున్నది. అలాంటప్పుడు ఈ wards యొక్క విభజన సక్రమంగా చేయడం చాలా అవసరం. దానికి కొంత వ్యవధి కావలసియున్నది. అంతేకాకుండా, వీలయితే, ఈకొత్త మునిసిపల్ ఎన్నికలు కాకముందే, ఈ మునిసిపల్ చట్టాన్ని సవరించడంకూడా మంచిదని, సవరించ వలసిన అవసరమున్నదని నా ఉద్దేశము. ఇప్పుడు ఎన్నికల గురించి మాట్లాడుతూ, మనమిత్రుడు శ్రీవిశ్వేశ్వరరావు, ఎన్నికలంటె కాంగ్రెసువారు జడుస్తున్నట్లుచెప్పారు. కాని ఆవిషయం మొన్న ఎన్నికలలోనే రుజువైంది. కనుక మేము ఎన్నికలకు జడవవలసిన పనిలేదు. ఏనాడు కూడ ప్రజాస్వామ్యానికి కట్టుబడిన కాంగ్రెసు పక్షము ఎప్పటికిని ఎన్నికలకు గాని, ప్రజలయొక్క ఉద్దేశానికి గాని వ్యతిరేకంగా కోరడం జరగదు. Nominations చేసుకుంటె బాగుంటుందని వారే సెలవిచ్చారు,

బహుశా, వారికే ప్రభుత్వము ఉంటే ఆ ప్రకారం చేసుకునే వారేమోగాని ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు కట్టుబడిన కాంగ్రెస్ ఆవిధంగా చేయదు. అందుచేత అటువంటి ఉద్దేశాలు కాంగ్రెసుకు ఎప్పుడులేవని మిత్రులందరికి మనవిచేస్తున్నాను.

తరువాత ఈ మునిసిపల్ చట్టములో చాలా లోపాలున్నాయనే సంగతి మనకు తెలుసు. ఇది చాలా పురాతనములో తయారైంది. కనుక ఇప్పుడున్న 9 మాసాల వ్యవధిలో ఈ చట్టములో ఉన్న లోపాలను సవరించి ఈ చట్టాన్ని సక్రమంగా మార్చుకుంటె బాగుంటుంది. బహుశా, ఇదే ఉద్దేశంతోనే ఇప్పుడున్న Chairmen అంతా అయిదేళ్ళవరకు ఈ Councils పొడిగించవలసిందిగా కోరి ఉండవచ్చును గాని, వారి అధికారాలు అట్టే కట్టబెట్టుకోవాలనే వుద్దేశంతో కాదని నేను అనుకొంటున్నాను. అందుచేత ఈనాడు మునిసిపల్ కౌన్సిల్సుకు 6 మాసాలు, 9 మాసాలు హెచ్చుకాలము అడిగినంత మాత్రముననే ఎన్నికల గురించి కాంగ్రెసువారు జడుస్తున్నారని కమ్యూనిస్టులు ప్రచారం చేయవలసిన పని ఏమిలేదని వారికి మనవిచేస్తున్నాను. కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత మనం ఏర్పాటు చేసుకొంటున్న ఈ మునిసిపల్ కౌన్సిల్సుగాని, జిల్లా బోర్డులుగాని, పంచాయితీలుగాని, వీటికి సక్రమమైన శాసనాలు తయారుచేసి పెట్టుకోవడం మంచిదిగనుక వీలుంటే, మరికొంతకాలము పొడిగించి ఈ మునిసిపల్ చట్టమును సవరించుకొంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ప్రజలకుకూడా చాలా వుపయోగకరంగా వుంటుంది. కనుక దీనికి కావలసిన వ్యవధి ఇవ్వడానికి సభ్యులకెవరికికూడ ఆక్షేపణ వుండదని నమ్ముచున్నాను. ముఖ్యంగా గోపాలకృష్ణయ్యగారికి మనవిచేస్తున్నాను. మంత్రిగారు చాలామంచి వుద్దేశంతో ఈ కాలాన్ని కోరుతున్నందుకు, అటువంటి దానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా ఏకగ్రీవంగా అందరు దీనిని ఆమోదిస్తారని, ఆశిస్తున్నాను. అవసరముంటే 9 మాసాలేకాదు, సంవత్సరమైనా పొడిగించి, ఈలోపల మునిసిపల్ చట్టాన్నికూడ మార్చుకుంటె చాలా వుపయోగకరంగా వుంటుందని నేను వ్యక్తిగతంగా భావిస్తున్నాను. దీనికి కూడ మిత్రులు శ్రీ వెంకటేశ్వర్లు వీరందరు ఏలాటి ఆక్షేపణ తెలుపకుండా తోడ్పడుతారని, ఇప్పుడు మంత్రిగారు వెంటనే కోరిన కాలాన్ని అంగీకరిస్తారని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI T. JALAYYA :—అధ్యక్షా, రాష్ట్రములోని మునిసిపల్ ఎలెక్షన్సు యీ సంవత్సరము రాబోయే నవంబరులోపల జరపవలసిన దానికి గడువు మొట్ట మొదట మూడు మాసాలవరకు పెంచుదామని వుద్దేశించారు. ఇప్పుడు నీ కారణము

Sri T. Jalayya] [23rd September 1955

వల్లనో గాని ఆ గడువును తొమ్మిదిమాసాలవరకు పెంచటానికి వుద్దేశ్యము పెట్టుకొని మొదటి మూడు మాసాలకు అని ఒక Amending Bill ను పెట్టి యున్నారు. ఆ తరువాత యింకను ఆరు మాసాలు పొడిగించటానికి amendment notice యిచ్చారు. గనుక యీ తొమ్మిది మాసాలకు పొడిగించిపెట్టారు. దీనికి ముఖ్య కారణము యేమిటంటే ఒక్కొక్క మునిసిపాలటీలోను చూస్తే మునిసిపల్ వార్డులు అన్నీ ఒకే రీతిగా సమానంగాలేవు. కొన్ని మునిసిపాలటీలు చూస్తే ఒక్కొక్క దానిలో 20 వార్డులు 22 వార్డులు, యింకను 14 వార్డులు-యీ మాదిరిగా వార్డులు విభజించబడియున్నవి. ఈ వార్డులలో కొన్ని చోట్ల 800 వోటర్లు, కొన్ని చోట్ల ఆరు వేల వోటర్లు, యింకా కొన్నింటిలో 450, మరి కొన్నిచోట్ల 7,700 ఓటర్లు యీ విధమైన వ్యత్యాసాలలో వార్డులు వుంటున్నవి. చూడటానికి యీ వ్యత్యాసాలు ఏదో అక్రమంగా యీ విధమైన వార్డులను పెట్టి పోషించటానికి చేసిందికాదు. దీనికి కొన్ని కారణములు వున్నవి. కొన్ని కొన్ని వ్యాపార స్థలాలలో ఓటర్లు జాస్తిగావుండరు. అయితే విస్తీర్ణము యెక్కువగా వుంటుంది. ఇళ్లువున్న ప్రదేశాలలో ఓటర్లు ఎక్కువ, విస్తీర్ణము తక్కువగా వుంటున్నది. అందువల్ల యీ వ్యత్యాసాలు వుండటానికి కారణముగా వున్నది. అందువల్ల యీ వార్డుల ఏర్పాటును పైకిచూస్తే, ఏదో అక్రమంగా పెట్టినట్లు కనబడుతుంది కాని, వాస్తవానికి అది కారణము కాదు. న్యాయానికి యిది సవ్యముగాచేసినదే అంటున్నాను. అయితే ప్రజలదృష్టికి కొన్ని వార్డులలో ఎక్కువమంది ఓటర్లు, కొన్నింటిలో తక్కువమంది వుండడము కనబడుతుంది. సక్రమమార్గములో ఎలెక్షన్సు జరిపితే బాగుంటుంది. ఇది మంత్రివర్గము ఆలోచించవలసివుంటుంది. అయితే మంత్రి వర్గముయొక్క ఆలోచన బాగానేవున్నది కాని, ప్రభుత్వమువారు వుద్దేశించి నిర్ణయించినట్లు యీ తొమ్మిది మాసాలలోపల యీ వార్డులు అన్నీ సరియైన పరిస్థితిలోనికి తెస్తాము అని అనుకోవడము సాధ్యపడదు. అది పొరపాటు అభిప్రాయమని అంటున్నాను. నేను పది సంవత్సరములపాటు మునిసిపల్ చేర్మెనుగా వున్నాను. నా అనుభవమునుబట్టి యీ వార్డులు సరిచేసే విషయములో ఎన్నో చిక్కులు వుత్పన్నమవుతాయి. అందువల్ల ప్రభుత్వమువారు తలపెట్టిన యీ తొమ్మిదిమాసాల గడువుచాలదు. గనుక 1956 వ సంవత్సరము నవంబరు ఆఖరువరకు యీ గడువును పొడిగించి, యీ లోపల వార్డులను యావత్తు equalise చేసి elections జరిపించినట్లయితే బాగా వుంటుందని నా అభిప్రాయము. మంత్రిగారుకూడా ఒకప్పుడు రాజమండ్రికి చేర్మెనుగా వున్నారు గనుక వారి అనుభవములోగూడా యీ విషయము తెలిసివుండవచ్చును. గనుక మంత్రిగారు

Cabinet తీర్మానము ప్రకారము నిర్ణయించిన యీ తొమ్మిది మాసములగడువుకే అధికారము యిచ్చివున్నట్లయితే, మరల ఒక వాయిదా తీసుకొని 1957 సంవత్సరము నవంబరువరకు యీ గడువును పొడిగించేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. అంతేకాని ఒకవేళ తొందరపడి యీ తొమ్మిదిమాసాల గడువులోపల ఎలెక్షన్సు జరపటానికి యీ బిల్లు ప్యాసుచేసినట్లయితే, మరల గడువు పొడిగించటానికి యీ శాసనసభ ముందుకు గడువుపొడిగింపుకు రావలసివుంటుందని చెబుతున్నాను. ఇంకను యీ బిల్లులో కొన్నిలోపాలు వున్నవి. అవికూడా సవరించాలని అంటున్నాను. అందువల్ల మంత్రిగారు యీ గడువును రెండు సంవత్సరాలను పొడిగింపు చేయిస్తారని నేను నమ్ముతున్నాను. గోపాలకృష్ణయ్యగారు యీ బిల్లును select కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నారు. ఒకవేళ యీ బిల్లును select committee కి పంపించే టట్లయితే, అక్కడ కూర్చునేదికూడా మనమే గదా! ఇంతకంటె తెలివిగలవారు రాబోరు. అందువల్ల select committee అనేపేరుతో యీ బిల్లు రాకుండా ఏదోవిధంగా కాల యాపనచేసి, యిబ్బందుల పాలుచేయడమే కాని, యిక్కడ శాసనసభలోకన్న, యింతకంటె ఎక్కువ అక్కడ తెలివిగలపనిచేసేది యేమీ కనబడదు. కాబట్టి యీ బిల్లు విషయములో అన్నిసంగతులు పరిశీలించటానికి యిక్కడ శాసనసభలోనే దీనియొక్క మంచిచెడ్డలు పూర్తిగా చర్చించి, ఒక శుద్ధమైన యాక్టును తయారుచేసుకోవచ్చును. మంత్రిగారు ఆ విధంగా చేస్తారని నమ్ముతున్నాను. ఇంతకుముందు Madras District Municipalities Act 1920 వ సంవత్సరములో పుట్టింది. ఇది యిప్పటికి ఏ 25, 30 సార్లో amend అయింది. ఇంతవరకు యిది సర్వమైన యాక్టుగా కన్పించదు. ఆ యాక్టె మనము యిప్పుడు అనుసరించుచున్నాము. పోనీయండి. ఇంతవరకుచేసినమార్పులు చూస్తే ఒకదానికన్న ఒకటి భిన్నముగానే వుంటున్నది. ఈ యాక్టు యెట్లావున్నదో చేర్మనుచేసినవారు వారి అనుభవమునుబట్టి తెలుసుకోగలుగుతారు. కాబట్టి మంత్రిగారిని నేను ముఖ్యంగా కోరేది యేమిటంటే, వారుగూడా మునిసిపల్ చేర్మను చేశారు గనుక, దీనియొక్క కష్టసుఖాలు, మంచి చెడ్డలు అన్ని తెలిసేవుంటాయి. Municipal day to day administration లో యీ యాక్టువల్ల ఎంతబాధకరంగా వున్నదో వారికి తెలియకపోలేదు అనుకుంటున్నాను. గనుక యీ బిల్లువిషయములో మంచిచెడ్డలు అన్ని సంపూర్ణముగా చర్చించి ఒక సమగ్రమైన బిల్లును తయారుచేయించి, మునిసిపల్ administration సక్రమంగా నడిచేటట్టు ఒక యాక్టును ప్రవేశపెట్టి ప్యాసు చేయించవలసిందని కోరుతున్నాను. నేను చేర్మనుగా వున్నందువల్ల నాకు దాని కష్టసుఖాలు బాగా తెలుసును. నాగేశ్వరరావుగారుకూడా చేర్మనుగానే వుంటూ

వచ్చారు. వారుకూడా చాలా తెలివిగలవారే. Municipal administration లో అనుభవము గడించినవారు. అటువంటి తెలివిగలవారు యీ Local administrationకు మంత్రిగాగూడా వచ్చారు. గనుక యీయాక్టును తెలివిగలవారు తయారు చేయిస్తే ప్రజలు వారి తెలివితేటలను గురించి చెప్పుకొంటారు. తెలివిలేనివారు తయారుచేస్తే, చెప్పుకునేవారు ఉండరు. కొబట్టి యీ యాక్టును సరియైనదిగా తెచ్చినట్లయితే ప్రజలమన్ననలనుగూడా పొందగలరు. వీలుగావుంటే యీ నాడు యీ బిల్లుకు వాయిదా తీసుకొని మరల దీన్ని Cabinet లో రెండు సంవత్సరాల గడువు వచ్చేటట్లు ప్యాసుచేయించవలసిందిగా మంత్రిగారిని మరీ మరీ కోరుతున్నారు.

SRI PILLAMARRI VENKATESWARLU :—కొత్త ఆక్టు వచ్చి, కొత్తగా కవున్సిలు యేర్పడితే జాలయ్యగారికి ఏమైనా యిబ్బంది వుంటుందా?

SRI T. JALAYYA :—కొత్త ఆక్టువచ్చి, కొత్త కవున్సిలు ఏర్పడితే, నాకేమి యిబ్బంది లేదుకాని, యిప్పుడు కమ్యూనిస్టులకు వున్న నాలుగు అయిదు స్థానాలుగూడా వారు కోల్పోతారని నేను గట్టిగా చెప్పగలను. ఇప్పుడు వారికి వున్న స్థానాలు తప్పకుండా పోతాయని నాకు గట్టినమ్మకమువుంది. అంతకన్న వేరే యిబ్బంది యేమీ వుండదు.

(At this stage temporary Chairman Sri M. R. Appa Rao occupied the Chair.)

SRI A. KALESWARA RAO:—అధ్యక్షు మహాశయా, మిత్రులు అయిన పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు నన్ను న్యాయముగా మాట్లాడమని కోరుతున్నారు. నేను చాలా న్యాయముగా మాట్లాడబోతున్నాను. వారి కోరిక మీద నేను ప్రత్యేకంగా మాట్లాడుతున్నాను.

ఇప్పుడు ప్రభుత్వమువారు తెచ్చిన సవరణాలన్నింటిలోనూ ముఖ్యమైన సవరణ ఒకటివున్నది. అది యేమిటంటే "కార్యము సానుకూలము కాకపోతే మూడు నెలలు అవతలగాని, యివతలగాని" అని ఒక అధికారము ప్రభుత్వమువారు తీసుకొని వున్నారు. ఇది Local Boards Act లోను Panchayat Act లోనూ వున్నది. అది ఒక పెద్ద వివాదాంశము కాదు. ఇప్పుడువున్న విషయము యేమిటంటే వచ్చే జూలై దాకా దీన్ని వాయిదా వేయవలసింది నిజమే. ఆ కాలము అయిపోవడముతోనే నిజంగా ఓటర్ల హక్కు చక్కగా వినియోగించుకోటానికి elections పెట్టవలసిందే. కాని యేమి అయింది అంటే, యింతవరకు మునిసిపల్ కౌన్సిలో వార్డుల విషయములలో చాలా అరాచకములు జరుగుచున్నవి. "ఏ ప్రభుత్వము?" అనే సంగతికాదు. ఈ అరాచకము అంతా చూస్తే ఎట్లా వుందంటే, అర్థువేల ఓటర్ల

ఒకవార్డులోనూ, నాలుగువందల ఓటర్లు యింకొక వార్డులోనూ, 450 యింకొకదాని లోనూ, 900 యింకొకచోట, యీ విధంగా ఏర్పాటుచేయబడివున్నవి. తరువాత హరిజన స్త్రీలకుగాను ఏర్పాటుచేసినవార్డులు, ఓటర్లు తక్కువగావున్న చోట్లలో వున్నవి. బెజవాడలో మన చలపతిరావుగారి హయాములో అవి మార్చవలసిందిగా మన కమ్యూనిస్టు సభ్యులే చెప్పిచేయించారు. ఈ రోజునచూస్తే యీ వార్డులలో ఎంతవరకు వస్తుంది అనే ప్రశ్నవస్తుంది. ఇవి అంతా ఒక పద్ధతిలో జరగలేదు. కొత్త ఓటర్లలిస్టుప్రకారము వార్డులు అన్నిగూడా సరిచేసి, ఎక్కడైతే హరిజనులు ఎక్కువగా వుంటారో అక్కడ హరిజనస్త్రీలకు మూడుస్థానాలు యివ్వవలసిందనే నా అభిప్రాయము. స్త్రీలు ఎక్కడైతే ఎక్కువగా వుంటారో, అక్కడ యివ్వవల సిందే. చలపతిరావుగారి హయాములో యేమి జరిగిందంటే, కమ్యూనిస్టులు సభ్యులు యిక్కడిది తీసి అక్కడపెట్టండి, అక్కడిది తీసి యిక్కడపెట్టండి అని చెప్పి మార్పించారు. ఈ విధంగా చేయడము ఏ principle మీద యీ హరిజనస్త్రీలకు యివ్వనున్న మూడు స్థానాలను తప్పించి యింకొకచోట పెట్టమని అంటున్నారు. ఇది అంతా చూస్తే, చివరకు యిది ఒక political party గా తయారైంది. అక్కడ ఏ పార్టీకి మెజారిటీవుంటే అక్కడ పెట్టకుండా, అక్కడ ఆ స్థానాలను తప్పించ టానికి యేమిచేశారంటే, యింకొకచోట పెట్టమనిచెప్పి తప్పించారు. తరువాత కొంతమంది "వున్నది వుంచమని" అన్నారు. సరే యీ రెండూ బాగానే వున్నవి. కొత్త ఓటర్లలిస్టుప్రకారము, యీ వార్డులను సరిజేసి, ఆ వార్డులలో న్యాయముగా హరిజన స్త్రీలకు యివ్వవలసిన స్థానాలు వారికి అక్కడవేయిస్తే మంచి దని నా అభిప్రాయము. ఇందులో ఏ political party కు ఏ విధంగాను నష్టము లేకుండా చేయాలని నా అభిప్రాయము. అందులో శ్రీ నాగేశ్వరరావుగారు చాలా ఖచ్చితమైన మనిషి. ముక్కుకు నూటిగాపొయ్యేవాండ్లు ఆయనతో వ్యవహారము చాలా తగాదాగానే వుంటుంది. అందువల్ల ప్రతివార్డున్నూ ఆయన స్వయముగా చూచిగాని యే పని చెయ్యడు. హరిజనస్త్రీలకు యివ్వవలసిన మూడుస్థానాలు ఎక్కడయివ్వాలి అనేది చూడవలసివుంది. తరువాత బెజవాడలో కొత్త ఓటర్ల లిస్టువచ్చింది. ఒక వార్డులో ఓటర్లలిస్టులో కొన్ని ఓట్లు తగ్గినవి. దాదాపు 20 ఓటర్లదాకా అందులో లేవు. అవి తప్పుగా print చేశారు. Printers devil అని అనుకున్నాము. నిజానికి నేను press వారిమీదకూడా అనుమానము పడ్డాను. నేను నిలచిన వార్డులో సుమారు యాభైవేల ఓటర్లకు, 25, 26 ఓటర్ల పేర్లులేవు. నా వార్డులోని వార్లు అందరూ చాలామటుకు రాజకీయవిజ్ఞానము కలవారు. నేను ఎంతో కష్టపడితేగూడా, కొన్ని తగ్గిపోయినవి. కాబట్టి ఓటర్లలిస్టులోగూడా తప్పులు, ommissions వున్నవి.

ఇవన్నీ జాగ్రత్తగా పరిశీలించి revise చేయించవలసిన అవసరమువున్నది. ఇప్పుడు revise అవుతూ, అవుతూవున్నది. అవి పూర్తిగా revise చేసి హరిజన స్త్రీలకు యివ్వవలసిన స్థానాలు యివ్వవలసిన అవసరమువున్నది కొబట్టి అది అంతా అయిపోయినతరువాత యీమాటమాట వచ్చింది. ఓటర్లలిస్టులు ముందు సరిచేయకుండా దాన్ని ముందు చేయండి, దీన్నిముందు చేయండి అని అంటున్నారు. అందులో తప్పులు ఏవైనా వున్నవేమో revise చేయించి చూచుకొన్నతరువాత గదా ఎలెక్షన్సు సాగించేది. అదికొకుండా అందులో తప్పులువున్నాసరే, ముందు వారిపని కావటానికి, యిది చాలమంది, త్వరగా చేద్దామండి అని చెప్పడము జరిగింది. నిజంగా చూస్తే ఎలెక్షన్సుకు యిది మంచితరుణమే. అందులో ఓటర్లలిస్టు చక్కగా దిద్దించుకొంటే, ఎలెక్షన్సు సరిగా సాగిపోతాయి. తీరాచూస్తే, అది ఎంతవరకు తయారు అవుతుందో తెలియదు. ఏది వున్నప్పటికి ఓటర్లు అని చెప్పకోటానికి, రూపాయి మెంబర్లుగా చేర్చుకోడానికి యిదిమంచి అవకాశమే. కొబట్టి అట్లా చేయడము అస్వభావికము, అన్యాయముకాదు. యిప్పుడు ప్రభుత్వము చేసినతీర్మానము చాలా బాగావున్నది న్యాయమైనది. అది cabinet లో ప్యాసుచేశారు. మొన్న పార్టీ మీటింగులోకూడా యీ విషయము అనుకున్నదే. ఇప్పుడు ప్రభుత్వముచేసిన తీర్మానము చాలా బాగానే వున్నదని నేను మనవిచేస్తున్నాను.

4-30 p.m.

గౌరవసభ్యులు విశ్వేశ్వరరావుగారు రెండు సంగతులు చెప్పారు. ఒకటి, మునిసిపాలిటీలలో సూపర్‌సీడ్, సూపర్‌సీడ్ అన్నారు. మేము ఎప్పుడు సూపర్ సీడ్ కోరాము అంటే చేర్మను వ్యాజ్యము ఉన్నప్పుడు. చేర్మనుకు మెజార్టీలేదు. ఏ పార్టీకుకూడ మెజార్టీలేదు. అప్పుడు అక్కడ బాగా అరాచకము ఏర్పడంది. ఎన్నాళ్లు ఈ అరాచకము సాగుతుంది ? ఈ అరాచకానికి కారణము మనమిత్రులే. దీనికేమీ అభ్యంతరములేదు. మొదట చేర్మను బలపరచారు. తరువాత వారిమీద విశ్వాశరాహిత్య తీర్మానము పెట్టారు. అనతల కాంగ్రెసువారుకూడా పెట్టారు ఇది అంతాకూడా కోర్టులలో సాగుతోంది. $1\frac{1}{2}$ సం॥ లు అరాచకము జరిగింది. అది ఎవరూ చెప్పనక్కరలేదు. బెజవాడయొక్క పేరు ప్రతిష్టలు అంత ఖండాలంగా ఉన్నాయి. ఆ తరువాత చేర్మనును తీసివేయడము జరిగింది. వారు రాజీనామా ఇచ్చారు. అట్లా ఇవ్వగానే వచ్చే ప్రశ్న ఏమిటంటే సూపర్‌సీడ్ చేయడమే. లేకపోతే మునిసిపాలిటీలో సుస్థిరమైన ప్రభుత్వమునకు ప్రయత్నము ఏర్పడుతుంది. 32 మందిలో 19 మంది కలసి ఒక పార్టీగా ఏర్పడితే అది కమ్యూనిస్టు పార్టీకి కాని

యండి, కాంగ్రెసు పార్టీ కానీయండి, ప్రజాసోషలిస్టు పార్టీకి కానీయండి అది తప్పకుండా సూపర్‌సీడ్ అయ్యేదిలేదు. అయినా అపోజిషను వున్నవాళ్లు ఏమి చేస్తాము. ప్రతి పక్షము వున్నప్పుడు సూపర్‌సీడ్ చేయడమే. అది ఎప్పుడు అయితే తగ్గిపోయాయో అప్పుడు 32 మందిలో 19 మంది ఒక పార్టీగా ఏర్పడ్డారు, వారందరు ఏకగ్రీవకంగా ఒక చేర్మనును ఎన్నుకున్నారు. ఇప్పుడు నిజముగా సూపర్‌సీడ్ చేయడము తప్పు.

మూడవది వార్డుల జాబితాలు మార్పు చేయమంటున్నారు. అది బాగానే ఉన్నది. ఇప్పుడు వున్న ఎన్నికల పద్ధతిలో చాలా మోసము జరుగుతున్నది. కాబట్టి జేబుల్లో పెట్టుకొని బయటకుపోయి మరల ఇంకొకళ్లువచ్చి ఓటుచేస్తున్నారు. ఎట్లా ఈ తప్పు పట్టుకోవడము? ఎక్కువ భాగం ఓట్లు మురిగిపోవడం మంచిదా? దగా కావడము మంచిదా? దగా జరిగిన సంగతి నేను ఒప్పుకుంటాను. కొన్ని వేల ఓట్లలో ఏదో కొన్ని అక్కర్లేకపోయా యనుకుంటాను.

ఇప్పుడు ఆవిధముగా దగా జరగకుండా బ్యాలెటు కాగితము పైన కొన్ని గుర్తులు వాటిలో కొన్ని చిహ్నాలువుంటూ, అవి ఎద్దులు కానీయండి, మొద్దులు కానీయండి, ఏనుగులు కానీయండి, వాటిలో ఒకదాని ఎదురుగా వోటరు ఇష్టమొచ్చిన గుర్తు పెట్టి పెట్టెలో వేయాలి. ఈ పద్ధతిగాచేస్తే మాత్రం చదువురాని వాడైనా సరే ఓటు వేయలేకుండా పోడు. అందువల్ల ఓటర్ల లిస్టులు మార్చినట్లయితే ఖర్చు కూడా కొంత తగ్గుతుంది. ఎక్కువ పెట్టెలు అవసరము లేకుండా పోతాయి. ఇవన్నీకూడా చివరకు మోసమే. ఈ పద్ధతిలో 100 కి 100 పాళ్లు ఎవరికీ అనుమానం ఉండదు. ఓటర్ల జాబితా మార్చి ఎన్నికలు జరగడానికి ఆరు మాసములు పడుతుంది. ఇప్పుడు ఎట్లాగో డిసెంబరులో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబరులో జరిగేబదులుకు జూలైలో జరుగుతాయని, మా మిత్రులైనటువంటి వెంకటేశ్వర రావుగారికి మనవిచేస్తున్నాను. బెజవాడ మనమిత్రులకు కూడా కేంద్రస్థానమే. నా వార్డు కమ్యూనిస్టుల జండా, కాంగ్రెసుల జండా ఎగిరే రాజకీయ విజ్ఞానముకలది. అందులో మీరుకూడా చాలా గట్టిగా పని చేయండి. అప్పుడు ఎవరు గెలుస్తారో చూద్దాము. అక్కడికిపోయి గట్టిగా పని చేసుకుందాము. కాబట్టి మనకు అందులో అభిప్రాయ భేదాలు లేవు. 4,5 నెలలో మనకు వచ్చేదిలేదు, పోయేదిలేదు. అందువల్ల మీరందరూ ఆగ్రహపడకుండా, సక్రమంగా ఈబిల్లును అంగీకరించవలసిందని కోరుచున్నాను.

SRI SHEIK MOULALA SAHAB :—అధ్యక్షా ! మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. కాని కొన్ని సలహాలు వారికి ఇవ్వదలుచుకున్నాను. వార్డులను సవరించడంలో హెచ్చుతగ్గులు సరిచేస్తామన్నారు. కాని ఆ వార్డుల విభజనకు సంబంధించిన వీధులు దానికిసంబంధించిన ప్లాను గీయించి బౌండరీలను వేయవలసిన అగత్యము ఉన్నదని భావిస్తున్నాను. ఈ వార్డుల లెక్కలు తయారు చేయడంలో Local boards లో చాలా పొరపాట్లు జరుగుతున్నాయి. అటువంటివి లేకుండా బౌండరీస్ అనేది వుండటము అగత్యము ఆరకంగా ఇదివరకు కొన్ని పంచాయితీ బోర్డులలోకూడా జరుగుతోంది. ముఖ్యంగా ఈ మునిసిపాలిటీలల్లో ఇటువంటి బౌండరితో ప్లానులతోకూడిన వార్డులలో ఓటర్లజాబితా న్యాయంగా ఉండాలి. ఇటీవల జరిగిన ఎన్నికలలో బ్యాలట్ పద్ధతి ఇంత పెద్దశాసనసభ ఎన్నికలకు సరిపోయింది. పార్టీ అభ్యర్థి నిలుచున్నప్పుడు వారిపేరు ఉదహరించి ఆ పార్టీకి సంబంధించిన చిహ్నాలు దానికి ఎదురుగా నమోదుపరచి ఆ బ్యాలెట్ లో పెట్టి బహిరంగంగా పెట్టి వాళ్ళను గుర్తుచేయుటకు రహస్యంగా పంపించి, వారి ఇష్టమువచ్చిన పార్టీకి గుర్తుపెట్టమని ; ఆఫీసరు మడిచితీసుకువచ్చి పెట్టెలో వేసేట్లుచేయాలి. అట్లా లేక పాతపద్ధతిలో అయితే కొందరు జేబుల్లో ఓట్లు తీసుకొనిపోయి ఇంకొకరికి ఇచ్చి అనుకూలపెట్టెలలో పడేట్లుచేస్తున్నారు. ఈ మునిసిపాలిటీలు గ్రామపరిపాలనకు సంబంధించినవి కాబట్టి ఇలాంటివి జరుగకుండా సక్రమంగా జరగాలంటే ఆ పద్ధతిని మార్చాలి. చదువురానివారు ఇదివరకు ఎట్లా అయితే గుర్తులు బట్టి ఓట్లు వేస్తున్నారో అప్రకారముగానే ఆ గుర్తు ఎదుటవారి ఇష్టము వచ్చినట్లు ఒక గీటుగీసి వేయవచ్చును.

ఈ మునిసిపాలిటీలలో కమీషనరుగారికి సర్వాధికారాలు ఉన్నాయి. వారు అధికారం చెలాయిస్తున్నప్పుడు చేర్మెనుగారు కొన్ని విషయాల్లో జోక్యం కల్గించుకొనడానికి వీలేకుండా ఉన్నది. ఇటువంటప్పుడు కమీషనరుగారు చేసిన తప్పులకు బోర్డులో గౌరవనీయంగా వచ్చినటువంటి చేర్మెనులు తొలగించడముగాని సూపర్ వైజు చేయడముగాని న్యాయమైన సమంజసమైనపద్ధతి కాదు. నిజముగా వారు ఏదైనా లోపాలుచేస్తే వారిని తొలగించాలిగాని. మనకు వచ్చినటువంటి స్వాతంత్ర్యములో అనేకమైనటువంటి ద్వేషభావాలతో ఇటువంటి తొలగింపుమాత్రము వుండకూడదని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, అవకాశం ఉంటే కాలపరిమితి ననుసరించి ఎన్నికలు జరపడం న్యాయం. అవకాశంలేదు కాబట్టి కనీసం

మూడు మాసాల వ్యవధి కావాలని ప్రభుత్వం కోరుతోంది. ఇది కాక వారు తెచ్చే సవరణ ప్రకారం మరొక ఆరుమాసాలు--మొత్తం 9 మాసాలు--పెట్టవచ్చును. చట్టంలోని మరొక సవరణ ప్రకారం మూడుమాసాలు ముందుకొని వెనుకగాని జరపడానికి ప్రభుత్వం అధికారం కావాలి అంటున్నారు. దీనినిబట్టి దాదాపు ఒక సంవత్సరం వరకు వెనుకకు వెళ్లడానికి అవకాశం ఉన్నది. దీనికి ప్రధానకారణం voters list సరిగాలేదని; వార్డులు పునర్విభజించాలని, ఓటర్ల జాబితాలు ఉన్నవాటినే అనుసరించడానికి ఎట్టి అభ్యంతరం లేకపోవచ్చును. కాని వార్డులవిషయంలో అట్లా చేయడం సాధ్యంకాదు. మునిసిపాలిటీలు వార్డుల విభజనకొరకు ఇంతకు పూర్వమే approach అయి వుండవలసింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయం గుర్తించడం సంతోషము. ఈ విషయంలో అధికారంలో ఉన్న మునిసిపాలిటీల పాలకవర్గంవారు మైనారిటీలకు చాలా ప్రాంతాలలో అన్యాయాలు చేస్తున్నారు. మైనారటీవాళ్ళకు 100 ఇండ్లు ఉండి, రెండువందలకోట్లువుంటే, వారిని ఒక వార్డులోవుంచడానికి పాలకవర్గంవారు ప్రయత్నంచేయరు. సాధ్యమైనంతవరకు మైనారటీవర్గాలకు రెండు, మూడు వార్డులలో విభజించడానికి చూస్తారు. ఆ విధంగా మైనారిటీవర్గంవారికి ఏ విధమైన ప్రాతినిధ్యం లేకుండా చేయడానికి పరిపాలకవర్గంవారు ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల వార్డులవిభజన వ్యవహారం పూర్తిగా Councils మీదనే వదలకుండా Regional Inspectors ను వేసి, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికి ప్రతి మునిసిపాలిటీకివెళ్లి, అవసరమయితే వారంరోజులైనా మకాంవేసి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, వార్డులు విభజన కార్యక్రమం చేయించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. మామూలు విధానంబట్టి Councils మీదనే ఆధారపడితే మెజారిటీగా వున్నవారే తిరిగి రావడానికి అనువైన కుటిలవిధానం అవలంబించడానికి మైనారిటీలకు ప్రాతినిధ్యం లేకుండాచేయడానికి వీలువుంటుంది. ఈ విషయంలో అనుభవంవున్న మంత్రిగారు వున్నారు కాబట్టి ఉత్తరోత్రా చిక్కులులేకుండా పూనుకోవాలని కోరుతున్నాను. ఇపుడు ఒకసంవత్సరం కోరుతున్నారు. ఈ సంవత్సరంలో పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయి. ప్రభుత్వం చాలా దూరదృష్టితో ప్రతివిషయం ఆలోచిస్తుంది. కాబట్టి 1956 సంవత్సరంనాటికి పార్లమెంటు ఎన్నికలవిషయమై దేశములో పార్టీల హంగామా బయలుదేరుతుంది. డిసెంబరునాటికి ఎన్నికలు జరగవలసి యున్నది. మునిసిపాలిటీ ఎన్నికలు 1956 సెప్టెంబరులోనో డిసెంబరులోనో జరిపించగలమను కోవడం సాహసమే. పొడిగించేడం ఎట్లాగా జరుగుతోంది కాబట్టి 1957 మార్చి వరకు, అంటే పార్లమెంటు ఎన్నికలు అయినతరువాత ప్రశాంత వాతావరణంలో జరిపించడానికి పూనుకోవడం మంచిది. అవకాశంవుంటే ఇపుడు జరిపించడమే మంచిది.

SRI S. BRAHMAYYA :—అధ్యక్షా! ఈ ఎన్నికల కాల పరిమితిని పొడిగిస్తూ స్థానిక స్వపరిపాలన శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన బిల్లును నేను బలపరుస్తున్నాను. నా స్థానిక వ్యవహారాలనే దృష్టిలో పెట్టుకుంటే ఎన్నికలు ఇప్పుడే జరగాలని పట్టు బట్టే వాణ్ణి. మా ఏలూరు పురపాలక సంఘం కమ్యూనిస్టుల చెప్పు చేతుల్లో ఉన్నది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వారి ప్రాబల్యం తగ్గి కాంగ్రెసువారి చేతుల లోనికి వస్తుందనే సంగతిలో ఏమీ సందేహం లేదు. దూరదృష్టితో విశాలంగా మాట్లాడుతున్నాను. ఏలూరును దృష్టిలో పెట్టుకొనే మాట్లాడడం లేదు. దేశంలో ఉన్న అన్ని పురపాలక సంఘాలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నాను. 1951 లో స్పెషల్ ఆఫీసరును వేసి విభజనకు ఏర్పాటుచేసారు. వారి ఇష్టంవచ్చినట్లు విభజనవేసి కమిషనర్లు రిపోర్టులు పంపారు. Council కు వచ్చినపుడుకూడా ప్రత్యేక అవకాశం తీసుకోడానికి లేకపోయింది. ఈ వార్డుల విభజనలో చాలా అన్యాయాలు చాలా సముచితంగా జరిగిందని సభ్యులు చెప్పిన అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. ఒక సందులో చూస్తే కుడిప్రక్కన ఉన్న వోటర్లను 5 వ వార్డులోను, ఎడమ ప్రక్కనఉన్న వోటర్లు 11 వ వార్డులోను విభజించడం జరిగింది. Area లో blocks విభజించడంలో ఒక వార్డు 1½ మైళ్లు మరొకటి రెండు ఫర్లాంగులు మాత్రమే ఉన్నది. ఈ ఇబ్బందులన్నీ ఎన్నికలలో అనుభ వించిన కారణం చేతనే ఇవన్నీ సక్రమంగా సరిచేసుకొని ఎన్నికలు జరపాలని అభిప్రాయంతోనే మంత్రివర్యులు అనుభవజ్ఞులైన కారణంచేత ఈబిల్లు ప్రవేశ పెట్టారు. ఇందులో ఆక్షేపణ ఏమిటో నాకు తెలియడంలేదు. భారతదేశంలో ప్రజా స్వామిక సిద్ధాంతం ప్రకారం ఎన్నికలు జరుగవలసినదే కాని రష్యా సిద్ధాంతం ప్రకారం ఎన్నికలు లేకుండా ఉండడానికిలేదు. ఎన్నికలు జరుగవలసిందే. 3, 4 సంవత్సరాలైనాసరే. ఎక్కువగా కాల పరిమతి పెంచడానికిలేదు. ఒక తొమ్మిది మాసాల గడువు మాత్రం అడుగుతున్నారు. అక్టోబరులో జరిగేబదులు 1956 జూలై వరకు అడుగుతున్నారు. చాలామంది స్థానిక సంస్థలలో ఉన్నవారు ఈ ఎన్నికలకు Chairman గడువు 5 సంవత్సరాలవరకు పొడిగించాలని ఆందోళన చేస్తున్నారు. Act amend కానిదే 5 సంవత్సరాలవరకు పొడిగించ నవసరంలేదని చెబుతున్నారు. Act amend చేసి 5 సంవత్సరాలు గడువు కోరుతున్నారు. ఇప్పుడు 9 మాసాల గడువుకు అడ్డు చెప్పడం భావ్యం కాదని దానిని అందరూ ఆమోదించాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా ! ఈబిల్లుమీద, 6, 9 నెలలు మాత్రమే కాదు, 5 సంవత్సరాలైనా కనీసం వాయిదా

వేస్తే సరిపోతుందనే అభిప్రాయాలు మరల విన్నాము. ప్రగడ కోటయ్యగారు జరిపితే ఇప్పుడు జరపండి, లేనిచో పార్లమెంటు ఎన్నికల తరువాత జరపండి అన్నారు. ఒక విధంగా వారు చెప్పింది బాగున్నది. ప్రతి మూడు నెలలకు పొడిగించుకుంటూ పోయేదానికంటే ఏదోవిధంగా తేల్చుకుంటే ఖచ్చితంగా, చేసుకుంటే బాగుంటుంది. మునిసిపల్ కవున్సిల్సు ఉండదేమో కమిషనర్లను అట్టే పెట్టడమో, ఆవిధంగా చేయడానికి Councils, Chairmen ఒప్పుకుంటా రేమో కనుక్కొని చేయవచ్చును. అలాలేకుండా అయిదు సంవత్సరాలు ఉండాలని, కనీసం 3,6 నెలలైనా extend చేయాలని, ఈ లోపుగా మేము చక్కబెట్టుకునేది చక్కజేసుకుంటామని స్ఫురించేట్లు చెప్పారు. ఇవన్నీ చూస్తే ఎలెక్షన్లు పొడిగించడానికి ఏమైనా కారణం ఉన్నదా అని ఆలోచించాలి. బ్రహ్మయ్యగారు ఏలూరు Council కమ్యూనిస్టుల చేతుల్లో ఉన్నదని చెప్పారు. D. వెంకట్రావు గారు వారిని ఓడించారని కమ్యూనిస్టు అంటున్నారు. ఈవిధంగా ఎంతో మందినో చేస్తుంటారు. మీకు వ్యతిరేకులైన వారందరిని కమ్యూనిస్టులుగా చేస్తుంటారు. మీకు వ్యతిరేకులైనంత మాత్రంచేత కమ్యూనిస్టులు అనడం సరికాదు. ఎవరు Chairman అనేది ముఖ్య విషయంకాదు. సరిఅయిన పద్ధతి ఏమిటో ఆలోచించాలి. బిల్లులో మూడు కారణాలు చెప్పారు. Electoral rolls అడ్డం వస్తున్నాయి అంటున్నారు. ప్రతి సంవత్సరం రివిషన్ జరుగుతున్నదే. ఇది మామూలుగా జరిగే revision. కొన్నిచోట్ల intensive revision ఉండవచ్చు. దీని కారణంగా వాయిదా వేయాలనడం సరికాదు. ఎలక్షన్లు అయిన తరువాత revision అయితే పోయింది ఏమి ఉన్నది? 10 మందిని ఎక్కువ చేరవచ్చును. 10 మందిని తక్కువ చేరవచ్చును. Intensive revision పెట్టినచోట ఎన్ని వచ్చాయి? కొన్నిచోట్ల 500 కూడా లేవు. క్రిందటి సంవత్సరమే revision చేశారు. ఈ కారణంగా వాయిదా వేయాలనడం సరికాదు. కాశీశ్వరరావుగారు మరొక అడుగు ముందుకు పోయారు. రూపాయి వోటర్లను చేర్చుకోడానికి అవకాశం ఇవ్వాలన్నారు. రూపాయి ఇచ్చుకొని చేరాలి-Judicial stamp మీద, మనం మునిసిపాలిటీలను గురించి ఆలోచించేటప్పుడు ఈవిధంగా ఆలోచించడం సరికాదు. ఇది మూడు సంవత్సరాలుండాలా? అయిదు సంవత్సరాలుండాలా? ఇది తరువాత నిర్ణయంచుకో వచ్చును. మూడు సంవత్సరాలు క్రింద ఎన్నిక అయిన తరువాత అయిదు సంవత్సరాలుండాలని చెప్పడం-కనీసం ఆరునెలలైనా ఉంచాలనడం-సరికాదు. మన శాసన సభలో శాసనం చేసి 5 సంవత్సరాలో, 12 సంవత్సరాలో 90 సంవత్సరాలో ఏర్పాటు చేసుకోవచ్చును. అన్ని Councils 3 సంవత్సరాలని చెప్పి ఎన్నిక అయి,

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

అయిదు సంవత్సరాలవరకు బ్రతికించాలని ఆయుర్దాయం పోయాలని చెప్పడం సరికాదు. అన్నింటికన్న ప్రమాదకరమైన provision ఒకటి ఉన్నది. 3 నెలల వరకు extend చేయవచ్చు. తిరిగి 3 నెలలవరకు extend చేయవచ్చు. ఇది dangerous అయిన provision కాదంటారా? మంత్రిగారు దీనిని withdraw చేస్తే పోతుంది.

"The State Government may, by notification, for sufficient cause to be stated therein, direct that the term of office of councillors of any council as a whole shall extend up to, or expire at, noon of such date as may be specified in the notification, such date being not later, or, as the case may be, earlier than three months from the date on which such term expires under sub-section (1); *the State Government may, from time to time, by notification, alter such date and fix another date instead.*"

అనేదానికి అర్థమేమిటో clarification చెయ్యవలెను. ఈ మంత్రివర్గము ఈ విధముగా మార్చిస్తే తరువాత వచ్చే మంత్రివర్గం ఇంకో విధముగా interpret చెయ్యవచ్చును. Inspector of Local Boards మరొక అర్థం తీయవచ్చును. కాబట్టి From time to time అన్న మాట తీసివేద్దాము. మీ ఉద్దేశం ఒక్క మూడు నెలలు అయితే దానిని ఖచ్చితంగా చెప్పండి. ఒక్క మూడు నెలలు అని ఉందా Please clarify the position. మళ్లీ ఇంకో మూడు నెలలు extend చెయ్యడానికి వీలులేదని వ్రాయండి. ఈ విధముగా వుండకూడదని నేను కోరుచున్నాను. Wards redistribution లో చాలా అన్యాయం జరిగింది. ఇదివరకు మీ ప్రభుత్వమే చేశారు. ఇప్పుడుకూడా మీరే చేస్తున్నారు. రేపుకూడా మీ ప్రభుత్వమే చెయ్యబోతున్నది. కాశీశ్వరరావుగారు ఆ రోజున ఆయన అసెంబ్లీలో లేక పోవడంవల్ల అంతా అరాజకంగా అగుపడింది. ఇప్పుడే మళ్ళీ కొంత రాజ్యం మనుష్యులు కనబడుతున్నారు. మనం అసెంబ్లీలో వుంటే సరిగా సవ్యంగా పరిపాలన జరుగుతుంది లేకపోతే అరాచకం. కౌన్సిలులో ఆయనకోరిన వ్యక్తివుంటే సరిగా వున్నట్టు లేకపోతే అరాచకం. Redistribution of wards చాలా అన్యాయం జరిగింది. జరగలేదని నేను అనను. మీ ప్రభుత్వంలో ఇతరచోట్ల జరిగినట్లే ఇక్కడా

జరిగింది. జరిగితే మార్చవచ్చు కదా. ఫలానాచోట అన్యాయం జరిగింది అంటే Inspector of Local Boards కు పంపి సరిచేసి ఎన్నికలు పెట్టడానికి ప్రయత్నం చెయ్యవచ్చును. అంతే కాని elections postpone చెయ్యడం సరిఅయిన కారణం కాదు. జిల్లాబోర్డు elections ఇంతవరకు పెట్టగలిగామా ? ఎన్ని మాసాలలో పెట్టబోతున్నారో మీరు చెప్పండి ? ప్రజా ప్రతినిధులు లేక పోబట్టి వారి ఇష్టము వచ్చినట్లు పరిపాలన సాగిస్తున్నారు. High School పుస్తకాలు publish చెయ్యడంలోకూడా చాలా అన్యాయాలు జరుగుతున్నవి. ఏమైనా చెయ్యగలిగే మన ఉద్దేశం వున్నదంటు చెపుతారేకాని ప్రతిఫలం ఏమీలేదు. ఎలక్షన్సు ఎందుకు పెట్టలేదు ? తడవ తడవకూ postpone చేసుకుంటూ 5 సంవత్సరాలు అయినా ఆశ్చర్యపడవలసినది లేదని మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుచేత జిల్లాబోర్డు elections ఈ నాటికి పెట్టలేకపోయినారు? Panchayat Councils ద్వారా ఎన్నుకొనవలెనని చెబుతూ ఆటంకాలు ఆగుపడుతున్నాయి. మామూలుగా elections పెట్టడానికి మీరు సిద్ధముగా లేదని రెండు మాసాలు తిరిగి extend చెయ్యడానికి ఆలోచిస్తున్నారని paper లో పడ్డది. కాంగ్రెసు పార్టీలో చర్చించి నట్లు మిత్రుడు కాశీశ్వరరావుగారు చెప్పారు. ఇప్పటికే జిల్లాబోర్డు elections వాయిదాపడ్డాయి. ఇకముందుకూడా వాయిదా వెయ్యడానికి కూర్చుంటామా ఈ విషయము మనము ఆలోచించుకొనవలెను. ఈ రోజున వోటింగు సమస్యకూడా వచ్చింది. అనుభవంతో వున్న కాశీశ్వరరావుగారు న్యాయం మాట్లాడమంటే న్యాయముగా మాట్లాడుతారనుకొన్నాను కాని అలవాటులేనిపని ఎలాగ వస్తుంది ? ఈ రోజున కొన్ని ఓట్లు మురిగిపోయినవి అని అన్నారు. ఓటర్లువచ్చి election ఆఫీసర్లముందు ఓట్లు చెయ్యవలెను అన్నారు. ఒత్తిడి జరిగిందని మాకు కూడా తెలుసు. మీరుకూడ చెప్పవచ్చును. మార్కు చేసేటప్పుడు ఇద్దరి agents కూడా అక్కడ ఉంటారు.

THE HON SRI A. B. NAGESWARA RAO :—అధ్యక్షా, Marking system సంగతి లేదు ఇప్పుడు. This is only an adjournment of the date of elections. No marking system is here in this.

SRI PILLALAMARRI VENKATESWARLU :—Elections కనుక అన్ని చెప్పకో వచ్చును. మీరు Assembly లో పెట్టకుండా rules ద్వారా పెట్టబోతున్నారు. కాబట్టి మాకు చెప్పకొనే అవకాశం ఇప్పుడైనా ఇవ్వండి. వి సభ్యులకు చెప్పండి. మీరుకూడా ఆలోచించండి.

Sri Pillalamarri Venkateswarlu] [23rd September 1955

పోలింగు ఆఫీసరువద్ద నాకు చేతకాదని చెప్పాలి. భూస్వామి ఒత్తిడి తీసుకు వస్తే అది జరిగేపనికాదు. ఆయన చెప్పగలరు. ఈ నాటి ఆర్థికవిధానంలో నిలవ గలదా? అటువంటప్పుడు ఒకవ్యక్తికి ఓటు చేయించడానికి పూనుకోలేదా? వ్యవసాయ కూలీలసంగతి నేను చెప్తున్నాను. Polling Officer ముందు నాకు బాధ్యత లేదని చెప్పమంటే చెప్పడు. అలాంటప్పుడు ఏమిటి protection? ఆయనను ఏ విధముగా కాపాడుతాడు?

THE HON SRI A. B. NAGESWARA RAO :—అధ్యక్షా, Rules తెలియకుండా presume చేసి మాట్లాడడం న్యాయంకాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU:—చేసిన Rules అసెంబ్లీ ముందుపెడితే ప్యాసుచేస్తాము. మీరు చెప్పకుంటే ఈ విషయము తెచ్చే వాడిని కాదు. రూల్సుద్వారా ఎన్నికలు నడుపుతారని ప్రకటనలు వస్తున్నాయి. కాబట్టి ఈనాడు హామీ ఇవ్వమని మంత్రిగారిని అడుగుతున్నాము. మంత్రిగారికి majority ఉందికదా Election rules అసెంబ్లీముందుపెట్టి ప్యాసుచేయించు కోండి. మెదలకుండా ఊరుకుంటారేమి? హామీ ఎందుకు ఇవ్వరు? మీకు తెలుసు rules ప్రకారము జరిగితే మీగుట్టు బయటపడకుండా సాగుతుందని ఇవన్నీ మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అన్నీ దోష భూయిష్టములుగా వున్నవి. చాలా అన్యాయాలు ఉన్నవి.

G.O. Ms. No. 748, Local Administration, 6th August 1955లో.

"The elector on receiving the ballot paper shall forthwith proceed into the polling compartment and there make a mark (or marks) against the symbol (or symbols) of the candidate (or candidates) of his choice printed on the ballot paper." అని ఉన్నది.

THE HON SRI A. B. NAGESWARA RAO :—భూస్వాములు ఒత్తిడితీసుకొనివచ్చి పోలింగు ఆఫీసరువద్ద పెట్టెలో vote వేయిస్తారు, అని ఆయన చెప్తున్నారు. అది presume చెయ్యకండి అని చెబుతున్నాను. Secret Ballot అంటే room లోనే మార్కు చేయవలెను అని రూల్సు ఉన్నాయి.

Sri PILLALAMARRI VENKATESWARLU :-భూస్వామి ఇట్లా చెయ్యవలెను, కూలీలు ఇట్లా చెయ్యవలెను, అనే rules చేసే అధికారం ఇంకా మాకు రాలేదు. ఆ election పద్ధతిలో వుండే ప్రమాదం ప్రభుత్వం దృష్టికి తీసుకునివస్తున్నాను. ఆ పద్ధతి విరమించండి. ఇపుడు జరుగుతున్న పద్ధతిలోనే జరగనివ్వండి. Laxmana Das గారు తమకు majority ఉన్నదని చెబుతున్నారు. ఎందుకు మాట్లాడుతారని అంటున్నారు. ఎన్నిసార్లు చెబుతారో? ఒప్పుకుంటే మళ్లా ఆ విషయం తీసుకోరాదని నేను అనుకుంటున్నాను. ఎన్నికలు జరపాలంటే ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడుతారు, అనే ప్రశ్న కాదు. ఒక శాసనం చేస్తే ఏ వ్యక్తికి లాభం అని ఆలోచించాం. ఎవరు గెల్చినా, ఎవరు ఓడినా ఎన్నికలు మూడు సంవత్సరాల తరువాత న్యాయముగా ఎలక్షన్లు జరపాలి. అంతేగాని extend చెయ్యమనడం న్యాయం కాదు. 5 సంవత్సరాలు 10 సంవత్సరాలు పెట్టుకోండి. వచ్చే ఎన్నికలకు వర్తింప చెయ్యండి. అంతేగాని ఇప్పుడున్న Councils కు మూడు నెలలో 6 నెలలో అయినా extend చెయ్యనివ్వండి, మేము సరిచేసుకుంటాము అంటున్నారు. మీరు గెలుస్తారని చెప్ప నవసరములేదు. ఎన్నికలు పెడితే ప్రజలు హర్షిస్తారు. ఈ కౌన్సిల్సు జీవితం పెంచడం సబబా? Electoral rolls revision సంవత్సరం, సంవత్సరం జరుగుతూనే వుంటాయి. Wards revision జరగాలంటున్నారు. ఆఫీసర్లను పంపి revise చెయ్యించండి. కలెక్టర్లకు Orders పంపండి. ప్రతి ward లోను సమానముగా వుండవలెనని Contiguous గా వుండవలెనని నిర్ణయం చెయ్యండి. సరిదిద్దడానికి 9 నెలల time అవసరంలేదు. ఇదివరకు ఎందుకు సరిదిద్దలేదు? Explanation లేదు. మీరుచేసిన తప్పుకు బాధ్యత వహించడానికి సంసిద్ధముగా లేదని నేను ఖచ్చితముగా చెప్పుతున్నాను. ఎన్నికలు వాయిదా వెయ్యడం పొరపాటు. ఎలక్షన్సు వెంటనే పెట్టండి. కాంగ్రెసువారు గెలవనివ్వండి. గెలిచినా సంతోషిస్తాము. ఎలక్షన్లు పెట్టండి అని చెబుతూ ఈ బిల్లు వ్యతిరేకిస్తున్నాను.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకించవలసిన స్థితి ఏర్పడినందులకు కొంత విచారం తెలియజేస్తున్నాను. ఈ బిల్లు మొట్టమొదట వచ్చినప్పుడు ఈ ward లన్నీ కూడా సక్రమంగా విభజన చేసినప్పుడు ఇప్పటిలాగ ఒక ward లో మూడువేలుంటే ఒక సభ్యత్వం 600 ఉంటే reserved seat తో సహా రెండు సభ్యత్వాలు ఇచ్చేటటువంటి అవకతవకలు అన్నీ సర్దుబాటుచేసి ఎన్నికలు జరిపేదానికొరకు ఇంకో మూడునెలలు అదనంగా తీసుకుంటారేమోనని చెప్పి అనుకున్నాను. అందుచేత జనవరి 1 వ తేదీకి ఎన్నికలు జరగాలన్,

Sri P. Sundarayya] [23rd September 1955

ఇప్పుడు నవంబరు 1 అనేది ఎవరికీ గుర్తుండకపోవచ్చును. ముఖ్యంగా మంత్రివర్గానికి మంత్రివర్గ ఉద్యోగస్థులకూ గుర్తుండక పోవచ్చు, నవంబరు 1 అంటే ఏమి గుర్తుంటుంది ? జనవరి 1 అంటే Public holiday అని అందరికీ తెలిసిందే. అది సంవత్సరారంభం అనిచెప్పి జనవరి 1 నిర్ణయిస్తున్నారేమోను. మనం దాన్ని వ్యతిరేకించవలసిన అవసరం ఏమీలేదే! నవంబరు 1 కీ, జనవరి 1 కీ మధ్య రెండు నెలలే కదా వాయిదా అనిచెప్పి అనుకున్నాం. పార్లమెంటు ఎన్నికలు జరిగినా, ఎసెంబ్లీ ఎన్నికలు జరిగినా, ఇటువంటివి కొన్ని అవాంతరాలు వచ్చినప్పుడు వాటి నన్నింటినీ అధిగమించి జనవరి 1 లోపల Municipal Council ఏర్పాటుచెయ్యడం సాధ్యంకాదు. కాబట్టి మూడునెలలు అవతల వాయిదా వెయ్యడంకోసం గాని, లేకుంటే మూడునెల ముందుగా జరిగేదానికోసం గాని, ప్రభుత్వం హక్కు తీసుకుంటే మనం ప్రత్యేకంగా అభ్యంతరం లేదనిచెప్పి అనుకున్నాం. ఆ రీతిగా పెట్టినప్పటికీకూడా వార్డులు పునర్విభజించడానికి మూడు నెలలు వాయిదా వేసేందుకు మాకేమీ అభ్యంతరం ఉండకూడదు. April 1కి ఎన్నికలు జరిగితే ఫరవాలేదు. జరుగుతాయి కదా అనుకున్నాం. ఈ ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును మొట్టమొదట బలపరుద్దాం, ఎన్నికలు సక్రమంగానే జరుగుతాయి అనుకుంటే ప్రతి శాసనసభలో జిల్లాబోర్డులలాగ రేపు జరుపుతాం అనడం తరువాత amending బిల్లు, తరువాత Ordinances ఒకటి తరువాత ఒకటి వచ్చినట్లుగా, దీనికైనా రాకుండా ఏకగ్రీవంగా ఆమోదిస్తే పోనీ April కైనా ఎన్నికలువస్తాయేమో అనే ఆ దుర్గాతోనే అనుకున్నాం. కాని ఇక్కడికి వచ్చేటప్పటికి ఆకస్మికంగా జనవరి 1 కాకుండా, July 1 కి అనిచెప్పి 6 నెలలు వాయిదా వేస్తున్నారు. ఈ బిల్లుప్రకారం July 1 కైనా జరపవలసి యుంటుంది. కాని జూలై 1 కి కూడా జరుపుతారని నాకు ఏ మాత్రం నమ్మకం లేదు. దానికి కారణం ఏమిటంటే జిల్లాబోర్డులకు ప్రభుత్వం ఏమిచేసింది ? దీనికిమాత్రం జరుపుతారని గ్యారంటీ ఏమిటి? మాకు time చాలదు. జూలై 1 వరకు time కావాలంటున్నారు. జూలై 1 కి మాత్రం time చాలుతుందని ఏమి నమ్మకం ? ఆరునెలలో ward ల పునర్విభజన ఎట్లా ఔతుంది ? అందుచేత మళ్ళీ March నెల సమావేశంలోనో జనవరినెల సమావేశంలోనో ఇంకొక amending bill తీసుకువచ్చి July 1956 అనుటకు బదులు July 1957 అంటే ఏ గొడవా లేకుండాపోతుంది. పార్లమెంటు ఎన్నికలు కూడా ఐపోతాయి సవరణతెచ్చే దానికోసం ఎటువంటి అభ్యంతరం లేని పరిస్థితులు కలుగుతున్నాయి. మ్యునిసిపాలిటీల హక్కులు, జిల్లాబోర్డుల హక్కులు ఒక్క ప్రక్కన తగ్గిస్తూ కమిషనర్ల పరిపాలన మరొకప్రక్కన పెడుతున్నారు. రెండో ప్రక్కన

ఎన్నికలు జరిపేదానిలో రహస్య voting తీసేసి గుర్తుపెట్టే పద్ధతిఅని అంటున్నారు. గత ఎన్నికలలోనూ, లేకపోతే గత మ్యునిసిపల్ ఎన్నికలలోనూ, గత ఎన్నికలలోనూ మాకు అనుభవం ఉన్నదనుకోండి. ఒక్కొక్క నియోజకవర్గంలో 2 వేల ఓట్లు, 3 వేల ఓట్లు వెనక్కి తీసుకువచ్చారు. మీరు నష్టపడలేదు. నష్టపడ్డవాళ్ళం మేమే.

THE HON. SRI B. GOPALA REDDI :—ఆ పద్ధతి అమలులో యున్నప్పుడు నష్టపడినవారు ఎవరుగా ఉంటారోగాని, మీరే అని మీ రంటున్నారు. మా వాళ్లంతా మేము నష్టపడ్డాం లేకపోతే మాకింకా చాలా వచ్చివుండేవి అని అంటున్నారు. పద్ధతిలోనే defect వున్నది.

SRI P. SUNDARAYYA :—అనేక నియోజక వర్గాలలో ఎవరు ఓట్లు వెనకకు తెప్పించింది? కావలసివస్తే లెక్కలతో సహా ఋజువుతో సహా మీరు Enquiry Committee వేసినట్లయితే మేము ఋజువుచేయగలం. ఓట్లు వెయ్యవద్దు వెనుకకు తీసుకురమ్మని ఒత్తిడి తేగల్గినవారు తీసుకువచ్చారు. ఈ రోజు ఒత్తిడి తీసుకు వచ్చేందుకు మే మేమీ అధికారంలో లేము. పోలీసులు మా చేతులలో లేరు. మా చేతులలో డబ్బులేదు. అందుచేత ఏ రకంగా మేము ఒత్తిడి తీసుకురాగలం?

SRI D. KONDAIAH CHOWDARY :—తుపాకులు, దౌర్జన్యం ఉపయోగించడం మీ చేతులలో ఉందిగా !

SRI P. SUNDARAYYA :—తుపాకులుకూడా ఈ రోజులలో మా చేతులలో లేవు. సంజీవరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఒకసంవత్సరం లోనే 1750 తుపాకులకు లైసెన్సులు ఇచ్చామన్నారు. ఆ లైసెన్సులు ఇచ్చిన వారంతా ఎక్కువమంది భూస్వాములూ, వారి అనుయాయులే కదా!

SRI D. KONDAIAH CHOWDARY :—తుపాకు లవసరం లేదండి. నిప్పుపుల్లలూ, నిప్పూ, కిరసనాయిలు డబ్బాలూ చాలుగా !

SRI P. SUNDARAYYA :—కిరసనాయిలు పోసి నిప్పుపెట్టి తగలపెట్టే వారు భూస్వాములుతప్ప కమ్యూనిస్టు లెవరూ నిప్పుపెట్టి తగలపెట్టనే పెట్టరు.

SRI PRAGADA KOTAIAH :—యార్లగడ్డ రామనాధ బాబులాంటి భూస్వాములంతా మీ ప్రక్కనున్న సంగతి మీకు తెలుసునాఅండీ.

SRI P. SUNDARAYYA :—భూస్వాములు ఎవరి ప్రక్కనున్నారో ప్రపంచానికంతకూ తెలుసు. ప్రగడ కోటయ్యగారికి అంతకన్న ఎక్కువగా తెలుసు. ఎవరి వెనకాల ఎవరున్నదీ అంతా కనబడుతూనే యుంది.

23rd September 1955]

Sri PRAGADA KOTAIAH:—యార్లగడ్డ రామనాథబాబు భూస్వామి అంటారా కాదంటారా?

SRI P. SUNDARAYYA :—యార్లగడ్డ రామనాథ బా బెవరో నాకు తెలియనే తెలియదు. భూస్వామంటారా, కాదంటారా అంటే నేనేమి చెబుతాను? గోపాలరెడ్డిగారు పెద్ద భూస్వామి. కల్లూరి చంద్రమౌళిగారు భూస్వామి. మన రాజుగారొక భూస్వామి.

SRI D. KONDAIAH CHOWDARY :—రాజగోపాలరావుగారు భూస్వామి కాదా? శివ కోటారెడ్డిగారు భూస్వామి కాదా?

SRI P. SUNDARAYYA :—మీరు ఎన్ని చెప్పినా ఎవరు ఒత్తిడి తీసుకు రాగలరో ప్రపంచానికే తెలుసును. అందరికీ తెలుసును. డబ్బున్నవాళ్ళు అధికారం ఉన్నవాళ్ళు ఒత్తిడి తీసుకురాగలరు. ఆ రకంగా ఒత్తిడి తీసుకువస్తున్నారనే పేరుతో అసలు రహస్యపద్ధతి ఓటింగు మీరు మానెయ్యదలచుకున్నారు. మన దేశంలో చాలామంది చదువుకోనివారున్నారు గనుక పార్లమెంటుకు మన రాజ్యాంగ చట్టంలో ఎన్నికలు రహస్య పద్ధతిలో జరగాలనే సిద్ధాంతం రాజ్యాంగ చట్టంలో ఉదహరించి బాలటు కాగితాలను పార్టీలయొక్క చిహ్నాలున్నటువంటి బాలటుపెట్టెలలో వేసే టట్టువంటి పద్ధతి సక్రమమైనదని చెప్పారు. కాని మనరాష్ట్రానికి ఈ స్థానిక సంస్థలకు voting పద్ధతి నిర్ణయించే హక్కు మన రాష్ట్రప్రభుత్వానికిచ్చారు. పార్లమెంటు ఎన్నికలకు శాసనసభ ఎన్నికలకు పనికివచ్చేపద్ధతి, మ్యునిసిపాలిటీలకూ, జిల్లా బోర్డులకూ, పంచాయితీలకూ పనికిరాదని చెప్పి చెబుతున్నారు. దాని ఫలితం మదరాసులో ఏమి జరిగిందో ఆలోచించండి. 10 వేల ఓట్లు పోలైతే అందులో మూడు నాలుగువేల ఓట్లు invalid ఐనాయి. దాని మూలంగా ఆ ఎన్నికలు illegal అని క్రొత్త ఎన్నికలు పెడతారా? మీరు గుర్తుపద్ధతి పెట్టాలంటే అది నిజంగా రహస్యపద్ధతికాదు. చదువు వచ్చినవాళ్ళే చిహ్నానికి ఎదురుగా గదిలో గుర్తుపెట్టలేరు. ఇంక చదువురానివారి సంగతేమిటి ?

(At this stage Mr. Speaker resumed the Chair.)

ఒక వ్యక్తి అతనుముందు గుర్తుపెట్టడం అంటే చదువువచ్చినవాండ్లు ఎంత చక్కగా ఆ గడికి, ఆ చిహ్నానికి ఎదురుగ ఆ గడిలోనే గుర్తుపెట్టాలంటే, M.L.A.లు

అయినటువంటివాండ్లు సక్రమంగా గుర్తుపెట్టకుండా అవకతవకలుచేసి ఎన్ని ఓట్లు invalid చేసిందిన్నీ. మనకు అనుభవంగా నేవుంది. ఎట్లా పెట్టినా పరవాలేదని మీరంటే ఏమిలాభం? అది any mark అన్నపుడు అది ఏ చిహ్నానికి ఎదురుగా ఉంది అన్న సమస్యవస్తూనే వుంటుంది. ఇంతవరకు కలంగాని, pencil గాని చేత ముట్టనటువంటివారు అసలు చిన్నబిడ్డలచేత మీరు చెప్పేపద్ధతి ఎట్లావుందంటే, చదువు రానటువంటి వాండ్లకు కలము తీసుకొని, ఎప్పుడూ గుర్తుపెట్టనివాండ్లకు, మీకు ఒక కాగితం ఇస్తాం, అందులో చిహ్నానికి ఎదురుగా గుర్తుపెట్టాలని చెప్పినంతమాత్రాన వాండ్లు కలాలు తీసుకొని ఎంతవరకు గుర్తుపెట్టుతారో మీకు తెలుసు. ఈరోజు నూటికి ఎనభైమంది చదువురానివాండ్లని చెపుతూ వాండ్లచేత గుర్తుపెట్టించడం ఏలా వుంటుందంటే, దస్తూరి నేర్చుకోడానికి ఎంతో శ్రమచేసినా గుర్తుపెట్టుటకు నాచేత కాదంటున్నారు. పోలింగు ఆఫీసరును గుర్తుపెట్టమని అడిగితే మీరు అంగీకరిస్తారా, లేదా? అంగీకరించరు. వాండ్లు ఓటింగులేకుండా వెనుకకు పోవలెను. ఇది మీయొక్క పద్ధతి కాబోలు. ఈ ఓటు తీసుకొనిపొయ్యే పద్ధతి అందులో Municipal elections లో—

THE HON. SRI B. GOPALA REDDI:—ప్రతివోటు count అవుతుంది అనే సంగతి మనకందరకు తెలుసు. అసెంబ్లీ ఎలక్షనులో కొన్నివేల మీదవుండే సంగతి పోనియ్యండి. Municipal election లో keen contest అయినపుడు ప్రతిఓటు count అవుతున్నపుడు ఓటును తీసుకొనిపొయ్యే పద్ధతిని మీరు బలపరుస్తున్నారు.

SRI P. SUNDARAYYA:—ఓటును తీసుకొనిపొయ్యే పద్ధతి మేము బలపరచడంలేదు. ఓటు తీసుకొని పోకుండా కావాలంటే చర్యలు మనం ఇద్దరము కూర్చొని, మీరు ఒక కమిటీ వేయండి. అందులో మాపార్టీ వాండ్లను మీపార్టీ వాండ్లను, ఇతరులను వేసుకుందాం. కూర్చొని చర్చిద్దాం. బయటికి తీసుకొని రాకుండా ఉండే చర్యలు తీసుకుందాము. ఓటు తీసుకొని పోకూడదని కారణం చెబుతూ వోటు యొక్క రహస్యమైన హక్కులు తీసెపారవేసి secret ballot కు అర్థంలేకుండాచేసి వేసి ఎన్నికలను బూటకంగా చేస్తున్నారని ఖచ్చితంగా చెప్పవలసియున్నది. అనేక వేలఓట్లను invalid చేసేపద్ధతి ఏరకంగా చేస్తున్నారంటే, ballot పెట్టెలో, ballot number note చేసుకొని, అనేక ఉద్యోగస్థులు ఓటు చేయనీయకుండ చేశారో, లేక మీ కాంగ్రెసుపార్టీకే ఓటుచేసేటట్లు చేశారో, రహస్యం అనేది లేకుండా చేశారో, మీరంతా వాదించవచ్చు. మేము ఆ రకంగా ప్రచారంచేశాం. ఈ ballot పెట్టెలో ఎవరు ఓటువేసేంది ఎవరు చూడరు. ఎవరైనాచూస్తే రెండు

Sri P. Sundarayya] [23rd September 1955

యేండ్లు శిక్ష ఇయ్యవచ్చును. ఇవి మేము పల్లించాము. Ballot Paper మీద గుర్తుపెట్టుతూ ఉన్నారా లేదా? పెట్టుతూ వున్నారు. ఆ కాగితాలుఅన్నీ ఉద్యోగస్థుల చేతులలో ఉంటాయా లేవా? మీ ఉద్యోగస్థులమీద, ప్రభుత్వం మీద ఈ రహస్యం కాపాడడానికి ప్రజలకు ఎవ్వరికిలేదు. నా ballot నంబరు ఎపుడు గుర్తుపెట్టాడో, రహస్యం బట్టబయలు అయిందని చెప్పేసి, మా ఉద్యోగాలు పోతాయి ఈ చిక్కులు నాకెందుకని చెప్పి ఓటుచేయనివాండ్లు చాలమంది. ఓటు చేసినవాండ్లలో కాంగ్రెసుకు చేసినవాండ్లే చాలమంది. రహస్య ballot కు వ్యతిరేకమైన పద్ధతులు ఏవిఅయినాసరే వ్యతిరేకిస్తాము గాని, మాకు ఓటుఇస్తారా లేదా అని కాదు. ఇపుడు కాకపోతే పదియేండ్లకు మాకు ఓటురానీ. 25 యేండ్లు పని చేశాం. ఇంకా 25 యేండ్లు అధికారంలో లేకుండా పనిచేస్తాం. మీరు అధికారంలో ఉండేవాండ్లు. ఇంకా కొంతకాలం ఉండవచ్చును. అదికాదు సమస్య. మీరు 50 యేండ్లు పనిచేయలేరు. మీరు చేసిందల్లా 30 యేండ్లే. 20 నుంచే మీరు పనిచేశారు. అందుచేత 50 యేండ్లు పనిచేయలేరు. ఎందుచేతనంటే జాతీయ ఉద్యమం 1887 లో ప్రారంభమైన తరువాత, నిజమైన, ప్రజలలోకివెళ్ళినఉద్యమం 1920 లో వచ్చింది. గాని 1887 నుంచి వచ్చింది పిటిషన్లు పెట్టుకొనే ఉద్యమం తప్ప ఇంకొకటి కాదు. అందువల్ల అనవసరంగా ఆ సిద్ధాంతానికివస్తే చాలసేపు చర్చించుకొనవచ్చును. ఈ ballot సంగతి ఎందుకు తెస్తున్నానంటే ఈ రకంగా ఒత్తిడితెచ్చి ఓట్లు లేకుండా చేస్తుంది ఒకప్రక్కన. రెండోప్రక్కన ఎన్నికలు వాయిదా వేస్తుంది. ఈ రెండుపద్ధతులు మనస్సులో పెట్టుకొన్నప్పుడు ఇవి అన్ని కూడా, ఈ శాసనసభ ఎన్నికలు అన్నికూడాను, నేను ఒకటేప్రశ్న అడుగుతాను. Constitution ఒకటిఉంది. ఆ ఎన్నికల పద్ధతిని మార్చరు. ఎన్నికలను ఎప్పటికప్పుడు వాయిదావేస్తూ పోవడం ఎందుకో నాకు అర్థం అగుటలేదు. జిల్లాబోర్డుకు ఆ రకంగా చేశారు. ఇపుడు మునిసిపాలిటీకి అదేస్థితి పెట్టుతున్నారు. ఈ కారణాల చేత మొట్టమొదట అనుకొన్నంత సవ్యంగా ఈ బిల్లులేదు. ఈరోజు జూలై ఒకటికి అన్నది తరువాత ఇంకొక మూడునెలలకు వాయిదా వేయడానికి అవకాశం ఉంటున్నది. మీకు ఈరోజు ఉద్దేశ్యం లేకపోవచ్చును. ఈబిల్లు తెచ్చుటకు రెండు రోజులక్రితం-నేను మంత్రిగారిని అడుగుతాను. జనవరి ఒకటినుంచి జూలై ఒకటికి మార్చాలని మీకు ఉద్దేశం ఉన్నదా అని అడిగినాను. ఈరోజు జనవరి ఒకటినుంచి జూలై ఒకటికి ఎందుకు మార్చారు? అనేక కారణాలు వచ్చాయి. మీ డిపార్టుమెంటు వాండ్లంతాకూడా ఈ వార్డులు సక్రమంగా కాలేవు. ఇంకా వాయిదా

వేయవలెనని కోరుతారు. అపుడు ఏమిచేస్తారు ? మళ్లీ Amending bill తీసుకొని రాక తప్పదు. అందుచేత ఈవేళ మీకు ఉద్దేశం ఉందా లేదా అనేదికాదు. మీరు ఎన్నికలను గురించి ఎంత నిర్లక్ష్యంగా చూస్తున్నారు. అసలు ప్రతిపక్షంవారు, ప్రత్యర్థులు చెప్పేది మీరు ఎంత గౌరవిస్తూ ఉన్నారు, అనే point మీద ప్రధానంగా చెప్పదలచుకొన్నాను. ఏమంటే నేను ఒక సూచనచేస్తాను. ఈ చట్టాన్ని ఉన్నది ఉన్నట్లు మేము అంగీకరిస్తాము. మంత్రి నాగేశ్వరరావుగారు ఇచ్చిన ఆ జూలై ఒకటవతేదీన తీసుకొని రాకండి. జనవరి ఒకటి అన్లే ఆ బిల్లులో ఉంచండి. దానితరువాత మూడునెలలు అవసరం వచ్చినపుడు వార్డులు పునర్విభజన కానీవ్వండి, ఇంకొక అవాంతరం రానివ్వండి, పార్లమెంటు ఎన్నిక కానివ్వండి, శాసనసభ ఎన్నిక వచ్చినపుడు, 3 నెలలు, ఇటో అటో వేసుకొనేదానికి మీకు హక్కు కూడ ఇస్తాము. ఇచ్చినతరువాత దానిని అనుసరించి April ఒకటిన ఎన్నికలు మీరు ఖచ్చితంగా జరిపేదానికోసం ఈ చట్టప్రకారమే చేసేదానికొరకు మళ్ళా మీరుపెట్టిన కొత్త సవరణలు లేకుండా, దానికిగాను నిలబడితే మీ బిల్లును అంతా ఏకగ్రీవంగా అంగీకరిస్తాము, అయితే ward ల పునర్విభజన సాధ్యం కాదంటూరా, కొంత చర్చించాము కొంతమంది సాధ్యంకాదన్నారు. జూలై ఒకటికికూడ సాధ్యంకాదని కొంతమంది, 1957 కు గాని సాధ్యంకాదని కొంతమంది అన్నారు. ఎందుకు సాధ్యంకాదు ? వార్డులవిభజన electoral లిస్టులా మనవద్ద ఉన్నాయి. ఈవరకే వచ్చినాయి. ఒకటి రెండు Municipality లకు తప్ప మిగిలిన Municipalityలకు వార్డులిస్టులు అన్ని ఉన్నాయి.

ఈ సంవత్సరం final voters list లు ఉన్నాయి. సీట్లు నిర్ణయమైపోయినాయి. దానినిబట్టి వార్డులు పునర్విభజనచేయాలి. ఇది అంతాకూడా 15 రోజులలో October 15 తేదికి ఒక Time table ఇస్తాను. ఇది అసంభవంగా కనపడవచ్చును. October 15 కు అంతాకూడా మీరు ప్రాథమిక సూచనలు, వార్డులను ఏ విధంగా విభజించవలెనో తయారుచేసి Municipality ల ముందుపెట్టండి. Municipality లకు అన్నిటికికూడ ఆర్డరుపంపించండి. October 30 తేది లోపుగ మీరు చేయగల సూచనలు ఏమోచేయండి. దాని తరువాత finalise చేసేదానికి నవంబరు డిశెంబరులో finalisation తీసుకోండి. దానికి ఒక Deputy Collector లేక Inspector General of Local boards, ఈ ఒక్కరూ చేయలేరనుకుంటే ఒక Non official Committee ని వేయండి. కొన్నిచోట్ల

Communist party బలంగావుంది. కొన్నిచోట్ల సోషలిస్టుపార్టీ. ఎక్కువ ప్రాంతాలలో అన్ని ప్రాంతాలలో, కాంగ్రెసుపార్టీ బలంగావుంది. అలా ఉన్నపుడు కాంగ్రెసు అభ్యర్థిని ఒకరిని వేయండి. Communist బలంగా ఉండే చోట Communist ను ఒకరిని వేయండి. సోషలిస్టు బలంగా ఉండేచోట ఆపార్టీవారిని ఒకరిని వేయండి. ఇద్దరుగాక, Independents బలంగావుంటే, అతనినివేయండి. ప్రభుత్వఉద్యోగిని ఒకరిని వేయండి. ఈ ముగ్గురికమిటీ Municipal Commissioner చెప్పినటువంటి సూచనలు, మునిసిపల్ కౌన్సిలులోవచ్చిన చర్చలు ఇంకా ఎవరైనా objection పెట్టుకొంటే అవి, వీటి అన్నిటిని తీసుకొని జిల్లాకు ఒక కమిటీ వేయండి. ఏ జిల్లాలోకూడ 4,5 కన్న ఎక్కువ మునిసిపాలిటీలు లేవు. ఇది వేసి రెండునెలలుఅంటే October కు అంతా సూచనలు వస్తాయి. కాబట్టి నవంబరు నెలఆఖరుకు అంతాకూడా ఈ Committee majority తో చేసిన నిర్ణయం దానిని అంగీకరిస్తుంది. ప్రభుత్వం దానిని Gazette లో వేస్తుంది, అని చెప్పినట్లయితే డిశంబరునెల ఆఖరుకుఅంతాకూడాను ఈ వార్డుల పునర్విభజన చేయడం పూర్తిగా సాధ్యం అవుతుంది. January 15 న nominations call for చేయండి. నెలాఖరుకు ఎన్నికలు పూర్తిఅవుతాయి. అవతల నెలరోజులలో తతంగాలు, ఏమన్నా చేసుకోవాలన్నా, April 1 నుంచి అధ్యక్ష ఎన్నికలు ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తిచేసుకోవచ్చును. అయితే ఇంత కట్టుదిట్టంగా ఈ time table ప్రకారం పనిచేసే దానికోసం మాకు యంత్రం సరిపోదంటే యంత్రం అనేదానికి వచ్చినపుడు దానికి అర్థంఏమి? మీరు ఈ పని చేయదలచుకొన్నప్పుడు చేయ్యాలి. అయితే మీరు చెప్పవచ్చు. February March లో పన్నులు వసూలుచేయవలసి ఉంటుంది అని. పన్నులు వసూలుచేసేరోజులుఅవే. ప్లానింగు తయారుచేసేరోజులుఅవే, బడ్జెటు లెక్కలు తయారుచేసే రోజులుఅవే. అనేకం చెప్పవచ్చు. అసలు ప్రభుత్వఉద్యోగస్థులలో పనిలేనిరోజులు కొన్నినెలలు ఏవైనాచెప్పితే, దానికి అనుగుణ్యంగా మనం time table వేసుకొంటాము. ఏదో ఒకపని జరుగుతూనే ఉంటుంది సంవత్సరం పొడుగునా. ఈవిధంగా చేయదలచుకొంటే, ఒకవేళ దీనికి ఈ రోజున ఉద్యోగస్థులు చాలకపోయినట్లయితే, non-officials ను కొంతమందిని తీసుకొని సక్రమంగా చేయడానికి ఎందుకు సాధ్యంకాదు? కాని ఆ రకంగా చేసే దానికి తయారుగాలేరు. Budget session లో అంటే, జనవరి, ఫిబ్రవరి,

మార్చి నెలలో పన్నులు వసూలుచేసేదివుంటే మార్చి ఏప్రెల్ నెలలలో కొంత జిల్లాలలో వసూలుచేస్తారు. అవతల జమాబందులు ఉంటాయి. అవతల Planing Commission వారుచేసిన నిర్ణయాలు ఏప్రిల్ మొదటి తేదీనుంచి అమలుపరచవలసియుంటుంది. ఆ రీతిగానే ప్రభుత్వయంత్రాంగానికి పనులులేకుండా ఎప్పుడూ ఉండదు. ఆ విధంగా ప్రభుత్వయంత్రాంగం పనిలేకుండా నిద్రబోయే నెలలు ఏవైనాఉంటే, అది మంత్రిగారు సెలవిస్తే, ఇదిగో ఈ నెలల్లో మీరు నిద్రబోతున్నారు. మీకు పనిలేదు కొబట్టి ఈ రోజులలో మీరు ఈ Wards యొక్క పునర్విభజనపనులు ఇస్తున్నాము అనిచెప్పి ఆ విధంగా చేయడం సాధ్యంఅవుతుంది. అందువల్ల మీరుచేసేపనులను కొంత ఆలోచనచేసుకోండి. మీరు ఏ ఉద్దేశంతో చేస్తున్నారనేది కాదు. మీరు ఏ అభిప్రాయాన్ని ప్రజలలో కల్గిస్తున్నారు అనేది ముఖ్యము. జిల్లాబోర్డు ఎన్నికలు సంగతి తీసుకొంటే 1949 లో జరిగిన ఎన్నికలు ఏగో కారణంచేత 1955 కి కూడ కాలేదు. ఒక పర్యాయం ఎన్నికలు జరుపుతామని అన్నారు. ఒకపర్యాయం పరోక్ష ఎన్నికలనిఅన్నారు. అది 1957 కు పోతుందో ఏ రూపములో వస్తుందో తెలియడంలేదు. ఇప్పుడు మునిసిపాటీలకొ, మళ్ళీ వాయిదాలు మొదలుపెట్టారు. ఈ వాయిదాలు ఎంతవరకువెళ్ళి ఆగుతాయో తెలియదు. ఇటువంటి పరిస్థితులలో నిజంగా ప్రతిపక్షంవారు విమర్శలు చేస్తున్నారంటే వాటి సత్యాన్ని తెలుసుకోకుండా, వారు తక్కువగా ఉన్నారుగనుక వారు ఏమిచెప్పినా మా ఇష్టంవచ్చినట్లు చేసుకొంటాముఅంటే, దానికి మేమేమి చెప్పేదిలేదు. ఏ ఒక్కవిషయమైనాసరే, ప్రతిపక్షులు ఎంతసవ్యంగా, ఎంత సక్రమంగా, ఎంతనిదానంగా వివరించిచెప్పినా, మేము దానిని ఆలోచించడంలేదు. మాకు ఆ చిక్కుఉన్నది, ఈ చిక్కుఉన్నది, మా దారి. మాదేఅనేపద్ధతి అవలంబిస్తే, మేము ఎంతమంది సలహాలిచ్చిన నిరుపయోగమవుతాయి. ఎంతసేపువాళ్లు influence జేయగలిగినవాళ్ళ పార్టీవాళ్లకు తప్పితే ప్రతిపక్షులు ఏమిచెప్పినా దానికి విలువలేదు అని మరొక పర్యాయము బల్లగుద్ది చెప్పదలచుకొంటె మాత్రము, మా సూచనలు త్రోసిపారవేసి మీకు majority ఉందని మీ ఇష్టంవచ్చినట్లు చేసుకోవచ్చు. కాని అది పరిపాలనాపద్ధతికాదు. రాజ్యాంగ దక్షిత అనిపించుకోదనిమాత్రం మరొక పర్యాయంచెప్పి ముగిస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO:—అధ్యక్షా, నేను ప్రప్రథమంలోనే మనవి చేశాను. మామూలుగా ప్రతిసంవత్సరం electoral rolls సెప్టెంబరు 30 వ తేదికి revision అయ్యే towns ఉన్నాయని, intensive revision అయితే అక్టోబరు 15 వ తేదీకి అవుతాయని మనవిచేశాను.

Sri A. B. Nageswara Rao] [23rd September 1955

ఈ తేదీలు fix చేయడమనేది రాష్ట్రప్రభుత్వంచేతిలో లేదు. అది Election Commission fix చేస్తుంది. కాబట్టి latest గా తయారైన voters lists తో ఈ ఎన్నికలు జరగడం న్యాయము, ధర్మము అనే అభిప్రాయంతో, ఈబిల్లు మొదట publish చేసినప్పుడు, జనవరి మొదటి తేదీ ఈ ఎన్నికలకు నియమిస్తే బాగుంటుందని అనుకొన్నది. కాని తదనంతరం, చాలా మునిసిపాలిటీల దగ్గరనుంచి, ఈ wards re-distribution గురించి representation వచ్చినాయి. కొన్ని wardsలో జనాభా తక్కువగాను, కొన్నిచోట్ల ఎక్కువగాను, కొన్ని wards లో extention of the area ఎక్కువగాను, మరికొన్నిచోట్ల తక్కువగాను ఉన్నందువల్ల, ఇవన్నీ పునర్విభజించి సక్రమమైనమార్గాలలో elections జరుపవలెనని వారు కోరిన మీదట ప్రభుత్వము తిరిగి ఆలోచించడానికి పూనుకొన్నది. అంతేగాని, కాంగ్రెసు వారు Chairmen గా ఉన్నారనిగాని, మరేదో దురభిప్రాయంతోగాని చేసిందికాదు. వెంకటేశ్వర్లుగారు, interpret చేసినట్లు మూడునెలలైనతరువాత మరో మూడు నెలలు ఈ విధంగా from time to time postpone చేస్తున్నారనేదేమికాదు. మామూలుగా ఈ వాయిదామాత్రం, జూలై మొదటి తేదీకిలోపుగా ఎన్నికలు జరపడానికి వీలులేదు. Substantive clause ఆఖరుపేజీలో ఉన్నది. జూలై మొదటి తేదీకి election జరిపితీరాలి అని. తదనంతరం తిరిగి ఎన్నికలుఅవసరమైతే, ఏదైనా ప్రమాదంవస్తే గడువులోపుగా మూడునెలలు ముందుగాని, తరువాతగాని జరపడానికి సావకాశం ఉంటుంది. ఒకవేళ వచ్చే ఎన్నికలు మూడుసంవత్సరములు 8 నెలలకు వచ్చినట్లయితే, ఆతరువాత వచ్చే ఎన్నికలు రెండుసంవత్సరములు 9 నెలలకు అవుతాయి, ఆ తరువాత ఎన్నికలు మూడుసంవత్సరాలు, మూడునెలలకు జరుగుతాయి. కనుక ఇది క్రమేపి పొడిగించాలనే దురభిప్రాయంతో పెట్టిందికాదు. Emergency కోసం, కొంతచేతిలో power పెట్టుకోడానికి పెట్టిందే ఇది. ఇదివరకు ఇటువంటి power District Board Act లోను, Panchayat Actలోను వున్నది. ఇటువంటిదే Municipalities కుకూడ పెట్టుకొన్నాము. అంతేగాని, ఒక పార్టీని ఓడిద్దామనిగాని లేక కాంగ్రెసువారే పట్టముకట్టుకొందామని గాని చేసింది కాదుఇది. ఏప్రజాస్వామికంకోసం కమ్యూనిస్టుపార్టీవారు నడుముకట్టుకొన్నామని చెపుతున్నారో ఆప్రజాస్వామికమే, ఆ councils యొక్క ప్రతినిధులైనటువంటి Chairmen లు, Councils కోరినమీదటే ఇది చేయడం జరిగిందిగాని ఇంకొక అభిప్రాయంతో చేసిందికాదు.

తరువాత జిల్లాబోర్డుల ఎన్నికలు రెండు సంవత్సరములవరకు వాయిదాలు వేస్తున్నామనికూడ చెప్పారు. అది చాలా పొరబాటు. వీలైనంత త్వరలోనే జిల్లా

బోర్డులు ఎన్నికలుకూడా జరపాలనే అభిప్రాయంతో ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని మనవిచేస్తున్నాను. తరువాత ఇక్కడ ముఖ్యంగా marking system గురించి మాట్లాడారు. ఈ marking system మీద అనేక petitions వస్తున్నాయి. ఈగీత పెట్టేపద్ధతి వద్దు అంటున్నారు. కాని ఒకటి మనవిచేస్తున్నాను ఈ సందర్భంలో కమ్యూనిస్టులే ఇదివరకు secret balloting గదిలో ఈ గుర్తులు పెట్టినపెట్టెలు పెట్టి ballot papers దానిలోవేస్తున్నప్పుడు, కాంగ్రెసువాళ్లుఅంతా డబ్బుపెట్టి వోట్లుకొని ముంచుకువస్తున్నారని, అందువల్ల మాకు చాలా అన్యాయం జరుగుతున్నదని చెప్పినమాటలు, రోజులు ఉన్నాయనేది మరచిపోకూడదు.

SRI P. SUNDARAYYA :—ఇటువంటివిలోపాలు ఉన్నాయనిమాత్రం చెప్పామేగాని, ఈపద్ధతి మంచిదికాదు, ఇంకొకపద్ధతి పెట్టవలసిందని చెప్పలేదు.

THE HON. SRI A. B. NAGESWARA RAO :— రాజమండ్రిలో కమ్యూనిస్టుపార్టీ నాయెదుట ఈ విషయమై challenge చేసినారని చెప్పుతున్నాను.

SRI P. SUNDARAYYA :—ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ తరఫునా అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ తరఫున, ఈరెండింటి తరఫున అహోదాలో చెపుతున్నాను. కమ్యూనిస్టుపార్టీ ఈ శాసనసభలో ఎప్పుడుకూడ, ఆ పద్ధతినే ఇంకా కొంచెము రహస్యంగా చేయమని చెప్పుతున్నదేగాని, అది తప్పితే ఈరకంగా అది తప్పు అని చెప్పలేదు. ఆ పార్టీతరఫున చెప్పే బాధ్యత నాది అని మనవి చేస్తున్నాను.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—అందుకనే ఇప్పుడు ప్రభుత్వము, ఎవరినైతే capitalists అని, వారు ఈ విధంగా చేస్తున్నారని అపోహ పడుతున్నారో, అటువంటి capitalists ballot papers కొనకుండా, లోపల ballot paper లో secret గా mark చేసుకొనివచ్చి, బయట polling officer ఎదురుగుండావేసేటట్లు చేస్తున్నారు. తరువాత wooden boxes చేస్తున్నారని ఆ విషయమైకూడ పిటీషన్లు వస్తున్నాయి. Wooden boxes కాకపోతే, మామూలుగా steel boxes తప్పకుండా ఉపయోగించబడుతున్నాయని చెప్పుతున్నాను. ఏమైనప్పటికీ, ముఖ్యంగా సక్రమమార్గాలలో democracy కి అనుగుణమైన పద్ధతిలోనే voting జరగాలని చూస్తున్నాము. కనుక న్యాయంగా, ధర్మంగా ఎన్నికలు జరపాలనే అభిప్రాయంలోనే ఈ secret balloting, marking system ను పెట్టిందని మనవిచేస్తున్నాను. ఏమైనప్పటికీ, marking system కు ఈబిల్లుకు ఏమి సంబంధంలేదు, రేపు నవంబరులో జరుగవలసిన ఎన్నికలు

July 1st వరకు వాయిదా వేయవలసిందని ప్రజా ప్రతినిధులైనటువంటి Chair-men, Councils కోరినమీదట, ఆవిధముగా ఈబిల్లు తీసుకురావడం జరిగింది. కనుక దీనిని దయచేసి అందరు అంగీకరించవలెనని ప్రార్థిస్తున్నాను.

SRI PILLALAMARRI VENKATESWARLU :—శాసనసభ జీవితము 5 సంవత్సరములనుంచి 6 సంవత్సరములవరకు పొడిగించమని కోరితే, అందుకు కేంద్రప్రభుత్వము అంగీకరిస్తే పొడుగిస్తుందా ?

MR. SPEAKER : I shall now put the motion of Sri Vavilala Gopalakrishnayya to refer the Bill to a Select Committee to the vote of the House.

SRI VAVILALA GOPALAKRISHNAYYA : I am not pressing the motion.

MR. SPEAKER : Then I shall put the main motion to the vote of the House. The question is :

"That the Madras DistrictMunicipalities (Andhra Second Amendment Bill, 1955 be taken into consideration."

The motion was carried.

SRI P. SUNDARAYYA: We shall take up clause-by-clause discussion of the Bill on Monday, Sir.

MR. SPEAKER : There are certain amendments which require a ruling from the Chair. We shall take them up later.

I now adjourn the House till 11 a.m. to-morrow.

The House then adjourned.